సంపుటి-10, సంచిక-5
15వ శాసనసభ
సమావేశము-VIII

వెల : రూ. 17-00
25 మార్చి, 2022
శుక్రవారం
(శక సంవత్సరము-1943
ఫాల్గుణం-23)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

విషయసూచిక

క్రమ సంఖ్య	విషయం	పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం.9.03ని.లకు)	1
2.	వాయిదా తీర్మానం - తిరస్కరణ (మద్య నిషేధం గురించి)	1
3.	వాగ్రూప ప్రశ్నలు - సమాధానాలు	1 - 41
4.	గౌరవ సభాపతిచే ప్రకటనలు 1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు, నక్షత్రపు గుర్తులేని ప్రశ్నల గురించి 2. రూల్-51, 344 నోటీసులకు సంబంధిత మంత్రులు నేరుగా సభ్యులకు సమాధానాలు పంపాలని	41
5.	2021-2022 సంవత్సరం అదనపు అంచనాల వ్యయ పట్టిక **(Supplementary Estimates of Expenditure For 2021 - 2022)**	42
6.	ప్రభుత్వ బిల్లుల ప్రవేశం, చర్చ, ఆమోదం 1. **The Andhra Pradesh Appropriation Bill, 2022** 2. **The Andhra Pradesh Appropriation (No.2) Bill, 2022.**	42 - 70
7.	సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు	70 - 71
8.	గౌరవ సభాపతిచే ప్రకటన (పెగాసస్‌పై సభా సంఘం నియామకం)	71
9.	సభనుద్దేశించి గౌరవ సభాపతి ప్రసంగం	71 - 73
10.	గణాంకాలు	73
11.	సభ నిరవధిక వాయిదా (మ.గం.1.43ని.లకు)	74

<u>అనుబంధం</u>

1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు, నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు జత చేయడమైనది

J.NO. 42-147

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ః

గౌరవ సభాపతి	ః	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	ః	శ్రీ కోన రఘుపతి

శాసనమండలి అధికారులు ః

కార్యదర్శి (ఇంఛార్జ్)	ః	శ్రీ కె. రాజకుమార్
ఉప కార్యదర్శులు	ః	శ్రీ ఎం.విజయరాజు
		శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీమతి ఆర్.వనితారాణి
సహాయ కార్యదర్శులు	ః	శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీమతి కె.భారతి
		శ్రీమతి డి.విజయ కుమారి
		శ్రీమతి జి.భారతలక్ష్మి
		శ్రీ ఆర్.శ్రీనివాసరావు
		శ్రీమతి వై.వి.రజని
		శ్రీ వి.విశ్వనాథం
		శ్రీ ఎం.ఈశ్వరరావు
		శ్రీమతి ఎస్. ఇందిరా కుమారి
చీఫ్ రిపోర్టర్	ః	శ్రీమతి ఆర్.ఎస్.శైలజ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

శుక్రవారం, మార్చి 25, 2022

* * *

(సభ ఉదయం గం. 9.03 ని.లకు ప్రారంభమైనది, గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ః మద్య నిషేధం గురించి శ్రీమతి ఆదిరెడ్డి భవానీ మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

(సారా మరణాలపై జుడీషియల్ ఎంక్వైరీ వెయ్యాలి అని ప్రతిపక్ష సభ్యులు శ్రీమతి ఆదిరెడ్డి భవాని, శ్రీ నిమ్మకాయల చినరాజప్ప, శ్రీ వేగుళ్ల జోగేశ్వర రావు, శ్రీ గొట్టిపాటి రవికుమార్ (బుజ్జి), శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) వారి స్థానాలలో నిలబడి నినాదాలు చేయసాగారు.)

Now, Question Hour, Question No.1486, Minister for Agriculture.

సుబాబుల్, జామాయిల్‌కు కనీస మద్దతు ధర

ప్రశ్న నం.1486(91)

సర్వశ్రీ ఏలూరి సాంబశివరావు, అనగాని సత్యప్రసాద్, డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎం.ఎల్.ఏలు.,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ)మార్కెట్‌లో ప్రస్తుతం సుబాబుల్, యూకలిప్టస్ మరియు సరుగుడును పండించే రైతులకు ఇస్తున్న కనీస మద్దతు ధర వివరాలేమిటి

ఆ) సదరు రైతులకు టన్నుకు రూ.5,000/-లను చెల్లించేందుకు ప్రభుత్వం ఏదేని హామీనిచ్చిందా

ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి(శ్రీ కురసాల కన్నబాబు) గారి సమాధానంః

అ) వ్యవసాయ & సహకార శాఖ 18-01-2018 తేదీనాటి ఉత్తర్వులు జి.ఓ.ఆర్.టి.నెం.31 ప్రకారం ప్రభుత్వం సుబాబుల్/యూకలిప్టస్/సరుగుడు ధరలను వరుసగా సుబాబుల్‌కు రూ.4,200/- గా మరియు యూకలిప్టస్ మరియు సరుగుడు (బెరడు తీసినవి)కు మెట్రిక్ టన్నుకు రూ.4,400/-గా నిర్ణయించింది. వ్యవసాయ & సహకార

(మార్కెటింగ్-II) శాఖ, 16-03-2018 తేదీ గల జి.ఓ.ఆర్.టి.నెం.165 మరియు 13-07-2016 తేదీ గల జి.ఓ.ఆర్.టి.నెం.495 లో జి.ఓ.నెం.31కి సవరణలు జారీ చేయడమయింది.

ఆ) లేదండీ

ఇ) పరిశీలనలో ఉన్నది

(సారా మరణాలపై జుడీషియల్ ఎంక్వైరీ వెయ్యాలి అని ప్రతిపక్ష సభ్యులు శ్రీమతి ఆదిరెడ్డి భవాని, శ్రీ నిమ్మకాయల చినరాజప్ప, శ్రీ వేగుళ్ల జోగేశ్వర రావు, శ్రీ గొట్టిపాటి రవికుమార్ (బుజ్జి), శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) వారి స్థానాలలో నిలబడి నినాదాలు చేయసాగారు.)

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు సుబాబుల్/ యూకలిప్టస్/సరుగుడు రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని కేబినెట్ సబ్ కమిటీని నియమించారు. ఆ కమిటీకి మార్కెటింగ్ శాఖా మంత్రిగా నేను చైర్మన్‌గా ఉన్నాను. దాంట్లో పెద్దలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు, బాలినేని శ్రీనివాస్‌రెడ్డి గారు లాంటి సంబంధిత శాఖలకు సంబంధించిన మంత్రివర్యులు, ప్రత్యేక ఆహ్వానితులుగా కొంతమంది శాసనసభ్యులు కూడా కమిటీలో సభ్యులుగా ఉన్నారు. కొవిడ్ వల్ల ప్రపంచ వ్యాప్తంగా కాగితపు గుజ్జు పరిశ్రమ చాలా ఒడిదుడుకులకు లోనైంది. దానివల్ల రేట్లు ఎక్కువగా ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల ప్రకారం దీనికి అత్యధికమైన రేటు ఇప్పించాలని పరిశీలించినపుడు ఫ్యాక్టరీలకు, రైతాంగానికి మధ్యలో దళారులు కొంతమంది ప్రధానమైన పాత్ర పోషిస్తున్నారని తెలిసింది.

(సారా మరణాలపై జుడీషియల్ ఎంక్వైరీ వెయ్యాలి అని ప్రతిపక్ష సభ్యులు శ్రీమతి ఆదిరెడ్డి భవాని, శ్రీ నిమ్మకాయల చినరాజప్ప, శ్రీ వేగుళ్ల జోగేశ్వర రావు, శ్రీ గొట్టిపాటి రవికుమార్ (బుజ్జి), శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) నినాదాలు చేస్తూ పోడియంను చుట్టుముట్టారు)

చాలామంది దళారుల మధ్యవర్తిత్వంతో రైతుకు దక్కాల్సిన దానిని తీసుకుంటున్నారనే విషయాన్ని గమనించాం. దీనిపై గత 15-20రోజుల క్రితం ఉన్నతాధికారులతో, ఫ్యాక్టరీ యజమానులతో ఒక సమావేశాన్ని నిర్వహించాం. దీనికి సంబంధించి త్వరలోనే ఆదేశాలను తీసుకురాబోతున్నాం. ఇప్పటివరకు పెద్ద రైతులు, చాల పలుకుబడి ఉన్నవాళ్లకు మాత్రమే కటింగ్ ఆర్డర్లు వస్తున్నాయి. దాని వల్ల చిన్న, చిన్న రైతులకు కటింగ్ ఆర్డర్లు రావడం లేదు. దానిపై చాలా సమస్య ఉంది. దానితో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల ప్రకారం మొత్తం కటింగ్ ఆర్డర్ ఇచ్చే వ్యవస్థను మార్కెటింగ్ శాఖ పరిధిలోకి తీసుకువస్తున్నాం. రైతు భరోసా కేంద్రాలలో రైతులు నమోదు చేసుకున్నట్లైతే ప్రతీ రైతుకు ఐదు లేదా పది ఎకరాలకు ఒక సీలింగ్ క్రియేట్ చేసి ముందుగా మనం కటింగ్ ఆర్డర్ ఇచ్చిన రైతుది ఆ సంస్థ కట్ చేసే విధంగా నిర్ణయం తీసుకుంటున్నాం. దీనివల్ల రైతులందరికీ ఎంతోకొంత మెటీరియల్ అమ్ముకునే అవకాశం వస్తుందని చెబుతున్నాం. ఇదే కాకుండా

ఇంకా కొన్ని సమస్యలను గమనించాం. వాటి గురించి ఈ మధ్య కాలంలో ITC, Bhadrachalam లేదంటే JK Paper Mills, Rayagada కంపెనీ (ప్రతినిధులను పిలిచి మాట్లాడడం జరిగింది. మన రాష్ట్రంలో కొనుగోలు పెంచాలని వాళ్లని రిక్వస్ట్ చేశాం. (ప్రధానంగా జగ్గయ్యపేట తదితర (ప్రాంతాలలో, (ప్రకాశం జిల్లాలో ఎక్కువ విస్తీర్ణంలో ఈ సాగు ఉంది. గతంలో బీడు భూములు ఉన్నచోట, absent farmers ఎక్కువగా ఈ మొక్కలు వెయ్యడం వల్ల వీటి విస్తీర్ణం పెరిగింది. ఆ భూములలో వేరే పంటలు వెయ్యడానికి అవకాశం ఉందని మన శాస్త్రవేత్తలు కూడా ధృవీకరించారు. మన దగ్గర 1,04,985 మంది రైతులు సుబాబుల్/యూకలిప్టస్/ సరుగుడు సాగు చేస్తున్నారు. అదే విధంగా ఎంత పంట వస్తోంది అని లెక్కవేసినపుడు సుబాబుల్ ఒక్కటే 12,13,679 మెట్రిక్ టన్నులు, యూకలిప్టస్ 24,00,000 మెట్రిక్ టన్నులు, సరుగుడు 14.46లక్షల మెట్రిక్ టన్నులు వస్తోందని అంచనా వెయ్యడం జరిగింది. వీటన్నింటినీ రైతు భరోసా కేంద్రాల ద్వారా నేరుగా కంపెనీలకు టైఅప్ చేస్తున్నాం. అదే విధంగా రైతులకు పేమెంట్ సిస్టంలో కూడా మార్పులు చేస్తున్నాం.

(పోడియం వద్ద సారా మరణాలపై జుడీషియల్ ఎంక్వైరీ వెయ్యాలి అని (ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగారు)

ఉ.9.10

నేరుగా రైతుల ఖాతాలోనే డబ్బులు వేయాలనే విధానాన్ని తీసుకువస్తున్నాం. నేరుగా రైతు ఖాతాలో డబ్బులు వేయాల్సిందే తప్ప మరో మార్గం ఉండదు. మధ్యలో దళారుల పాత్ర ఉండకూడదు, నిలువరించాలనే విషయంలో చాలా బలంగా నిర్ణయం తీసుకున్నాం. దాన్ని తప్పకుండా అమలుచేస్తాం. సీఎమ్ యాప్‌లో (ప్రొక్యూర్‌మెంట్ కోసం వివరాలను నమోదుచేసే విధానాన్ని తీసుకువచ్చాం. ఇకపై సీఎమ్ యాప్ ద్వారానే ధాన్యం కొనుగోళ్లు జరుగుతాయి. పూర్తిగా రైతు భరోసా కేంద్రం స్థాయి పరిధిలోకి కొనుగోళ్ల వ్యవస్థను తీసుకువచ్చామనే విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీమతి ఆదిరెడ్డి భవాని, సర్వశ్రీ నిమ్మకాయల చినరాజప్ప, గొట్టిపాటి రవికుమార్, వి.జోగేశ్వరరావు, పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) వారి స్థానాలను వదిలి వెల్ వద్ద నిలబడి ''సారా మరణాలపై జుడీషియల్ ఎంక్వైరీ వేయాలి'' అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ః Question No. 1567, Deputy Chief Minister garu......

ఇళ్ల స్థలాల పంపిణీ

(ప్రశ్న నెంబర్: 1567 (92)

సర్వశ్రీ శ్రీ ధర్మాన ప్రసాదరావు, శ్రీ జోగి రమేశ్, శ్రీమతి ఆర్.కె.రోజా, శ్రీ వసంత వెంకట కృష్ణ ప్రసాద్, శ్రీ తొపుదుర్తి ప్రకాశ్ రెడ్డి, శ్రీ మేరుగు నాగార్జున–ఎమ్మెల్యేలు

గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి (రెవెన్యూ) గారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియచేస్తారా;

అ) రాష్ట్రంలో 2019, జూన్ నుండి ప్రభుత్వం పేద ప్రజలకు అనేక ఇళ్ల స్థలాలను కేటాయించిందా;

ఆ) అయితే, ఇప్పటి వరకు పంపిణీ చేయబడిన సదరు ఇళ్ల స్థలాల పట్టాల సంఖ్య ఎంత;

ఇ) ఆ విషయంలో ఖర్చు చేసిన మొత్తం పరిమాణం ఎంత?

గౌరవ ఉప-ముఖ్యమంత్రి (రెవెన్యూ) (శ్రీ ధర్మాన కృష్ణదాస్) గారి సమాధానం:

అ) అవునండీ.

ఆ) మొదటి దశలో 28,15,105 పట్టాలను పంపిణీ చేయడమయింది. తదుపరి నిరంతర ప్రక్రియ (90) రోజుల ఇళ్ల స్థలాల కార్యక్రమం క్రింద 91,229 అదనపు పట్టాలు మంజూరు చేయడమయింది.

ఇ) ఇప్పటి వరకు రూ. 20,961.079 కోట్లు ఖర్చు చేయడమయింది.

(ప్రతిపక్ష సభ్యులు వెల్ వద్ద నిల్చొని నినాదాలు కొనసాగించారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): జోగి రమేశ్ గారూ ..

శ్రీ జోగి రమేశ్ (SRI JOGI RAMESH)(పెడన): అధ్యక్షా, 31 లక్షల మందికి ఇళ్ల స్థలాలిచ్చే కార్యక్రమాన్ని చాలా గొప్ప విషయంగా చెప్పుకోవాలి. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా జరగని విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో మంచి కార్యక్రమం మన రాష్ట్రంలో జరుగుతోంది. ఈ క్రమంలో కొన్ని చోట్ల కోర్టు స్టే వల్ల కొంత మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వలేదు. కొన్ని వేల మందికి ఇంటి పట్టాలిచ్చే కార్యక్రమం నిలిచిపోయింది. అదే క్రమంలో నా పెడన నియోజకవర్గంలో సుమారుగా 1,500 మందికి కోర్టు స్టే కారణంగా ఇళ్ల స్థలాలు ఇవ్వలేకపోయాం. గౌరవ ఉప ముఖ్యమంత్రి గారిని కోర్టు సే వల్ల ఆగిపోయిన ఇళ్ల స్థలాలను అర్హులైన నిరుపేదలకు సత్వరమే మంజూరు చేసే కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా కోరుతున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమస్య ఉంది, నా నియోజకవర్గంలో కూడా అదే పరిస్థితి ఉంది. దాన్ని త్వరితగతిన చేపట్టవలసిందిగా మీద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇటువంటి మంచి ఆలోచన గౌరవ ముఖ్యమంత్రి గారికి రావడం శుభపరిణామం. ఎవరైనా సరే ఒకే ఆలోచన చేస్తారు. నాకొక ఇంటి స్థలం కావాలి, ఆ స్థలంలో ఇల్లు కట్టుకోవాలనేది ప్రతి ఒక్కరి జీవిత ఆశయం.

(గౌరవ సభాపతి ఆదేశంతో మహిళా మార్షల్స్ పోడియం మెట్ల దగ్గరకు వచ్చారు)

3,648 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్రలో కొన్ని వేల మంది అక్క చెల్లెమ్మలు ఆనాటి ప్రతిపక్షనేత, ఈనాటి గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిని కలిసి కనీసం గజం స్థలం లేదు, మా తాత,తండ్రులు సంపాదించిన ఆస్తిలేదు, కాబట్టి ఇంటి స్థలాన్ని ఇప్పించండి, మాకొక ఇల్లు కట్టించండని కోరిన పరిస్థితుల్లో ఆయన విశాల హృదయంతో ఆలోచించారు.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ వి.జోగేశ్వరరావు వెల్ వద్ద నిల్చొని "సభలో సీట్లు చాలా ఖాళీగా ఉన్నాయి, మార్షల్స్‌ను అందరినీ వచ్చేయమనండి సార్, మమ్మల్ని ఎలాగు సస్పెండ్ చేస్తున్నారు, వైఎస్సార్ ఎమ్మెల్యేల సీట్లు అన్నీ ఖాళీగా ఉన్నాయి, మార్షల్స్ చాలా మంది బయట ఉన్నారు, వాళ్లనొచ్చి సీట్లు భర్తీ చేయమనండి, సార్. మార్షల్స్‌తో సభ నడుస్తుంది, సార్" అని అన్నారు.)

అధ్యక్షా, ఆరోజున రాజశేఖరరెడ్డి గారి తరవాత జగన్మోహన్ రెడ్డి గారు సుదీర్ఘ పాదయాత్ర చేశారు. రాష్ట్ర భవిష్యత్తు, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు ముఖ్యంగా బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు, నిరుపేదలైన అక్క చెల్లెమ్మల భవిష్యత్తును వారి తలరాతలను తన పాదయాత్ర ద్వారా మార్చిన పరిస్థితులను మనం చూస్తున్నాం. గౌరవ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గారు అధికారం చేపట్టాక మూడు సంవత్సరాల్లో సరాసరి నేరుగా 31 లక్షల మంది అక్క చెల్లెమ్మలకు ఇంటి స్థలాలనిచ్చి, వాళ్లకు నేనున్నాననే ధైర్యం చెప్పి 16 లక్షల మందికి ఇళ్లు కట్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

అధ్యక్షా, మేం నిత్యం చూస్తుంటాం, అధ్యయనం చేస్తుంటాం. ఒక కుటుంబంలో ఎవరైనా సభ్యుడు చనిపోతే, చనిపోయిన వ్యక్తిని ఇంటి దగ్గరకు తీసుకువచ్చే పరిస్థితిలో ఇంటి యజమాని శవాన్ని ఇంటి దరిదాపుల్లోకి తీసుకురానివ్వని పరిస్థితులను చూశాం. రోడ్డు మీదే శవాన్ని ఉంచి దహన సంస్కారాలు చేసే శ్మశానానికి తీసుకువెళ్లే పరిస్థితులను కూడా మేం చూశాం. గౌరవ ముఖ్యమంత్రి గారు పరిస్థితిని గమనించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన సుమారు 16,70,000 మందికి ఇళ్లు నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టారు. 16.70 లక్షల బీసీ అక్క చెల్లెమ్మలు, ఎస్సీ అక్క చెల్లెమ్మలైతే 6.36 లక్షల మంది, ఎస్టీ అక్క చెల్లెమ్మలైతే 1.41 లక్షలు, మైనారిటీ అక్క చెల్లెమ్మలు 2.52 లక్షల మంది లబ్ధిపొందారు. అదే విధంగా కాపు అక్క చెల్లెమ్మలు 2.46 లక్షల మంది లబ్ధి పొందారు. మిగిలిన ఈ.బీ.సీలు 1.29 లక్షల మందికి లబ్ధిచేకూర్చారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 30.76 లక్షల మందికి ఇంటి స్థలాలనిచ్చిన మహానుభావుడు, మనసున్న గొప్ప ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారని ఈరోజు చెప్పక తప్పదు.

అధ్యక్షా, ఈరోజు గౌరవ ఉప ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. కోర్టు స్టేలున్న దగ్గర త్వరితగతిన స్టే వెకెట్ చేయించి సత్వరమే లబ్ధిదారులకు ఇంటి స్థలాలను మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. స్టేలు వెకేట్ కాని పక్షంలో ప్రత్యామ్నాయంగా ఇళ్ల స్థలాలను వేరే చోటైనా కొని ఇప్పించవలసిందిగా మీద్వారా గౌరవ రెవెన్యూ శాఖ ఉప ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఈ ప్రక్రియను సత్వరమే ప్రారంభించవలసిందిగా కూడా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారిని మరొకసారి కోరుతున్నాను.

శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాద్ (SRI VASANTHA VENKATA KRISHNA PRASAD)(మైలవరం): ధన్యవాదాలు అధ్యక్షా, రాష్ట్రంలోని పేదల కలలను సాకారం చేయడానికి ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు నవరత్నాల పథకాల్లో ప్రవేశపెట్టిన ఇంటి పట్టాల పంపిణీ పథకం పేదల జీవితాల్లో సంతోషాన్ని నింపింది. మైలవరం నియోజకవర్గంలో దాదాపుగా 20 వేల మందికి ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. అర్హులైన వాళ్లందరికీ ఇంటి పట్టా మంజూరు జరుగుతోంది. స్వాతంత్ర్యం సిద్ధించిన తరవాత మన ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు వరకు రాష్ట్రాన్ని పాలించిన ప్రభుత్వాలు నిరుపేదలకు ఎన్ని పట్టాలు మంజూరు చేశారో తెలియదు కానీ కేవలం మన ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ మూడు సంవత్సరాల కాలవ్యవధిలో మైలవరం నియోజకవర్గంలో 20 వేల మందికి ఇంటి పట్టాలిచ్చి వాళ్ల కలలు సాకారం చేసే ప్రక్రియకు మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు శ్రీకారం చుట్టారు. అదే విధంగా మైలవరం నియోజకవర్గంలో మరో 10 వేల మంది నిరుపేదలకు పక్కా గృహాలను మంజూరుచేయగా వివిధ దశల్లో వాటి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అలాగే మైలవరం నియోజకవర్గంలో విజయవాడ నగరానికి ఆనుకుని ఉన్న గొల్లపూడి లాంటి ప్రాంతానికి నేను గతంలో 1,500 మందికి ఇంటి స్థలాలను ఇస్తానంటే ప్రతిపక్ష నాయకులు ఎద్దేవా చేశారు. ఆనాడు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం మేం ఆ మాట చెప్పామని చెప్పారు. నేను ఆరోజున ఛాలెంజ్ చేశాను. ఆ విషయమై నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని కలిశాను. ఎంత మందికి అర్హత ఉంటే అంతమందికి ఇంటి స్థలాలను ఇస్తామని, కనీసం 1,500 మందికి తక్కువకాకుండా అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలను ఇస్తామని విలేఖర్ల సమక్షంలో రూ.100/- ల స్టాంప్ పేపర్ మీద నేను వ్రాశాను. ఆ సందర్భంగా ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ ఎలక్షన్ స్టంట్ అని చెప్పారు. కానీ అదే గొల్లపూడి గ్రామంలో ఈరోజున ఆనాడు జగన్మోహన్ రెడ్డి గారు 3,648 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేస్తే అందుకు అనుగుణంగా 3,648 మందికి ఇంటి స్థలాలను ఇవ్వడం యాదృచ్ఛికమైనా చెప్పేది వాస్తవం. గడచిన 40 సంవత్సరాల కాలంలో అక్కడ ఏ ప్రభుత్వం ఒక్క ఇంటి పట్టా కూడా ఇవ్వని వైనాన్ని మనం గుర్తుచేసుకోవాలి. అర్హులైన 3,648 మందికి ఇంటి స్థలాలను

ఇచ్చినందుకు గాను ఆ కాలనీకి జగనన్న పాదయాత్ర కాలనీ అనే నామకరణం చేయాలని మేం ప్రయత్నం చేస్తున్నాం. అదే కోవలో రాష్ట్ర వ్యాప్తంగా మన ప్రభుత్వం ఎంతో మందికి ఇంటి స్థలాలను ఇచ్చింది. కానీ కోర్టు కేసుల వల్ల కొన్ని ప్రాంతాల్లో ఇంటి స్థలం పంపిణీ ప్రక్రియ నిలిచిపోయింది. అందులో భాగంగా మా మైలవరం నియోజకవర్గంలో కూడా అర్హత ఉండి, గ్రామాల్లో అధికారుల సమన్వయ లోపం వల్ల ఉపయోగం లేని భూములు ఇంటి పట్టాల నిమిత్తం కేటాయిస్తే, సదరు అంశాన్ని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్ళి, ప్రభుత్వం ఇచ్చిన స్థలాలు ఇంటి పట్టాకు నిరుపయోగం కాబట్టి మంచి ప్రదేశాల్లో ఇంటి స్థలం ఇవ్వమంటే అధికారులు జరిగిన పొరపాటును సరిదిద్దుకుని మళ్లీ మైలవరం నియోజకవర్గంలోని చంద్రగూడెం అనే గ్రామంతో పాటు మరో రెండు చోట్ల అవసరం మేరకు ప్రభుత్వం భూమిని కొని ఇవ్వాల్సిన పరిస్థితి ఉంది. కానీ గడచిన సంవత్సర కాలంలో ఆ ప్రక్రియ రకరకాల కారణాల వల్ల వాయిదా పడింది. నేను మీద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారిని ఇంటి పట్టాలివ్వకుండా ప్రక్రియ నిలిచిపోయిన గ్రామాల్లో త్వరితగతిన ప్రభుత్వం భూములు సేకరించి అర్హత కల్గిన నిరుపేదలకు న్యాయం చేయాలని కోరుతున్నాను. అట్లాగే 90 రోజుల కార్యక్రమంలో భాగంగా కొన్ని చోట్ల ఇంటి పట్టాలివ్వవలసినవి పెండింగ్‌లో ఉన్నాయి. దయచేసి వాటిని సత్వరమే మంజూరుచేయవలసిందిగా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, ఏది ఏమైనప్పటికీ రాష్ట్రంలో 30 లక్షల మందికి పైగా నిరుపేదలకు ఇంటి పట్టాలిచ్చే కార్యక్రమాన్ని స్వాతంత్ర్యం వచ్చిన తరవాత భారతదేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రీ ఏ రాష్ట్రంలో చేయని రీతిలో మన గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే నా మైలవరం నియోజకవర్గంలో కూడా అర్హులైన నిరుపేదలకు ఇంటి పట్టాలిచ్చారు. కానీ అర్హత ఉండి పట్టా పొందని వాళ్లను నిరుత్సాహపర్చకుండా వాళ్లకు న్యాయం చేయాలని మీద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను. ధన్యవాదాలు.

ఉ.9.20

డా. మేరుగు నాగార్జున (DR.MERUGU NAGARJUNA)(వేమూరు): ధన్యవాదాలు అధ్యక్ష. చాలా గొప్ప ప్రశ్న. ఈ రాష్ట్రంలో పేదల గురించి వాళ్ల బ్రతుకుల గురించి వాళ్ల జీవన విధానం గురించి ఆలోచించే ప్రభుత్వం వచ్చింది. అధ్యక్షా, పల్లెటూర్లలో ఎలా ఉంటుందంటే ఉదాహరణకు మాపల్లెలో ఫలానా అబ్బాయికి పిల్లనివ్వాలంటే వాడికి ఇల్లు ఉందా, ఇళ్ల స్థలం ఉందా అని అడుగుతారు. ప్రతి ఒక్క వ్యక్తికి ఇళ్ల స్థలం, ఇల్లు అనేది జీవిత కల. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పేదల బ్రతుకులు మారడానికి కొన్ని సంస్కరణలు తీసుకు రావలసిన అవసరముంది. అయితే ఇది వరకటి ప్రభుత్వాలు పూర్తిగా పేదల ఆలోచనలు పట్టించుకున్న పరిస్థితి లేదు. జగన్మోహన్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ రాష్ట్రంలో పేదల బ్రతుకుల కోసం, వాళ్ల జీవన విధానం కోసం వాళ్లు

తలెత్తుకుని తిరిగే విధంగా ఎలా ఉండాలో ఆలోచించి తలెత్తుకు తిరిగే విధంగా చేశారు. ఈ రాష్ట్రంలో దరిదాపు 31 లక్షలకు పైగా ఇళ్ల స్థలాలను పేదల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే కాదు, అగ్రకులాల్లోని పేదలకు కూడా ఈరోజు 31 లక్షల ఇళ్ల పట్టాలను ఇచ్చారంటే ఇది ఒక చరిత్ర. నిజంగా ఇళ్ల స్థలాలు ఇవ్వడమే కాదు ఇళ్లు కూడా కట్టివ్వాలని, ఇళ్లు కట్టివ్వడమే కాదు, అక్కడ అవసరమైన విద్యుత్, వాటర్, డ్రైనేజీ సిస్టమ్, స్కూల్స్, హాస్పిటల్స్ పక్కా ప్లాన్ ప్రకారం ఈ సదుపాయాలన్ని కల్పిస్తున్నారు. ఒక ఐఏఎస్ అధికారి స్థాయిలోని జాయింట్ కలెక్టర్‌ని కేవలం హౌసింగ్ కోసం, ఇళ్ల స్థలాల కోసం ఏర్పాటు చేసిన చరిత్ర రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేదు. నిజంగా 30 లక్షల 37 వేల ఇళ్లు ఇచ్చి 17 లక్షలకు పైగా మొదటి ఫేజ్‌లో ఇళ్ల స్థలాల్లో ఇళ్లు కడుతున్నారు. ఊళ్లల్లో రోడ్ల వెంబడి వెళుతుంటే జగనన్న కాలనీలు, బ్రహ్మాండంగా కట్టుకుంటూ ఉన్నారు. నిజంగా చాలా తృప్తిని ఇస్తున్నది. ఎందుకంటే మేము పల్లెల్లో గుడిసెలను చూసిన పరిస్థితి నుంచి ఈరోజు మంచి మిద్దెని ఏర్పాటు చేస్తుంటే మావాళ్లు అక్కడ చాలా ఆనందంగా ఇళ్లు కట్టించుకుంటున్నారు.

(పోడియం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యులు సారా మరణాలపై జుడీషయల్ ఎంక్వైరీ వేయాలి అని నినాదాలు చేశారు)

అధ్యక్షా, ఇళ్ల స్థలాల కోసమే 71,81,148 ఎకరాలను వివిధ రకాలుగా సేకరించారు. దాని కొరకు దాదాపు 17 వేల లేఅవుట్లు వేశారు. లేఅవుట్లు అంటే చిన్న చిన్నవి కాదు. రాబోయే రోజుల్లో పట్టణాలు అవుతున్నాయి. నిజంగా రాబోయే రోజుల్లో నియోజక వర్గాలు హెడ్‌క్వార్టర్స్ కూడా అయ్యే పరిస్థితిని తీసుకువచ్చే లేఅవుట్స్ అవి. అలాంటి లేఅవుట్లకు రూ.20,960 కోట్లు వెచ్చించిన చరిత్రని ఎవరైనా ఆలోచిస్తారా? నిజంగా ఇలాంటివి ఎక్సర్‌సైజ్ చేస్తుంటే,అధ్యక్షా నేను ప్రశ్న రూపంలోనే వస్తాను. ఎక్కడైనా ఇళ్లస్థలాలు ఇస్తుంటే ప్రతిపక్షాలు కోర్టులకు వెళ్లడమేమిటి? పేదవాళ్ల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, ఉన్నత కులాల్లోని పేదవారికి కూడు, గుడ్డ, ఇల్లు ఉండాలని ఆలోచించిన ముఖ్యమంత్రి గారు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే కోర్టులకు వెళ్లడమేంటి? ఇది పిచ్చి చర్య. చివరకు రాజధాని ప్రాంతంలో 59 వేల ఎకరాలు తీసుకుని పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే sociological imbalance వస్తుందంటున్నారు. ఇదెక్కడైనా ఉందా? కాగితాలు తీసుకుని పోడియం వద్దకు వెళ్ల గొడవ చేస్తున్నారు. sociological imbalance అంటే చంద్రబాబు నాయుడు గారిని ఒక్కసారి వచ్చి విపులంగా ఈ రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యేలా... రాజధాని ప్రాంతంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఛాలెంజ్‌గా తీసుకుని పేదవాళ్లు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే sociological imbalance అంటున్నారు. అంటే మేమెక్కడ ఉండాలి? అంబేడ్కర్ గారు రచించిన రాజ్యాంగం అపహాస్యం కావడం లేదా? దానికి చంద్రబాబు నాయుడు గారు సమాధానం చెప్పుకోగలుగుతారా? ఈ రాష్ట్రంలో పేదవాళ్లకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే కోర్టులకు వెళ్లే నీచ సంస్కృతి చంద్రబాబు నాయుడు గారికి లేదా? మా ఆలోచన ఒకటే. గౌరవ మంత్రి గారిని మీద్వారా అడుగుతున్నాను. ఇలాంటి కర్కశ చర్యలు చేసిన చంద్రబాబు నాయుడు గారు

కోర్టులకు వెళ్లిన వాటిని వెంటనే ఆలోచించి పేదవారికి ఆ ఇళ్ల స్థలాలు ఇప్పించే కార్యక్రమం చేయమని మీద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

(కల్తీ సారా మరణాలపై జుడీషియల్ ఎంక్వైరీ వేయాలి అని టీడీపీ సభ్యులు నినాదాలు చేస్తున్నారు)

అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులు సారా, సారా అంటున్నారు. నారా వాళ్లు సారా మీదనే ఉన్నారు. వాళ్ల బ్రతుకంతా సారాతోనే. రేపు ప్రజల్లోకి వచ్చి సారా, సారా అనుకుంటూ బ్రతకడమే తప్ప ఈ రాష్ట్రంలో ఏమి జరుగుతున్నది, అసెంబ్లీలో ఎలాంటి చర్చ జరుగుతున్నది, ఈ రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి గారి కుమారుడు ఎలాంటి సంస్కరణలు తీసుకు వచ్చాడు? మీకు వాటి మీద ప్రశ్నలు అడిగే దమ్ము, ధైర్యం లేక సారా అంటున్నారు. మీకు ఎన్ని రోజులు సారా? మీరు పెట్టిన సారా కోసం మీరే ఉద్యమం చేస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంటుంది సోదరా? ఇది దేవాలయం. దేవాలయంలో సారా, సారా అనుకుంటూ మీ జీవితాన్ని వెళ్లబుచ్చవద్దని తెలియపరుస్తున్నాను.

అధ్యక్షా, హౌసింగ్‌కు చాలా మంచి మంత్రిని ఇచ్చారు. ఇళ్ల స్థలాలకు ఇద్దరు మంత్రులు బ్రహ్మాండంగా వాళ్లు రాష్ట్ర వ్యాప్తంగా రెవ్యూ చేసి మా పేదల కోసం చేసిన మంచి సంస్కరణల్లో నన్ను భాగస్వామిని చేసినందుకు ధన్యవాదాలు చెబుతూ తక్షణమే మంత్రి గారిని కోర్టులకు వెళ్లిన దాంట్లో తగు చర్యలు తీసుకోండని కోరుతున్నాను. 90 రోజులకు మరలా ఇళ్ల స్థలాలు ఇస్తారన్న విషయాల్లో ఆగిపోయిన వాటిని సత్వరమే మీరు ఎప్పటిలోగా పరిష్కరిస్తారో తెలియపరచమని కోరుకుంటూ ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ ధర్మాన కృష్ణదాస్ (SRI DHARMANA KRISHNADAS): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలన్నీ పరిగణనలోకి తీసుకుని కోర్టులో ఉన్నవి సత్వరమే పరిష్కరించే దిశగా ఇప్పటికే ప్రయత్నాలు చేస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రి గారి చిరకాల స్వప్నం పేదవాడికి ఇళ్ల స్థలం సమకూర్చే కార్యక్రమం. నవరత్నాలు, పేదవాడికి ఇల్లులో భాగంగా పార్టీలు, కులాలు, మతాలు, వర్గాలకు అతీతంగా ఇల్లు లేని అర్హులైన పేదవారందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయడమైనది. గ్రామీణ ప్రాంతాల్లో ఒకటిన్నర సెంటు, పట్టణ ప్రాంతంలో ఒక సెంటు నివాసయోగ్యమైన ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తున్నాము. రాష్ట్రంలో మొత్తం మీద గత ప్రభుత్వం 2014 నుంచి 2019 వరకు మధ్య కాలంలో కేవలం 4,63,697 మందికి మాత్రమే ఇళ్ల స్థలాలు మరియు క్రమబద్ధీకరణ ద్వారా లబ్ధి చేకూర్చగా మా ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి గారి దృఢ సంకల్పంతో కేవలం రెండున్నర సంవత్సరాల కాలంలోనే భారతదేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో 30,18,135 మందికి నివాసయోగ్యమైన ఇళ్ల స్థలాలు మంజూరు చేసి అప్పగించడం ద్వారా చరిత్ర సృష్టించడమే కాక ఈ రాష్ట్రంలో ఉన్న మహిళామణులందరికీ ఆర్థిక, సామాజిక గౌరవాన్ని కల్పించాం. అధ్యక్షా, పట్టాలిచ్చి ఇళ్లు నిర్మించాలన్న నిర్ణయం ఆనాడే ప్రజా సంకల్ప యాత్రలో అనేక మంది అభ్యర్థనల మేరకు తీసుకున్న నిర్ణయం. అందు

నిమిత్తం మా ప్రభుత్వం 71,811 ఎకరాల విస్తీర్ణం గల భూమిని సేకరించేంచుటకు గాను రూ.20,000 కోట్ల పైచిలుకు వెచ్చించడం జరిగింది. ఇంత భారీ మొత్తం కేటాయింపులు ఇంత వరకూ ఏ ప్రభుత్వం కూడా ఇళ్ల స్థలాల కోసం ఖర్చు చేసిన దాఖలాలు లేవు. ఇది మా చిత్తశుద్ధికి నిదర్శనం. ఒకసారి ఆ ఖర్చుల వివరాలు పరిశీలిస్తే సుమారు రూ.21 వేల కోట్లతో 71,811 ఎకరాల విస్తీర్ణంలో 14,171 వై.ఎస్.ఆర్.జగనన్న లేఅవుట్లు కాదు కొత్త గ్రామాలే నిర్మిస్తున్నాం. అధ్యక్షా, కేవలం పట్టాలిచ్చి చేతులు దులుపుకునే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేయలేదు. వారికి దశల వారీగా ఇళ్లు కట్టించి వారికి పక్కా శాశ్వత గృహ వసతి కల్పించే కార్యక్రమం గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికే ప్రారంభించారు. ఈ ప్రభుత్వం పూర్తిగా పేదల పక్షపాతి ప్రభుత్వం.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ఇప్పటికే 90 శాతం పైగా హామీలను నెరవేర్చడం ద్వారా ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని మరింత బాధ్యతగా భావిస్తున్నాం. మా నాయకుడి పాదయాత్ర సందర్భంగా సామాజిక పింఛన్లు వివిధ దశల్లో రూ.2000 ల నుంచి రూ.3000 ల వరకు పెంచబోతున్నామని ఆనాటి పాదయాత్రలో చెప్పినప్పుడు ఎన్నికలకు ముందు అతను ఇచ్చిన వాగ్దానానికి భయపడి కేవలం మూడు నెలల ముందు గౌరవ చంద్రబాబు నాయుడు గారు రూ.1000 నుంచి రూ.2000ల వరకు మేము కూడా పింఛను పెంచుతామన్న మాట ఎన్నికల ప్రయోజనాల కోసం, రాజకీయ లబ్ధి కోసం చేసిందిగా మేము భావిస్తున్నాం. ఈ కార్యక్రమం ఇక్కడితో ఆపేయకుండా ఇది ఒక నిరంతర టైమ్ బౌండ్ ప్రక్రియగా కొనసాగిస్తూ ఇంకా ఎవరైనా అర్హులైన లబ్ధిదారులు ఉంటే వారికి కూడా దరఖాస్తు చేసిన నాటి నుంచి 90 రోజుల్లో ఇళ్ల స్థలాలను మంజూరు చేసే నిరంతర ప్రక్రియలో భాగంగా ఇదొక బృహత్తర కార్యక్రమంగా కొనసాగిస్తున్నాము.

ఉ.9.30

ఇంత పెద్ద కార్యక్రమం తలపెట్టినపుడు చిన్నచిన్న లోపాలు ఉంటాయి. అటువంటి వాటిని ఎత్తి చూపి కోర్టులకు వెళ్లి అడ్డుకునే ప్రయత్నం చేశారు. అన్నింటికంటే సమాజంలో పనిచేయడం చాలా కష్టం, విమర్శించడం చాలా తేలిక.

అధ్యక్షా, ఈ మధ్య గౌరవ హైకోర్టు విశాఖపట్నం జిల్లాకు సంబంధించి ఒక కేసులో ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తూ అనుకూలంగా తీర్పు ఇచ్చినందున విశాఖపట్నంలో నివాసమున్న పట్టణ పేద ప్రజలకు త్వరలోనే అదనంగా సుమారు 2లక్షల ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం జరుగుతుంది. ఈ రోజు ఎస్సీ సోదరులకు 6,34,099 ఇళ్ల పట్టాలు, ఎస్టీలకు 1,91,235 ఇళ్ల పట్టాలు, బీసీలకు 15,94,512 ఇళ్ల పట్టాలు, అగ్రవర్ణాల పేదవారికి 5,98,289 ఇళ్ల పట్టాలు మొత్తం 30,18,135 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలను అందజేయడం జరిగింది.

అధ్యక్షా, భారతదేశ చరిత్ర పరిశీలిస్తే, గతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి కాలంలో 7 విడతల్లో 6లక్షల ఎకరాలకు పైగా భూమిని మహిళల పేరుమీద ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగింది. నేడు మన ప్రియతమ ముఖ్యమంత్రి ఇంత పెద్ద మొత్తంలో భూమిని సేకరించి పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడమనేది గతంలో ఏ ప్రభుత్వం కూడా చేసిన దాఖలాలు లేవు. ఇన్ని లక్షల మంది పేదలకు ఒకేసారి ఇళ్ల పట్టాలిచ్చి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డి గారికే దక్కుతుంది.

అధ్యక్షా, నేను చాలా అదృష్టవంతుడిని. నా నియోజకవర్గ ప్రజలు నన్ను నాలుగుసార్లు శాసనసభ్యునిగా గెలిపిస్తే, మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు నన్ను రెవెన్యూ మంత్రిగా చేసి ఇంత పెద్ద ఎత్తున పేదలకు ఇళ్ల పట్టాలిప్పించే అవకాశం నాకు కల్పించారు. అందుకే నేను ఇప్పుడు గర్వంగా చెబుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారికి, నా నియోజక వర్గ ప్రజలకు సర్వదా కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, పేదలందరికీ ఇళ్లను కట్టించిన దేవుడు డాక్టర్ వైఎస్సార్ అయితే, దేశ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో పేద ప్రజలకు 30 లక్షలకు పైగా ఇళ్ల స్థలాలను పంచిపెట్టిన మహానుభావుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి పేరు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని నేను మీద్వారా తెలియజేస్తున్నాను.

("కల్తీ సారా మరణాలపై జుడీషియల్ ఎంక్వైరీ వేయాలి" అంటూ వెల్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు నినాదాలు చేయసాగారు.)

మిస్టర్ స్పీకర్ **(MR.SPEAKER)**: మినిస్టర్ గారు Question No.1562 & 1554 both are similar. రెండిటికీ కలిపి మీరు సమాధానం చెప్పేస్తారా

<u>రైతు భరోసా కేంద్రాలు</u>

ప్రశ్న నెం.1562 (94)

సర్వశ్రీ పర్వత శ్రీ పూర్ణ చంద్ర ప్రసాద్, కరణం ధర్మశ్రీ, రఘురామి రెడ్డి శెట్టిపల్లి, టి.జె.ఆర్. సుధాకర్ బాబు, జోగి రమేష్ శాసనసభ్యులు

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల సంఖ్య ఎంత;

ఆ) ఆ వివరాలేమిటి;

ఇ) రైతు భరోసా కేంద్రాల ప్రధాన ఉద్దేశ్యం ఏమిటి;

ఈ)సదరు కేం(ద్రాల ద్వారా లబ్ధి పొందిన రైతుల సంఖ్య ఎంత;

ఉ) ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మం(త్రి (శ్రీ కురసాల కన్నబాబు) గారి సమాధానం:

అ) 10778

ఆ) అనుబంధం జతపరచడమయింది

ఇ) వ్యవసాయ & సంబంధిత రంగాల రైతులకు ఈ (క్రింది సర్వీసులను అందించడమే రైతు భరోసా కేం(ద్రాల (ప్రధాన ఉద్దేశ్యం

i.ముందుగా పరీక్షించబడిన నాణ్యమైన ఇన్‌పుట్లను సరఫరా చేయడం

ii. సేవల పంపిణీ, సామర్థ్య పెంపు & విజ్ఞాన వ్యాప్తి

iii. రైతు సలహా సంఘాలు మరియు సమీకృత కాల్ సెంటర్

iv. సేకరణ కార్యకలాపాలు

ఈ)1,38,39,396

ఉ) అనుబంధం జతపరచడమయింది.

శాసన సభ ప్రశ్న నెం.1562లో (బి) ఖండానికి సమాధానం

వరుస సంఖ్య	జిల్లా	ఏర్పాటు చేయబడిన రైతు భరోసా కేంద్రాల మొత్తం సంఖ్య
1.	శ్రీకాకుళం	838
2.	విజయనగరం	634
3.	విశాఖపట్నం	627
4.	తూర్పు గోదావరి	1137
5.	పశ్చిమ గోదావరి	948
6.	కృష్ణా	814
7.	గుంటూరు	865
8.	ప్రకాశం	906
9.	నెల్లూరు	680
10.	కడప	639
11.	కర్నూలు	877
12.	అనంతపురము	867
13.	చిత్తూరు	946
	మొత్తం	10778

శాసనసభ ప్రశ్న నెం. 1562 లో (ఇ) ఖండానికి సమాధానం.

వరుస సంఖ్య	ఆర్‌బికె సేవలు	లబ్ధిపొందిన రైతుల సంఖ్య
1.	నాణ్యమైన విత్తనాల పంపిణీ	32,13,854
2.	నాణ్యమైన ఎరువుల పంపిణీ	10,38,337
3.	నాణ్యమైన పురుగు మందుల పంపిణీ	1,12,847
4.	పశుగ్రాస విత్తనాల పంపిణీ	1,40,708
5.	సంపూర్ణ మిశ్రమ దాణా పంపిణీ	50,905
6.	అనుబంధ పోషకాల పంపిణీ	6,943
7.	చేపల దాణా పంపిణీ	1,549
8.	గ్రామీణ విత్తనోత్పత్తి కార్యక్రమం	1,01,001
9.	కమ్యూనిటీ హైరింగ్ సెంటర్స్	18,475
10.	గడ్డి కోత యంత్రాల పంపిణీ	2,328
11.	సి.సి.ఆర్.సి	9,37,381
12.	వాస్తవ సాగుదారులకు రుణాలు	3,78,715
13.	రైతు భరోసా చైతన్య యాత్రలు	4,34,722
14.	డా. వైఎస్ఆర్ పొలంబడి	10,47,210
15.	డా. వైఎస్ఆర్ తోటబడి	9,38,760
16.	డా. వైఎస్ఆర్ పశు విజ్ఞానబడి	11,87,952
17.	ఆక్వా కార్యకలాపాల శిక్షణ	7,279
18.	ఉద్యానవన పంటలపై వర్చువల్ శిక్షణ	1,17,600
19.	డి.ఆర్.సి. ద్వారా రైతులకు శిక్షణలు	4,54,000
20.	డి.ఆర్.సి. ద్వారా డయాగ్నస్టిక్ క్షేత్ర సందర్శనలు	68,204
21.	ఆర్.బి.కె. ఛానల్ ద్వారా వివిధ కార్యక్రమాల ప్రసారం	16,06,911
22.	ఐ.సి.సి. ద్వారా రైతు క్షేత్ర సమస్యల పరిష్కారం	4,39,581
23.	పంట ఉత్పత్తుల సేకరణ	15,34,134
	మొత్తం	1,38,39,396

అధ్యక్షా, రైతు భరోసా కేంద్రాల ప్రధాన ఉద్దేశ్యం ఏమిటని గౌరవసభ్యులు ప్రశ్నించారు. రైతుకు అవసరమైన అన్ని సేవలు ఏకీకృతంగా గ్రామంలోనే అందించడం అనేది రైతు భరోసా కేంద్రాల ప్రధాన ఉద్దేశ్యం. నాణ్యతా పరీక్షలు చేసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు మొదలుకొని వారికి అవసరమైన అన్ని సేవలు అక్కడే అందించే కార్యక్రమం. రైతు భరోసా కేంద్రాలు విజ్ఞాన కేంద్రాలుగా కూడా పనిచేస్తాయి. ఆ కేంద్రాల్లో ఒక డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేశాము. అక్కడ నుంచి ఎవరైనా శాస్త్రజ్ఞులతో ఇంటరాక్ట్ అవ్వాలన్నా, వారి నుంచి సమాచారం తీసుకోవాలన్నా నేరుగా వారితో ఇంటరాక్ట్ అయ్యే విధానాన్ని డిజిటల్ లైబ్రరీల ద్వారా తీసుకొచ్చాము. ప్రతి రైతు భరోసా కేంద్రం వద్ద కూడా ఒక

కమ్యూనిటీ హైరింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశాము. పొలం బడులన్నీ దీనికి అనుసంధానం చేశాము. ప్రతి రైతు భరోసా కేంద్రాన్ని గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాలుగా ఏర్పాటు చేశాము. ఏదైనా పంటను విక్రయించాలనుకుంటే రైతు దానిని రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకుంటే కొనుగోళ్లు జరుగుతాయి. దానికి ప్రభుత్వమే చొరవ తీసుకుని ఏర్పాట్లు చేస్తుంది.

అధ్యక్షా, ధాన్యం కొనుగోళ్లు కూడా రైతు భరోసా కేంద్రాల ద్వారా చేసే ఏర్పాటు చేశాము. ప్రతి రైతు భరోసా కేంద్రం స్థాయిలో కూడా ఒక అగ్రికల్చర్ అడ్వయిజరీ బోర్డును ఏర్పాటు చేశాము. రైతు ఏ సేవ కావాలన్నా అందించడానికి అన్ని ఏర్పాట్లు చేశాము. అక్కడే అక్వాకల్చర్‌కు సంబంధించి, పశు సంవర్థకానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. Animal Husbandry Assistant అక్కడే ఉండి పశు సంవర్థకానికి సంబంధించి అక్కడ అవసరమైన మందులు, ఇతర సేవలను అందించే కార్యక్రమాన్ని కూడా add చేశాము. గతంలో విత్తన పంపిణీ విషయానికి వస్తే, ఎక్కడో మండల కేంద్రంలో ఒక విత్తన పంపిణీ కేంద్రం పెట్టడం, ప్రతి సీజన్‌లో రైతులు అక్కడ క్యూలు కట్టవలసిన పరిస్థితి, తొక్కిసలాట, లాఠీచార్జి చేసే పరిస్థితి నుంచి నేడు రైతు భరోసా కేంద్రంలో విత్తనాలు అందించే ఏర్పాటు చేస్తున్నాము.

అధ్యక్షా, కౌలు దారులకు అవసరమైన హక్కు పత్రాలు ఇవ్వడం దగ్గర నుంచి ప్రతి పథకాన్ని వైఎస్సార్ రైతు భరోసా పిఎం కిసాన్, వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం మొదలైనవన్నీ కూడా రైతు భరోసా కేంద్రాల నుంచే అమలు చేస్తున్నాము. ఇ–క్రాప్ బుకింగ్ కూడా రైతు భరోసా కేంద్రాల స్థాయిలో జరుగుతోంది. ఏ గ్రామంలో, ఏ పంట ఎంత విస్తీర్ణంలో పండిస్తున్నారనేది ఇ–క్రాప్ బుకింగ్ ద్వారా జరిగే ఏర్పాటు చేశాము.

అధ్యక్షా, డెడికేటెడ్ ఎంప్లాయిస్ విషయానికి వస్తే, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ అక్కడే ఉంటారు. కియోస్క్‌లో ఆర్డర్ ఇస్తే, ఏదైనా రైతు చెంతకు తీసుకువచ్చే ఏర్పాటు చేస్తున్నాము. ఒక చిన్న ఆలోచన ఒక విప్లవం ఎలా అవుతుందనే దానికి గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన నిదర్శనం. నేడు అది ఒక విప్లవాత్మకమైన చర్యగా మారింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా ఈ కార్యక్రమానికి ప్రశంసలు వస్తున్నాయి. రైతు భరోసా కేంద్రం ఏ విధంగా ఉండాలని ఆయన కలగన్నారో దానిని వాస్తవ రూపంలోకి తీసుకు వచ్చాము. ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి గారి మానస పుత్రిక. నాబార్డు నుంచి నీతీ ఆయోగ్ వరకూ అన్ని సంస్థలు ఈ కార్యక్రమాన్ని ప్రశంసించడం జరిగింది. ఇతర రాష్ట్రాల వాళ్లు కూడా ఈ మోడల్‌ను పరిశీలించి తమ రాష్ట్రంలో అమలు చేయడం కోసం మన రాష్ట్రానికి వస్తున్నారు.

అధ్యక్షా, ప్రధానమంత్రి కార్యాలయం నుంచి కూడా ఈ కార్యక్రమం గురించి సమాచారం అడిగితే పంపించాము. గౌరవ గవర్నరు గారు కూడా రైతు భరోసా కేంద్రాన్ని ఏప్రిల్ నెలలో సందర్శించాలని అనుకుంటున్నారు. మన అధికారులు వెళ్లి రైతు భరోసా కేంద్రం ఏ విధంగా

ఉంటుందని ఆయనకు వివరించినపుడు నేను కూడా ఈ కేంద్రాల గురించి చాలా విన్నానని తప్పకుండా వచ్చి చూస్తానని గౌరవ గవర్నరు గారు చెప్పారు.

అధ్యక్షా, నేను మళ్లీ చెబుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు జీవిత కాలంలో రైతాంగం కోసం చేసిన ఒక గొప్ప ప్రక్రియగా రైతు భరోసా కేంద్రాలను నేను అభివర్ణిస్తున్నాను. కోట్లాది మంది రైతులకు సేవలందించే ఒక దేవాలయంగా రైతు భరోసా కేంద్రం రూపు దిద్దే కార్యక్రమాన్ని చేశామనే విషయాన్ని కూడా మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

("కల్తీ సారా మరణాలపై జుడీషియల్ ఎంక్వైరీ వేయాలి" అంటూ వెల్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు నినాదాలు చేయసాగారు.)

శ్రీ శెట్టిపల్లి రఘురామి రెడ్డి (SRI SETTIPALLY RAGHURAMI REDDY)(మైదుకూరు): అధ్యక్షా, ప్రతి వెయ్యి, 1200 ఎకరాలకు ఒక రైతు భరోసా కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేంద్రాల ద్వారా రైతులకు ఎటువంటి సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా నేడు రైతు భరోసా కేంద్రాలు పని చేస్తున్నాయి. గతంలో రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉండేవారు కాదు. పూర్వం కాంగ్రెస్ హయాంలో ఒక తాలూకాకు ఒక సమితి ఉండేది. ఆనాడు తాలూకాకు ఒక Agricultural Demonstrator చొప్పున ఉండేవారు. ఇప్పుడు ఒక తాలూకాలో నాలుగు నుంచి ఐదు మండలాలు ఉన్నాయి. మండల వ్యవస్థ వచ్చిన తర్వాత మండలానికి ఒక అగ్రికల్చర్ ఆఫీసరు ఉండేవారు. నేడు ప్రతి మండలంలో 15 నుంచి 18 వరకూ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అందుబాటులో ఉంటూ వారి యొక్క సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ మరియు వారికి సేవలందించే విధంగా ఈ రైతు భరోసా కేంద్రాలు పనిచేస్తున్నాయి.

ఉ.9.40

(పోడియం ముందు నిలుచొని ఉన్న ప్రతిపక్ష సభ్యులు సారా మరణాలపై న్యాయ విచారణ వేయాలి అని గౌరవ సభాపతిని కోరుతున్నారు.)

సుమారు 15 నుండి 18 రైతు భరోసా కేంద్రాలు ప్రతి మండల పరిధిలో పనిచేస్తున్నాయి రైతు సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సేవలు అందిస్తున్నాయి. గతంలో నేను అనేక ప్రభుత్వాలు చూశాను. మైదుకూరు నియోజకవర్గంలో 71 రైతు భరోసా కేంద్రాలు పనిచేస్తున్నాయి. అవన్నీ గ్రామీణ ప్రాంతంలో ఉన్నాయి. మైదుకూరు పట్టణ పరిసర ప్రాంతంలో కూడా సుమారు ఆరు వేల ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అక్కడ కూడా మరో ఐదు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఇప్పటికే ఆ విషయాన్ని సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాను. రైతులు ఇ-క్రాప్‌లో పూర్తిగా పండించిన పంట వివరాలు నమోదు చేసుకుని ఉండాలి. పంటకు బీమా మొత్తాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తోంది. 2021 ఖరీఫ్ సీజన్‌లో అధిక వర్షాలు, వరదల కారణంగా కొన్ని వందల, వేల ఎకరాల్లో పంట నష్టం సంభవించింది. రైతులు పంటల బీమా కట్ట లేదు. కేవలం పంట రుణాలు

తీసుకున్న వారికి మాత్రమే బ్యాంకులు బీమా చెల్లించాయి. ఆ బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటున్నది.

(పోడియం ముందు నిలుచొని ఉన్న ప్రతిపక్ష సభ్యులు సారా మరణాలపై న్యాయ విచారణ వేయాలి అని గౌరవ సభాపతిని కోరుతున్నారు.)

2021 సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో నా మైదుకూరు నియోజకవర్గంలోనే రూ.42కోట్ల రూపాయల పంటల బీమా చెల్లించబడింది. రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారు. ఇటీవల నవంబర్‌లో వచ్చిన వర్షాల కారణంగా చాలా మంది రైతులు పంట నష్టపోయారు. అందుకు గౌరవ ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి కేవలం రెండు నెలల్లోనే మరో పంట నాటుకునే విధంగా పెట్టుబడి ఖర్చులు ఇచ్చి రైతులను ప్రోత్సహించారు. తద్వారా తదుపరి సీజన్‌లో పంటలు నాటుకునేందుకు రైతులకు వెసులుబాటు కలిగింది. 2021 రబీ సీజన్‌లో రైతులంతా పంటలు నాటుకున్నారు. అందులో ఎక్కువ మంది రైతులు వరి పంట నాటారు. వరి పంట కొనుగోలు విషయమై మార్కెట్‌లో దళారీల బెడద ఉంది. క్వింటా వరి ధాన్యం రూ.1,400 చొప్పన కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల నేను వెళుతున్న దారిలో ఉన్న పొలాల్లోని పంట కల్లం వద్ద ధాన్యం కొనుగోలు చేస్తుండగా చూచిన నేను అక్కడకు వెళ్లి విచారిస్తే క్వింటా వరి రూ.1,400 చొప్పున కొంటున్నామని తెలిపారు. ఆ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి వెంటనే తీసుకురాగా, గౌరవ ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి స్థానిక వ్యవసాయ అధికారులకు ఆ సమాచారాన్ని అందించి ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. అక్కడికి చేరుకున్న వ్యవసాయ అధికారులు ఆ ప్రాంత వరి రైతుల నుండి క్వింటా వరిధాన్యం రూ.1,960 చొప్పున కొనుగోలు చేశారు. సుమారు అరవై వేల క్వింటాళ్ల వరిధాన్యం నా మైదుకూరు నియోజకవర్గంలోనే కొనుగోలు చేయడం జరిగింది. ఆ ధాన్యం తాలుకు రైతులకు చెల్లించాల్సిన మొత్తాన్ని కూడా రెండు వారాలలోగా చెల్లించడం జరిగింది. ఉల్లి పంటకు గిట్టుబాటు ధర లేక పొలం వద్దనే వదిలేస్తున్న పరిస్థితుల్లో ప్రభుత్వం గమనించింది, గౌరవ ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుని ప్రతి రైతుకు క్వింటా ఉల్లి రూ.5వేల చొప్పున చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేసింది. రూ.2,500ల చొప్పున నష్టపోయినప్పటికీ మరో రూ.2,500ల చొప్పన రైతు బజారుల ద్వారా విక్రయించడం జరిగింది. ఆ ఘనత జగన్మోహన్ రెడ్డి గారికే దక్కుతుంది. పసుపు పండించాలంటే రైతుకు ఎకరాకు రూ.6వేల నుండి రూ.7వేల వరకు ఖర్చు అవుతోంది. అటువంటిది ఓపెన్ మార్కెట్‌లో రూ.4వేల నుండి రూ.4,500 ల వరకు ఉందంటే జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని పసుపును రూ.6,800లతో కొనుగోలు చేయడం జరిగింది. పసుపు రైతుకు క్వింటాకు రూ.2,300ల లాభం చూపించి ఈ ప్రభుత్వం రైతులకు మేలు చేసింది. రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసినందువలనే ఇటువంటి మేలు రైతులకు చేకూరగలుగుతోంది.

గిట్టుబాటు ధర రాని కారణంగా ముఖ్యంగా వరికి మద్దతు ధర రూ.1,960లుగా ప్రభుత్వం నిర్ణయించింది. ఎకరాకు 20 నుండి 25 క్వింటాళ్లకు మించి ధాన్యం దిగుబడులు రావడం లేదు.

అమ్మకాలను మించి సాగుబడికి ఖర్చులు ఉంటున్నాయి. మా ప్రాంతంలో రైతులంతా వరి సాగుబడి చేయడం కన్నా ఉరి వేసుకోవడమే మేలంటున్నారు. ఇంతకు మునుపు వరి మాగాణి భూమి కౌలు సంవత్సరానికి ఎకరా ఒకటికి రూ.12,000లు ఉండగా ప్రస్తుతం రూ.6,000లు కూడా ఇవ్వడం లేదు.

ఈ విషయాలను కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వరి ధాన్యం క్వింటా ఒకటికి రూ.2,500ల నుండి రూ.3,000ల వరకు ప్రభుత్వ మద్దతు ధర నిర్ణయించే విధంగా ప్రకటన చేయిస్తేనే భవిష్యత్‌లో వరి సాగుబడికి రైతులు ముందుకు రాగలరు. అందుకు శాసన సభ ఒక రిజల్యూషన్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులు గౌరవ అధ్యక్షా, మాకు అనుమతి ఇవ్వండి ప్రొటెస్ట్ తెలిపి బయటకు వెళతాము అన్నారు. స్పీకరయ్యా .. ప్రొటెస్ట్ ఇవ్వండి అన్నారు.)

గౌరవ ముఖ్యమంత్రి గారు గతంలో చేసిన పాదయాత్రలో నేను కూడా భీమవరం వరకు పాల్గొన్నాను. అక్కడ చేపల చెరువుల రైతులతో నేను మాట్లాడితే నీటి వసతి పుష్కలంగా ఉన్నప్పటికీ వరి పంట సాగుబడి చేయకుండా చేపల పెంపకాన్ని ఎందుకు చేపట్టారని అడిగాను. వరికి గిట్టుబాటు ధర రావడం లేదు అన్నారు. చేపల చెరువుల సాగుబడికి కౌలు ఎకరాకు రూ.5వేల నుండి రూ.75వేల వరకు ఇస్తున్నామన్నారు. ఆ మాటలు విన్న తరువాత నాకు ఆవేశం వచ్చింది నాకున్న వంద ఎకరాల్లో చేపల చెరువులు త్రవ్వించాను. నాకు అక్కడ ఎకరాకు రూ.25వేల చొప్పున కౌలు వస్తోంది. అదే వరి పంటకు అయితే ఎకరాకు రూ.5వేల కన్నా మించదు. కాబట్టి వరి ధాన్యానికి క్వింటా ఒకటికి రూ.2500లు తగ్గకుండా ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలి. పట్టణ, పరిసర ప్రాంతాల్లోని వ్యవసాయదారులకు కూడా రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు ప్రొటెస్ట్ సార్.. అంటూ గౌరవ సభాపతిని కోరుతున్నారు.)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) ః క్వశ్చన్ అవర్‌లో నో ప్రొటెస్ట్.

శ్రీ జోగి రమేశ్ (SRI JOGI RAMESH)ః అధ్యక్షా, రైతు భరోసా కేంద్రాలు, విజ్ఞాన కేంద్రాలు, విజ్ఞాన దేవాలయాలు అన్ని రాష్ట్రాలకు ఆదర్శం.

(ప్రతిపక్ష సభ్యులు ప్రొటెస్ట్ సార్, అంటూ గౌరవ సభాపతిని కోరసాగారు. పోడియం బల్లను చరిచారు. సారా మరణాలపై విచారణ వేయాలి, సారా మరణాలపై విచారణ వేయాలి అంటూ నినాదాలు చేశారు.)

ఒకానొక రోజుల్లో ఎరువుల కోసం..

(అంతరాయం)

రైతుల సమస్యలపై మాట్లాడుతున్నా కూడా ఇంత దుర్మార్గంగా .. అధ్యక్షా, వీరు మారరు. వీళ్ల నాయకుడు మారరు. గతంలో ఎరువులు, పురుగు మందుల కోసం పట్టణాలకు వెళ్లి వరుసలో నిల్చొని

రైతులు పోలీసులతో కొట్టించుకున్న పరిస్థితులను చూశాం. ఈ రోజున గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలున్నాయి. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే 10,778 రైతు భరోసా కేంద్రాలున్నాయి.

ఉ.9.50

(అప్పటికే పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు పోడియంను కొడుతూ కల్తీ సారా మరణాలపై జుడీషియల్ ఎంక్వైరీ వేయాలని, ప్రొటెస్ట్ చేస్తామన్నారు)

ఈ రోజు రైతు ఎక్కడికో వెళ్లాల్సిన పని లేదు, ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు ఆ గ్రామంలో, ఆ రైతు భరోసా కేంద్రంలోనే తీసుకునే విధంగా ఒక మంచి ఆలోచనతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు రైతు భరోసా కేంద్రాలను పెట్టారు. రైతును రాజుగా చేయాలన్న ఆలోచన డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారిది అయితే, రైతును రారాజు చేయాలన్న ఆలోచనతో జగన్మోహన్ రెడ్డిగారు రైతు భరోసా కేంద్రాలు నెలకొల్పారు. విజ్ఞాన కేంద్రాలుగా, దేవాలయాలుగా, రైతులు పండించిన పంటకు ఏ ఒక్క రూపాయి కూడా వాళ్లు వదులుకోకూడదు, వారికి సాధ్యమైనంత వరకూ మేలు చేయాలి, రైతు భరోసా కేంద్రాల్లో విత్తనం దగ్గర నుంచి, వాళ్లు అమ్ముకునే ప్రతి ఒక్క పంటకు ఇ–క్రాప్ బుకింగ్ ద్వారా వారికి మెరుగైన ధర ఇవ్వాలన్న ఆలోచనతో రైతు భరోసా కేంద్రాలు పెట్టిన పరిస్థితులను మనం చూశాము. ఈ రోజు మన రాష్ట్రంలో రైతన్నలు సంతోషంగా ఉన్న పరిస్థితులు మనం చూస్తున్నాము. బ్రహ్మాండంగా వర్షాలు పడుతున్నాయి, పంటలు బాగా పండుతున్నాయి, ధరలు కూడా రైతన్నకు అనుకూలంగా పెరుగుతున్న పరిస్థితులను మనం చూస్తున్నాము. ఈ రోజు ఏదైనా విపత్కర పరిస్థితులు వచ్చినట్లయితే వెంటనే బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ఇస్తున్నారు. ఏ సీజన్‌లో అయితే పంట నష్టం జరిగిందో, ఆ సీజన్‌లోనే పంట నష్టం ఇచ్చి రైతన్నను ఆదుకుంటున్నారు. రైతులకు ఏ కష్టమొచ్చినా నేను ఉన్నానని మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు రైతన్నలకు అండగా ఉంటున్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతన్నలకు బాసటగా, అండగా ఉంటానని చెప్పిన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డిగారి ప్రభుత్వం. రైతు భరోసా కేంద్రాలు ఇంకా కొన్ని నిర్మాణంలో ఉన్నాయి. తొందర్లోనే వాటి నిర్మాణాలు కూడా చేపట్టవలసిందిగా మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ధర్మశ్రీ గారు.

(సభ్యులు శ్రీ కరణం ధర్మశ్రీ అందుబాటులో లేరు)

(ప్రతిపక్ష సభ్యులు పోడియంను కొడుతూ కల్తీ సారా మరణాలపై జుడీషియల్ ఎంక్వైరీ వేయాలని, ప్రొటెస్ట్ చేస్తామన్నారు)

శ్రీ టి.జె.ఆర్. సుధాకర్ బాబు (SRI T.J.R. SUDHAKAR BABU) (సంతనూతలపాడు): ధన్యవాదాలు అధ్యక్షా. రైతు భరోసా కేంద్రాలు, వాటి ఆవశ్యకత, అవి ఎలా పనిచేస్తున్నాయన్న అంశాల మీద వ్యవసాయ శాఖామంత్రివర్యులు ఇచ్చిన సమాధానంతో చాలా సంతోషపడుతున్నాము. రైతు

భరోసా కేంద్రాల ఏర్పాటు, వాటి ఆవశ్యకత, ఎందుకు ఏర్పాటుచేయాల్సి వచ్చింది, గ్రామాల్లో ఉన్న వాస్తవ పరిస్థితులు ఏంటి, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటుచేయడం ద్వారా గ్రామాల్లో నివసించే సన్న, చిన్నకారు రైతులకు, పెద్ద రైతులకు, వందలాది ఎకరాల సాగుతోనే గ్రామాల్లో జీవనాన్ని కొనసాగిస్తున్న రైతులకు ఎంత మేలు జరిగిందన్న అంశాన్ని మీ ద్వారా ఈ సభకు, రాష్ట్ర ప్రజలకు చెప్పాలని ఆశ పడుతున్నాను. "వ్యవసాయం అంటేనే వైఎస్సార్ – వైఎస్సార్ అంటేనే వ్యవసాయం" అనే చరిత్రను మనం చూశాము. 2004 నుంచి 2009వరకు వైఎస్సార్ గారి సుపరిపాలనను స్మరించుకోకుండా వ్యవసాయ రంగం గురించి మనం మాట్లాడుకోలేము. 2004లో నారా చంద్రబాబునాయుడుగారు దిగిపోయే రోజుకు గ్రామాల్లో దుర్భిక్షమైన పరిస్థితులు ఉండేవి. పశుగ్రాసం ఉండేది కాదు, కనీసం నీళ్లు లేక పశువులు చనిపోయిన రోజుల్లో భయభ్రాంతులుగా ఉన్న ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో రాజశేఖరరెడ్డి గారు పరిపాలన మొదలుపెట్టిన తరవాత రైతు రాజు అయ్యాడు. రైతు కోసం ఉచిత విద్యుత్, జల యజ్ఞం లాంటి బృహత్తర కార్యక్రమాలు తెచ్చినా, రైతులకు రుణాలు మాఫీ చేసినా ఆ చరిత్ర కేవలం వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి పేరు మీదనే లిఖించబడి ఉందని మీద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను.

ఇకపోతే, వారి కుమారుడిగా, రాజశేఖరరెడ్డిగారి ఆశయ సాధనే తన జీవిత లక్ష్యంగా, ఆంధ్రప్రదేశ్ స్వరూప స్వభావాలను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారి పాలనలో రైతులకు జరుగుతున్న న్యాయం గురించి మనం ఒకసారి గుర్తు చేసుకుంటే, సుమారుగా 10,778 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేశారు. రైతులకు సంబంధించిన అన్ని రకాల సేవలు రైతు భరోసా కేంద్రాలలో అందజేస్తున్నారు. విత్తనం దగ్గర నుంచి పంట విక్రయించడం వరకు పూర్తిగా ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సహాయ సహకారాలు అందిస్తున్నది. ఇంతకుముందు ప్రభుత్వం చేయలేదా అంటే కచ్చితంగా నారా చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం చేయలేదనే చెప్పాలి. ఎందుకు చేయలేదని మనం అనుకుంటే, నారా చంద్రబాబునాయుడుగారికి వ్యవసాయరంగం మీద ఇష్టం, ఆసక్తి, దృష్టి లేదు. ఆయనకు కేవలం హైటెక్ హంగులు, హైటెక్ సిటీలు, ఆకాశహర్మ్యాలు, సింగపూర్, జపాన్ కావాలి. కానీ, రాజశేఖరరెడ్డిగారి కుమారుడు జగన్మోహన్ రెడ్డిగారికి మాత్రం నేల తల్లిని నమ్ముకున్న రైతు కుటుంబాలలో వెలుగు చూడాలని అనుకున్నారు కాబట్టే గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

గతంలో విత్తన శుద్ధి కేంద్రాలు ఉన్నాయంటే, ఎక్కడ ఉన్నాయో ఎవరికీ తెలిసేది కాదు. కానీ, ఈ రోజున 10,778 రైతు భరోసా కేంద్రాలలో పూర్తిగా, విత్తనం శుద్ధి చేసిన దగ్గర నుంచి, ఆ విత్తనాన్ని భూమిలో నాటబోయే ముందు రైతుకు గనుక అనుమానం వస్తే తన భూమిలో ఎలాంటి పంటలు పండించుకోవాలని ఒక సాంకేతికమైన ప్రశ్న వస్తే ఆ ప్రశ్నకు సమాధానం రైతు భరోసా కేంద్రంలో దొరకుతుంది. విత్తనాలు, నాణ్యమైన ఎరువులు సకాలంలో సరఫరా చేసిన చరిత్ర కూడా జగన్మోహన్ రెడ్డిగారికి మాత్రమే దక్కుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మార్చి 17వ తేదీ వరకు రూ.479.10కోట్లు విలువ చేసే ఎరువులను పంపిణీ చేయగలిగిన ప్రభుత్వం, జగన్మోహన్ రెడ్డిగారి ప్రభుత్వం. తద్వారా 10,38,337మంది రైతులకు న్యాయం జరిగింది. ఎరువుల కోసం క్యూలు కట్టిన చరిత్రను మనం చూశాము. ఎరువుల కోసం క్యూలలో రైతులు చెప్పులు పెట్టుకున్న చరిత్రను మనం చూశాం. ఎరువులకు సంబంధించి స్టాక్ లేదని మూత వేసిన చరిత్రను నారా చంద్రబాబునాయుడుగారి హయాంలో మనం చూశాము. కానీ ఈ రోజున పూర్తిగా న్యాయం జరుగుతున్న ఈ శుభ పరిణామంలో, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఎలా ఉంటాయో ఖరీఫ్ సీజన్ మొదట్లోనే ప్రకటించిన చరిత్ర కూడా మళ్లీ జగన్మోహన్ రెడ్డిగారికే దక్కుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. పండించిన పంటలకు రవాణా ఛార్జీలు ఎక్కువ కాకుండా, వాళ్లకు ఎత్తుడు కూలి, దించుడు కూలిని కూడా రైతు భరోసా కేంద్రాలలో ఏర్పాటుచేశారు. రాజశేఖరరెడ్డిగారి కుమారుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రైతులను, వ్యవసాయ రంగాన్ని ప్రేమించాడు. వ్యవసాయం బాగుంటేనే ఈ రాష్ట్రం బాగుంటుందని నమ్మారు. వ్యవసాయ ఆధారిత రాష్ట్రంగా ఈ రాష్ట్రానికి వెన్నెముక రైతన్నే అనే సూత్రాన్ని బాగా నమ్మారు కాబట్టే ఈ రోజు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పల్లెల్లో ఉండే రైతులు పూర్తిగా అక్షరాస్యత విషయంలో వెనుకబడినప్పటికీ, రైతు భరోసా కేంద్రాల్లో విజ్ఞాన కేంద్రాలను ఏర్పాటు చేయడం, శిక్షణా తరగతులు ఇవ్వడం, పండించిన పంటలకు పొరపాటున కాలం కలిసిరాక, ఏదైనా కరవు కాటకం వచ్చినా, అకస్మాత్తుగా వర్షాలు పడినా, ఆ పంట పండించుకోలేకపోతే సబ్సిడీలు ఇచ్చిన ప్రభుత్వం మన ప్రభుత్వమేనని ఈ సభ ద్వారా మీకు తెలియజేస్తున్నాను.

అలాగే, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఎలా ఇవ్వాలో, ఎంత రేటు ఇవ్వాలో సీజన్ మొదట్లోనే ప్రకటించిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిగారికి మాత్రమే ఉంది. ఈ రోజు ఆ గిట్టుబాటు ధరలే కాదు, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయడంలో కూడా చరిత్రను సృష్టించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా Primary Agricultural Credit Society (PACS) వ్యవసాయ రంగం మీద ఆధారపడుతున్న మెజారిటీ ప్రజలకు న్యాయం జరుగుతుందన్న విషయాన్ని మీద్వారా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ.10.00

(అప్పటికే, ప్రతిపక్ష సభ్యులు శ్రీ నిమ్మకాయల చినరాజప్ప, శ్రీ వేగుళ్ల జోగేశ్వరరావు, శ్రీ గొట్టిపాటి రవికుమార్, శ్రీ పి.జి.వి.ఆర్ నాయుడు (గణబాబు), శ్రీమతి ఆదిరెడ్డి భవానీ, మంగళసూత్రాలు ఉన్న పసుపు తాళ్ళను చేతిలో పట్టుకుని, నిలబడి, సారా మరణాలపై జుడీషియల్ ఎంక్వైరీ వెయ్యాలని నినాదాలు చేశారు.)

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): అధ్యక్షా, రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బికె) స్థాపన ఒక అద్భుతమైన ప్రయోగం, గొప్ప ప్రక్రియ గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి మానస పుత్రిక, రైతులకు విస్తృతమైన సేవలు అందిస్తున్నాయని సభ్యులందరూ కూడా చాలా

హర్షం వ్యక్తం చేశారు, వాళ్ళందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. విజన్ అంటే మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి ఆలోచనలాగా ఉండాలి. రాజనీతిజ్ఞుడు ఎప్పుడూ ఇవ్వాళ్టి గురించి మాత్రమే కాదు, రేపటి గురించి, రేపటి తరం గురించి ఆలోచిస్తాడు అంటారు. అదే విధంగా మన ముఖ్యమంత్రి గారు రాబోయే తరాల వ్యవసాయ భవిష్యత్తు కోసం ఆలోచించి ఇలాంటి కార్యక్రమాలను, మౌలిక వసతులను చేపట్టారు. ఆర్‌బికెల్లో బాంకింగ్ సేవలను కూడా తీసుకువచ్చాము. 9,277 మంది బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించాం, వీరు ఆర్‌బికెల్లోనే సేవలు అందిస్తారు. దీనితోపాటు గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు త్వరలోనే సహకార వ్యవస్థలను కూడా ఆర్‌బికెలకు మాపింగ్ చేసి, ఎవరైనా రైతులు రుణాల కోసం వచ్చినప్పుడు, ఇటు సహకార రుణాలనే కాకుండా, కమర్షియల్ బాంకులలో వ్యవసాయ రుణాలను కూడా ఆర్‌బికెలతో టై అప్ చేసే కార్యక్రమం చేస్తున్నాము. దాని వల్ల బ్యాంకుల చుట్టూ రైతులు తిరగాల్సిన, అక్కడ పడిగాపులు పడాల్సిన అవసరం ఉండదు. ఒకసారి రైతు నాకు రుణం కావాలని ఆర్‌బికెకు వెళ్తే, ఆ ప్రక్రియ మొత్తం వారే సహాయం చేసే వ్యవస్థని ఏర్పాటు చేస్తున్నాము. అక్కడ దశల వారీగా ఏటిఎమ్‌లను కూడా తీసుకురాబోతున్నాము. అంటే, ఒక రైతు తన అవసరం కోసం, ఊరి నుండి అడుగు బయటకు వెయ్యాల్సిన అవసరం లేకుండా, తన పంటల కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా, పథకాలను పొందడం కోసం ఎవరి దగ్గరకో వెళ్ళి చేతులు కట్టుకుని నిలబడాల్సిన అవసరం లేకుండా ఈ వ్యవస్థను రూపొందిస్తున్నామని తెలియచేస్తున్నాను. చాలా ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఇప్పటికే కొన్ని ఆర్‌బికె కేంద్రాలకు ఐఎస్ఓ సర్టిఫికేషన్ వచ్చింది, దాదాపు అన్ని ఆర్‌బికె కేంద్రాలకు ఐఎస్ఓ సర్టిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. అన్ని రకాల ప్రమాణాలు పాటిస్తున్నాము. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని కేంద్రాలకు సర్టిఫికేషన్ తీసుకువస్తాము.

ప్రశ్న నెం.1554కి కూడా సమాధానం చెప్తున్నాను అధ్యక్షా.

ఆర్‌బికెల ద్వారా వ్యవసాయోత్పత్తుల సేకరణ

ప్రశ్న నెం.1554 (96)

సర్వశ్రీ జోగి రమేష్, జి. శ్రీనివాస్ నాయుడు,మేరుగు నాగార్జున, పోచిమరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, కరణం ధర్మశ్రీ – ఎమ్మెల్యేలు

అ) రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా సేకరిస్తున్న పంటలకు సంబంధించిన వివరాలు ఏమిటి;

ఆ) ఆర్‌బికెల ద్వారా పంట నమోదు ప్రక్రియను చేపట్టడమవుతున్నదా;

ఇ) రైతులకు నష్టపరిహారం అందించడంలో రైతు భరోసా కేంద్రాల పాత్ర ఏమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ మరియు సహకార, మార్కెటింగ్ అండ్ ఫుడ్ [ప్రాసెసింగ్ శాఖ మం[తి ([శ్రీ కురసాల కన్నబాబు) గారి సమాధానం :

అ) వరి జొన్న, సజ్జ మొక్కజొన్న, రాగులు, కందులు, శెనగలు, మినుములు, పెసలు, వేరుశెనగ, పొద్దుతిరుగుడు, కుసుమ, సోయాబీన్, నువ్వులు, పత్తి వంటి అన్ని పంటలకి మార్కెట్ ధర ఎంఎస్‌పి పెందే ఇతర పంటలను ఆర్‌బికె స్థాయిలో సేకరించడమవుతుంది. కొన్ని రకాలైన మిలెట్స్‌ని కూడా ఇక్కడ సేకరించడానికి ఏర్పాట్లు చేస్తున్నాము.

ఆ) అవునండీ, చేపడుతున్నాము

ఇ) i. సంబంధిత విఏఏలు / విహెచ్ఏలు / విఎస్ఏల ద్వారా రైతు భరోసా కేం[దాల వద్ద ఇ–[కాప్ బుకింగ్‌ను నిర్వహించడమవుతున్నది.

ii. ఆర్‌బికెల వద్ద వివిధ పథకాల లబ్ధిదారుల జాబితాను [ప్రదర్శించడం ద్వారా సామాజిక ఆడిటు

iii. ఇ–[కాప్ బుకింగ్ అనేది ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడానికి మరియు ఆధార్ అనుసంధాన చెల్లింపు వ్యవస్థ (ఎఇపిఎస్) ద్వారా వైయస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం కోసం వాస్తవమైన ఏకైక వనరుగా (single source of data) ఉంది.

i. ఆర్‌బికెలు అన్ని రకాల పంటల సేకరణ కేం[దాలుగా ఉన్నాయి.

అధ్యక్షా, [ప్రస్తుతం మన [గామాల్లో 10,778 ఆర్‌బికెలు ఉన్నాయి. కొన్ని మునిసిపాలిటీలు, నగర పంచాయితీల పరిధిలో ఇంకా వ్యవసాయం విస్తృతంగా జరుగుతోంది, కనుక అక్కడ కూడా అర్బన్ ఆర్‌బికెలు కావాలని అడుగుతున్నారు. ఇప్పటికే కొన్ని ఆర్‌బికెలు ఇచ్చాము, మిగతావి కూడా ఇస్తాము. ఇంతకు ముందు మీకు వివరించినట్లుగా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందించడం దగ్గర నుంచి పంటల కొనుగోలు వరకు ఆర్‌బీకేలు చేపడతాయి. పంటల కొనుగోలు గురించి చెప్పాలంటే, ఈ [ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ, విత్తనం నుంచి వి[కయం దాకా రైతును చేయి పట్టి నడిపించాలనేది గౌరవ ముఖ్యమం[తి జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశం. కరోనా టైంలో కూడా రైతుని గాలికి వదిలెయ్యలేదు. నిజానికి పంట కొంటే ఎక్కడ అమ్మాలో కూడా తెలియని పరిస్థితుల్లో, ఏ పంట అయినా నేను అమ్ముకోలేక పోతున్నాను అంటే [ప్రభుత్వం కొనుగోలు చేసి [గామాలలో మహిళా సంఘాల ద్వారా పంపిణీ చేయించిన కార్య[కమం మీరు చూశారు. అంటే, ఆ స్థాయిలో కొనుగోళ్ళు చేసాము. భారతదేశంలో మొట్టమొదటి సారిగా [గామ స్థాయిలో [ప్రకటించి, కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆం[ధ[పదేశ్ అని తెలియచేస్తున్నాను. ఏ రాష్ట్రం కూడా [గామ స్థాయిలో అధీకృతంగా కొనుగోళ్ళు చేయడం లేదు. మనమే, ఫీల్డ్ లెవెల్‌కి వెళ్ళి ఫార్మ్ గేట్ దగ్గర కొనుగోలు చేస్తున్నామని తెలియచేస్తున్నాను. 2020–21 నుంచి ఇప్పటివరకు రాష్ట్ర [ప్రభుత్వం రూ.2,448.64 కోట్లతో 8.37 లక్షల మెట్రిక్ టన్నుల వివిధ వ్యవసాయోత్పత్తులు, వరి, సజ్జ, మొక్కజొన్న, జొన్న, రాగి, కొ[ర, పెసలు, కందులు, సెనగలు, వేరుశెనగ, పత్తి, పసుపు, ఉల్లి పంటలను కొనుగోలు చేయడం

జరిగింది. 2020–21 నుంచి రాష్ట్ర ప్రభుత్వం రూ.23 వేల 5 కోట్లతో 121.34 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఆర్‌బికె కేంద్రాలకి కొనుగోలు చేసిన విషయం తెలియజేస్తున్నాను. అధ్యక్షా ఏ పంట అయినా సరే, చివరకు పొగాకును కూడా వదిలిపెట్టలేదు. గత సంవత్సరం పొగాకు రైతులు ధర పడిపోవడం వల్ల నష్టపోతున్న పరిస్థితి ఉన్నప్పుడు, తక్షణమే వారిని ఆదుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశిస్తే, first time in the history, ఆయన ఆదేశించిన 48 గంటల్లోపు, మార్క్‌ఫెడ్ రంగంలోకి దిగి, పొగాకును వేలంపాట ద్వారా కొనుగోలు చేసిన విషయాన్ని కూడా గుర్తుచేస్తున్నాను. రైతు నష్టపోకూడదు, మార్కెట్ ఇంటర్వెన్షన్ సకాలంలో జరగాలనేది మన ముఖ్యమంత్రి గారి సంకల్పం. మార్కెట్ ఇంటర్వెన్షన్ కోసం రూ.3 వేల కోట్లతో ఒక నిధిని కూడా ఏర్పాటు చేయడం, ఆ నిధి ద్వారా ఎప్పటికప్పుడు ప్రభుత్వ అనుమతి అవసరం లేకుండా, కొనుగోలు చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం. గత ప్రభుత్వాలు ఏదైనా కొనుగోలు చేయాలంటే ఫైలు పెట్టి, అది ఫైనాన్స్ వరకు వెళ్ళి, ఆమోదం పొంది, తిరిగి వచ్చిన తరువాత కొనుగోళ్ళు చేసే పరిస్థితి ఉండేది. ఈ లోపు చాలా సమయం గడిచిపోయేది, రైతులు నష్టపోయేవారు. ఇవాళ అలా కాదు, సిఎమ్ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించి, కొనుగోళ్ళ ప్రక్రియ చేస్తున్నామని మీ దృష్టికి తీసుకువస్తున్నాము. ధన్యవాదాలు అధ్యక్షా.

(వ్యవసాయ శాఖ మంత్రి గారు సమాధానం చెపుతున్న సమయంలోనే, స్పీకర్ పోడియం వద్ద నిలబడి ఉన్న ఐదుగురు ప్రతిపక్ష సభ్యులు, మేము ఎంత అడిగినా, మాకు మాట్లాడటానికి మీరు అవకాశం ఇవ్వడం లేదు, దీనికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము అన్నారు – ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్రశ్న నెం.1637

వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పెండింగు బిల్లులు

ప్రశ్న నెం.1637(97)

సర్వశ్రీ డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, అశోక్ బెందాళం, అనగాని సత్య ప్రసాద్, ఏలూరి సాంబశివరావు – ఎమ్మెల్యేలు

గౌరవనీయులైన ఉప–ముఖ్యమంత్రి (ఆరోగ్య వైద్య మరియు కుటుంబ సంక్షేమ) శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియచేస్తారా;

అ) రాష్ట్రంలో వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా పెండింగ్ బకాయిలను చెల్లించకపోవడంతో నెట్‌వర్క్ ఆసుపత్రులు నెట్‌వర్క్‌ను వదిలివేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఆ) ఆసుపత్రి వారీగా బకాయిల వివరాలేమిటి;

ఇ) బకాయిలను చెల్లించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి – వైద్యం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ – శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) గారి సమాధానం :

అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

ఉ.10.10

శ్రీ మల్లాది విష్ణు (SRI MALLADI VISHNU)(విజయవాడ సెంట్రల్): ప్రతి పేదవాడు ఆరోగ్య చికిత్సకు ఎటువంటి ఇబ్బంది పడకూడదని, డా. వైఎస్ రాజశేఖర రెడ్డి గారు ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ పథకం, భారతదేశంలో అన్ని రాష్ట్రాలకూ ఆదర్శంగా నిలిచిందని చెప్పవచ్చు. ప్రతి పేదవాడికీ కార్పొరేట్ వైద్యం అందించాలనే దృఢ సంకల్పంతో మన ముఖ్యమంత్రి, ప్రియతమ నాయకులు, జగన్మోహన్ రెడ్డిగారు మరిన్ని వ్యాధుల చికిత్సను ఆరోగ్యశ్రీ పథకం పరిధిలోకి తీసుకువచ్చారు. పేద ప్రజలు తీవ్రమైన వ్యాధుల బారిన పడినప్పుడు, వారు పడుతున్న ఆందోళనను పరిగణనలోకి తీసుకుని, వారికి అవసరమైన చికిత్సను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తోంది. చంద్రబాబు నాయుడు గారి పాలనలో పేర్లు మార్చి ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడం చూశాం. ఆంధ్ర రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా వైద్య రంగాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకువెళుతున్నారు. ఈ సందర్భంగా రెండు విషయాలను మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తాను. కరోనా సమయంలో, విజయవాడ నగరంలో ఒకటి రెండు ఆసుపత్రుల వారు ఆరోగ్యశ్రీ బోర్డు పెట్టుకుని, లక్షలు, లక్షలు వసూలు చేశారు. దీనిపై విజిలెన్స్ విచారణకు కూడా ఆదేశించడం జరిగింది. ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

ఎందుకంటే, కరోనా సమయంలో ప్రజల భయాన్ని, ఆందోళనను గమనించి, ఒక్కొక్క రోగి దగ్గర 10 లక్షలు, 15 లక్షలు, 20 లక్షల రూపాయలు కూడా వసూలు చేసిన సందర్భాలు ఉన్నాయి. కొన్ని ఆసుపత్రులు అవసరమైనప్పుడు ఆరోగ్యశ్రీలోకి వస్తున్నాయి, అవసరం లేనప్పుడు ఆరోగ్యశ్రీ నుంచి బయటకు వెళ్తున్నాయి. ఇట్లా వాటి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. కరోనా సమయంలో ఎవరైతే ఆరోగ్యశ్రీ బోర్డు పెట్టుకుని కూడా, పేద ప్రజలకు వైద్యం అందించలేదో వాళ్ళ మీద ఇప్పటికే విచారణ జరుగుతోంది, దీన్ని సీరియస్‌గా తీసుకోవాలని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

అలాగే ఆరోగ్యశ్రీ జాబితాలో చేర్చబడిన కొన్ని ఆసుపత్రుల్లోని సిబ్బంది, పేద ప్రజలు వెళ్ళినప్పుడు, ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స లేటవుతుందని చెబుతున్నారు. అందుకే, పేద ప్రజలకి ఎక్కడా ఇబ్బంది కలగకుండా, 15 రోజులకు లేక నెలకు ఒకసారైనా ఆరోగ్యశ్రీ పథకం నెట్‌వర్క్ ఆఫీసు నుంచి ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ అమలు పరుస్తున్న తీరును పర్యవేక్షిస్తే, ప్రభుత్వం ఉద్దేశించిన ఈ పథకం క్రింది స్థాయి వరకు అందుతుందని గౌరవ డెప్యూటీ ముఖ్యమంత్రిగారికి తెలియచేస్తున్నాను.

శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) (SRI ALLA KALI KRISHNA SRINIVAS)(ALLA NANI): అధ్యక్షా, కరోనా సమయంలో కొన్ని హాస్పిటల్స్ అధిక ఫీజును వసూలు చేశాయి, వాటి మీద చర్యలు తీసుకోమని గౌరవ సభ్యులు చెప్పారు. ఆ సమయంలో, రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి సంఘటనలు జరిగిన మాట వాస్తవం. అలాగే, ప్రభుత్వం వాటిపై చాలా కఠినమైన చర్యలు తీసుకోవడం జరిగింది. కొన్ని విచారణ దశలోఉన్నాయి. కేవలం కరోనా మాత్రమే కాదు,ఆరోగ్యశ్రీకి సంబంధించి ఇతర ట్రీట్‌మెంట్‌లకు సంబంధించి ఇబ్బందులు ఎదురవుతున్నాయని గౌరవ శాసనసభ్యులు చెబుతున్నారు. అటువంటి ఆసుపత్రులపై విచారణ పూర్తి చేసి, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా వాటిపై అవసరమగు కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి(SRI CHINTHALA RAMACHANDRA REDDY)(పీలేరు): అధ్యక్షా, తిరుపతిలో ఉన్న శ్రీ వేంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్) ఆసుపత్రికి చిత్తూరు జిల్లా నుంచే కాకుండా నెల్లూరు, కడప జిల్లాల నుంచి రోగులు అసంఖ్యాకంగా వస్తూ ఉంటారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న వారు, ప్రభుత్వం మంచి వైద్యం అందిస్తుందన్న ప్రగాఢ విశ్వాసంతో, నమ్మకంతో స్విమ్స్ ఆసుపత్రికి వస్తుంటారు. స్విమ్స్ ఆసుపత్రి చాలా ముఖ్యమైనది, ఇక్కడ ఉన్న రోగులకు పడకలు సరిపోవడం లేదు. కరోనా సమయంలోనూ, ఆ తరువాత కూడా మేము చూశాము. ఎమర్జెన్సీ వార్డులకు వెళ్ళినా, మా దగ్గర బెడ్స్ లేవు కాబట్టి మీరు ఎక్కడైనా బయట చూపించుకోండి అని చెప్పినప్పుడు చాలా మంది రోగులు ప్రైవేటు వైద్యశాలలను ఆశ్రయించారు. కనుక స్విమ్స్ ఆసుపత్రిలో మరిన్ని పడకలు పెంచి, సౌకర్యాలు ఏర్పాటు చేస్తే, రోగులకు మరింత సహాయకారిగా ఉంటుందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఎందుకంటే తిరుపతిలో మెరుగైన వైద్యం అందని విషమ పరిస్థితుల్లో, చాలా మంది మద్రాసు అపోలో ఆసుపత్రికో, క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ ఆసుపత్రికో లేక బెంగుళూరుకో వెళుతున్నారు. కాబట్టి దయచేసి స్విమ్స్ ఆసుపత్రిలో మరిన్ని పడకలు పెంచాలి. అలాగే డయాలసిస్ రోగులు కూడా కడప నుంచి, మా ప్రాంతం నుంచి, నెల్లూరు నుంచి కూడా స్విమ్స్ ఆసుపత్రికి పోతున్నారు. చాలా సార్లు స్విమ్స్ ఆసుపత్రి డైరెక్టర్ గారికి కూడా మేము ఫోన్ చేస్తుంటాము, వాళ్ళు బెడ్స్ ఖాళీ ఉంటే ఇస్తాము, బెడ్స్ ఖాళీ లేనప్పుడు మేము ఏమీ చేయలేమనే నిస్సహాయస్థితిని వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి స్విమ్స్‌లో వైద్యం కోసం వచ్చిన రోగులను నిరాకరించకుండా, వాపసు పంపించకుండా, పడకలు పెంచి, వైద్యం అందించాలని తమ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY): అధ్యక్షా, ఈ అంశంపై మాట్లాడాలనే ఉద్దేశంతో తమరి అనుమతి కోరాను. ఒకటే జిల్లా వాసులైన గౌరవనీయులైన పెద్దలు చింతల రామచంద్రా రెడ్డి గారు ఏదైతే చెప్పారో, ఆ అంశాన్ని మీ దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతోనే చెప్తున్నాను. వెనుకబడిన ప్రాంతాలైన కడప, చిత్తూరు, కొత్తగా ఏర్పడిన జిల్లాలు, తిరుపతి నెల్లూరుకు చెందిన అందరూ కూడా కార్పొరేట్ తరహా వైద్యం దొరుకుతుందనే ఉద్దేశంతో స్విమ్స్ ఆసుపత్రికి

వెళతారు. ఏలూరులో ఉన్న ఆసుపత్రులకు వెళ్తున్నా కూడా కొన్ని చోట్ల ఆరోగ్యశ్రీ సౌకర్యం ఉండదు కాబట్టి అందరూ స్విమ్స్‌కే వెళుతుంటారు. మేము కూడా చాలా సమస్యలు ఎదుర్కొంటున్నాము. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నా, బెడ్స్ అందుబాటులో లేవని, బెడ్స్ ఇప్పించాలని రాత్రి సమయాల్లో కూడా కాల్ చేస్తుంటారు. కాబట్టి స్విమ్స్ ఆసుపత్రిలో బెడ్స్ ఎక్కువ చేసి, దాన్ని బలోపేతం చేయాలని మీ ద్వారా ఆరోగ్య శాఖా మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే తిరుపతిలో ఉన్న బర్డ్స్ ఆసుపత్రి, మిగతా ఆసుపత్రులలో కూడా బెడ్స్, సౌకర్యాలు పెంచి బలోపేతం చేయమని కోరుతున్నాను. ఆసుపత్రులకు వెళ్ళేవారిలో ఎక్కువ మంది పేదవారు, యాక్సిడెంట్స్ లాంటి అత్యవసర పరిస్థితుల్లో వెళుతుంటారు, అలాగే కడప రిమ్స్ ఆసుపత్రి నుంచి కూడా సీరియస్ కేసులు స్విమ్స్‌కి డాక్టర్స్ రిఫర్ చేస్తూ ఉంటారు. కాబట్టి, స్విమ్స్‌లో పడకల సంఖ్య పెంచి, అన్ని సౌకర్యాలు కల్పించాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): సింగిల్ సప్లిమెంటరీ, డాక్టరు గారు చెప్పండి. ఇదే ఆఖరిది.

డా. మోపురుగుండు తిప్పేస్వామి (DR. MOPURUGUNDUTHIPPESWAMY)(మడకశిర): అధ్యక్షా, ఈ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీకి సంబంధించిన బిల్లులు సరిగ్గా చెల్లించడం లేదు, దాని వల్ల నెట్‌వర్క్ హాస్పిటల్స్ విత్‌డ్రా అయిపోతున్నాయని ఆరోగ్యశ్రీ బాగా కుంటుపడుతోందని టీడీపీ సభ్యుల యొక్క ప్రశ్న. కానీ తెలుగుదేశం పార్టీకి, వాళ్ళ నాయకుడికి ఆరోగ్యశ్రీ గురించి మాట్లాడే హక్కే లేదు. డా.రాజశేఖర్ రెడ్డి గారు ప్రతి ఒక్క పేదవాడికి ఆరోగ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించారు. తరవాత అధికారంలోకి టీడీపీ వచ్చాక, నెట్‌వర్క్ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ ద్వారా ట్రీట్‌మెంట్ ఇచ్చిన రోగులు బిల్లులు పంపిస్తే, వాళ్ళకు డబ్బులు ఇవ్వకుండా, చివరికి నెట్‌వర్క్ ఆసుపత్రుల బిల్లులు శాంక్షన్ చేయడానికి కూడా లంచాలు అడిగేవారు. అటువంటి తెలుగుదేశం పార్టీ వాళ్ళు, ఈ రోజు నెట్‌వర్క్ ఆసుపత్రులకు ప్రభుత్వం డబ్బులు ఇవ్వకపోవడం వల్ల, అవి విత్‌డ్రా అయిపోతున్నాయి, ఆరోగ్యశ్రీ వ్యవస్థ నిర్వీర్యం అయిపోయిందని మాట్లాడుతున్నారు. జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత సుమారు 2,446 ప్రొసీజర్స్‌ని ఆరోగ్యశ్రీలో చేర్చి, ఆసుపత్రులను బలోపేతం చేసి, ఎప్పటికప్పుడు వెంటనే బిల్లులు చెల్లిస్తున్నారు. చివరికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆపరేషన్ చేసినా కూడా, వారికి కూడా డబ్బులు చెల్లించే ఏర్పాటు చేసి, ఆ డబ్బులతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా వ్యవస్థను తీర్చిదిద్దిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిది, ముఖ్యమంత్రి గారిది. ఆరోగ్యశ్రీని బలోపేతం చేయడం వల్ల 1 కోటి 40 లక్షల పైన కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి.

ఉ.10.20

అధ్యక్షా, మన గవర్నమెంట్ హాస్పిటల్‌లో 138 ప్రొసీజర్లు మాత్రమే కాకుండా ఈనాటికి 2,137 గవర్నమెంట్ హాస్పిటల్స్ లిస్ట్‌లో ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ వాళ్లు విత్‌డ్రా అయిపోతున్నాయని

అంటున్నారు. కానీ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి మూడింతలు ఎక్కువగా గవర్నమెంట్ హాస్పిటల్స్ ఉన్నాయి. అధ్యక్షా, చివరగా ఒక మాట. ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ చేయించుకుని ఇంటికి వెళ్లిన తరవాత పోస్ట్ ఆపరేట్ పీరియడ్‌లో పని చేసుకోలేరు ఇబ్బందని వారికి డబ్బులు ఇవ్వడానికి ముఖ్యమంత్రి గారు ఏర్పాటు చేశారంటే ఆరోగ్యశ్రీ పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో గమనించమని ప్రతిపక్షం వాళ్లని మీ ద్వారా కోరుతున్నాను. Cochlear implantation కూడా ఆరోగ్యశ్రీలో చేర్చి సుమారు రూ.6.50లక్షలు ఇస్తున్నామంటే ఆరోగ్యశ్రీ మీద ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ఎంత చిత్తశుద్ధి ఉంది. దీనిని ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నారు, ఎంత ఇంపార్టెన్స్ ఇస్తున్నారో పరిశీలించమని గౌరవ సభ్యులను కోరుకుంటూ, టీడీపీ వాళ్లను ప్రత్యేకంగా గమనించమని కోరుతున్నాను. దీనిని ప్రభుత్వం ఇంకా బలోపేతం చేస్తుందని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. ధన్యవాదాలు.

శ్రీమతి కె.వి. ఉషశ్రీచరణ్ (SMT. K.V. USHASRICHARAN)(కళ్యాణదుర్గం):Thank you sir, for giving me this opportunity. అధ్యక్షా, ఆరోగ్యశ్రీ ద్వారా జిల్లాలో ప్రతీ ఒక్కరికి అవకాశం కల్పిస్తున్నాం. ఆరోగ్యశ్రీలో చాలా బిల్లులు టెక్నికల్ ఇబ్బందుల వల్ల వెనక్కి వస్తున్నాయి. ఇలాంటి ఇబ్బందుల వల్ల చాలామంది అర్హత కలిగిన వాళ్లు కూడా అవకాశాలను కోల్పోతున్నారు. టెక్నికల్ ప్రాబ్లమ్స్‌ను పరిష్కరించగలిగితే కొవిడ్ సమయంలో ఆరోగ్యశ్రీకి వచ్చిన మెడికల్ బిల్లులు కవర్ అయితే చాలామందికి మంచి చేసిన వాళ్లమవుతామని తెలియజేస్తున్నాను. మన నియోజకవర్గంలో కూడా చాలా పెండింగ్ బిల్లులు ఉన్నాయి. వాటిని అతి త్వరలో క్లియర్ చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ కాపు రామచంద్రారెడ్డి(SRI KAPU RAMACHANDRA REDDY)(రాయదుర్గం): ఆరోగ్యశ్రీ చాలా ముఖ్యమైనది సార్. ఒకసారి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): టైం చూడండి. ఈ రోజు అప్రాప్రియేషన్ మీద ప్రజెంటేషన్ ఉంది. Most important assignment.

శ్రీ కాపు రామచంద్రారెడ్డి(SRI KAPU RAMACHANDRA REDDY): అర నిమిషం టైం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఓ.కె. క్వశ్చన్‌కు మాత్రమే పరిమితమవ్వండి. మీరే మినిస్టర్ స్టేట్‌మెంట్ ఇచ్చేస్తున్నారు. వాళ్లు రిప్లై ఇవ్వడానికి తడుముకుంటున్నారు.

శ్రీ కాపు రామచంద్రారెడ్డి(SRI KAPU RAMACHANDRA REDDY): అధ్యక్షా, చాలా సందర్భాలలో యాక్సిడెంట్ అయినపుడు మేము దగ్గరుండి 108 వాహనంలో ఎక్కించి పంపిస్తున్నాం. కానీ కొన్ని హాస్పిటల్స్‌లో ఉదాహరణకు అనంతపురంలో సవీరా హాస్పిటల్ ఆరోగ్యశ్రీ కింద కొన్ని యాక్సిడెంట్ కేసులు రావని చెబుతున్నారు. ఇక్కడ అన్నిటికీ ఆరోగ్యశ్రీ వస్తుందని చెబుతున్నాం. కానీ

యాక్సిడెంట్ అయినపుడు కొన్ని, కొన్ని ఆరోగ్యశ్రీ కింద రావు, మేము చూడమని హాస్పిటల్ వాళ్లు తిరస్కరిస్తున్నారు. కాబట్టి యాక్సిడెంట్ ఏది జరిగినా అదంతా ఆరోగ్యశ్రీ కింద కవర్ అయ్యేలా చూడమని కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని)(SRI ALLA KALI KRISHNA SRINIVAS)(ALLA NANI): అధ్యక్షా, తిరుపతిలో ఉన్న స్విమ్స్‌లో పడకల సంఖ్యను పెంచడం ద్వారా రాయలసీమ జిల్లాలు అన్నింటికీ కూడా ప్రధానంగా ఆరోగ్య సేవలు అందిస్తున్న స్విమ్స్ హాస్పిటల్‌ను మరింత బలోపేతం చెయ్యవలసిన అవసరం గురించి గౌరవ సభ్యులు ప్రస్తావించడం జరిగింది. ఆ కార్యక్రమంలో భాగంగా గత అసెంబ్లీ సమావేశాలలో ఒక ప్రత్యేకమైన బిల్లు ప్రవేశపెట్టడం ద్వారా స్విమ్స్‌కు సంబంధించిన సంస్థను మనం తిరుమల తిరుపతి దేవస్థానానికి అప్పగించడం జరిగింది. దానికి గల ప్రధాన కారణాలను చాలా వివరంగా గత సమావేశాలలో చెప్పడం జరిగింది. ప్రధానంగా స్విమ్స్‌కు సంబంధించిన నిర్వహణ, సిబ్బంది జీతాలకు సంబంధించి ఎక్కువ శాతం నిధులు మనకు తిరుమల తిరుపతి దేవస్థానం నుండి వస్తున్నాయి. అవన్నీ తిరుమల తిరుపతి దేవస్థానం నుండి వస్తున్నప్పుడు దానిని మరింత బలోపేతం చెయ్యాలంటే పూర్తి స్థాయిలో దానిని టీటీడీ ఆధ్వర్యంలోకి తీసుకువస్తే సభ్యులు ఆశించినట్లుగా మరిన్ని ఆరోగ్య సేవలు ఆ పరిసర ప్రాంతాల్లోని జిల్లాల ప్రజలందరికీ అందించడానికి వీలవుతుందనే ఉద్దేశంతో స్విమ్స్‌ను తిరుమల తిరుపతి దేవస్థానంకు అప్పగించడం జరిగింది.

అదే విధంగా మరొక గౌరవసభ్యులు యాక్సిడెంట్ కేసుల గురించి ప్రస్తావించారు. అవి మా దృష్టికి రాలేదు. ఏదైనా స్పెసిఫిక్ హాస్పిటల్ కానీ, కేసు కానీ ఏదైనా ఉంటే గౌరవ శాసనసభ్యులు మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా ఆ హాస్పిటల్ మీద చర్యలు తీసుకుంటాం. అదే విధంగా పేషంట్‌కు ఏదైనా ఇబ్బంది కలిగితే ఆ ఇబ్బందిని తొలగించడానికి ప్రత్యేకంగా చొరవ తీసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Question No.1597, Minister for Municipal Administration.

<u>అన్న క్యాంటిన్లు</u>

ప్రశ్న నం.1597(95)

సర్వశ్రీ రామకృష్ణ బాబు వెలగపూడి, పి.జి.వి.ఆర్.నాయుడు – ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా?

(అ) పేదలకు రూ.5లకే నాణ్యమైన భోజనం అందించాలని గత ప్రభుత్వం ప్రారంభించిన అన్న క్యాంటిన్లను మూసివేయడానికి గల కారణాలేమిటి?

(ఆ) అన్న క్యాంటిన్లను తిరిగి తెరవడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా?

గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రి (శ్రీ బొత్స సత్యనారాయణ)గారి సమాధానంః

అ) నిర్వహణ ప్రదేశాలు మరియు మార్గదర్శకాలు పరిశీలనలో ఉన్నాయి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

MR SPEAKER: Question No.1632, Minister for Municipal Administration.

రాజధాని ప్రాంతంలో నివాస గృహాలు

ప్రశ్న నం.1632(99)

సర్వశ్రీ పయ్యావుల కేశవ్, అనగాని సత్య ప్రసాద్, అశోక్ బెందాళం, డా.నిమ్మల రామానాయుడు – ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా?

అ) రాజధాని అమరావతిలో గౌరవనీయులైన మంత్రులు, గౌరవనీయులైన న్యాయమూర్తులు, గౌరవనీయులైన శాసనసభ్యులు మరియు ఉద్యోగుల కోసం క్వార్టర్ల నిర్మాణానికి చేసిన ఖర్చుల వివరాలేమిటి?

ఆ) అంపూర్తిగా ఉన్న భవనాల నిర్మాణాన్ని పూర్తి చేయటానికి అవసరమైన మొత్తం వివరాలు మరియు వాటిని ఏ సమయానికి పూర్తి చేసి వారికి వసతి కల్పిస్తారు?

గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రి (శ్రీ బొత్స సత్యనారాయణ)గారి సమాధానంః

(అ) ఇప్పటివరకు రూ.1248 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమైనది.

(ఆ) నిర్మాణాలను పూర్తి చేయటానికి రూ.2175కోట్ల మొత్తం అవసరమవుతుంది. నిధుల లభ్యతను బట్టి వాటిని పూర్తి చేసి అందజేయడమవుతుంది.

MR SPEAKER: Question No.1556, Minister for Agricluture.

వ్యవసాయ ధరలు, పంట సేకరణల నిరంతర పర్యవేక్షణ(సిఎం–ఎపిపి)

ప్రశ్న నం.1556(100)

సర్వశ్రీ జి. శ్రీనివాస్ నాయుడు, కరణం ధర్మశ్రీ, పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్, జోగి రమేష్, మేరుగు నాగార్జున – ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా?

(అ) సిఎంఎపిపి (వ్యవసాయ ధరలు మరియు సేకరణ యొక్క నిరంతర పర్యవేక్షణ) ద్వారా వ్యవసాయ శాఖ పంట సరసమైన ధరను పర్యవేక్షించడమవుతుందా?

(ఆ) పంటకు సరసమైన ధరను పొందడంలో రైతులకు సహాయపడటానికి ప్రభుత్వం అనుసరించిన విధి విధానాలు ఏమిటి?

(ఇ) ఈ సిఎంఎపిపి ద్వారా లబ్ధి పొందిన రైతుల వివరాలేమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖా మంత్రి (శ్రీ కురసాల కన్నబాబు)గారి సమాధానంః

(అ) అవునండీ

(ఆ) ధరల సమాచార సేకరణః రైతు భరోసా కేంద్రాల వద్ద గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా వ్యవసాయ క్షేత్రాల వద్ద అనుదిన ధర సేకరణ ఒక వినూత్నమైన విశిష్ట ఆలోచన. వాస్తవికంగా ప్రతీ గ్రామంలో ఏవిధమైన పంటలు ఉన్నాయి. ఏ పంటకు ఏ ధర వస్తుందనేది అనుదిన ధరను ట్రాక్ చేయడానికి వీలు కల్పించి, నిర్ణయాలు తీసుకునే వారికి ప్రతిబింబిస్తుంది. ఈ యాప్ వచ్చిన తరవాత ప్రతీరోజు ఏ పంటకు ఏ ధర పలుకుతోందో అక్కడ నుంచి అగ్రికల్చర్ అసిస్టెంట్, సంబంధిత ఉద్యోగులు ఫీడ్ చేస్తారు.

ఏదేని పంట స్థానిక మార్కెటింగ్ ధర కనీస మద్దతు ధర కంటే తక్కువగా నివేదించబడితే అది రెడ్ మార్క్‌లో బ్లింక్ అవుతుంది. రియల్ టైంలో మార్కెటింగ్ అధికారులు చూసి ఎక్కడైనా కనీస మద్దతు ధర తగ్గినట్లైతే వెంటనే market intervention ఆదేశాలు ఇస్తారు. అక్కడ కొనుగోళ్లు చేపడతారు. పంట ధరను కనీస మద్దతు ధర కంటే తక్కువగా నివేదించినట్లైతే తక్షణమే జోక్యం చేసుకునే వ్యవస్థ. తక్షణమే చర్య తీసుకోవడానికి జాయింట్ కలెక్టర్లు (ఆర్‌బి & ఆర్) అందరికి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అనుదిన ధరల విశ్లేషణ నివేదికలను కూడా పంపడమవుతుంది.

(ఇ) త్వరిత జోక్య నిర్ణయం తీసుకునే ప్రక్రియ మార్కెట్‌ను వేగంగా స్థిరీకరించడానికి మరియు కనీస మద్దతు ధర సేకరణ కార్యకలాపాలను సకాలంలో ప్రారంభించడానికి సహాయపడింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సేకరణ యొక్క పంచసూత్రాన్ని సిఎంపిపితో చాలా సమర్థవంతంగా అమలుచేసింది. సేకరణ యొక్క పంచసూత్రాలు ఏమనగాః

1. కనీస మద్దతు ధరకి తమ ఉత్పత్తిని విక్రయించడానికి తమ గ్రామ లేదా రైతు భరోసా కేంద్ర (ఆర్‌బికే) పరిధి దాటి వెలుపలకి ఏ రైతు వెళ్లడు.

2.రైతుల నుండి మాత్రమే సేకరణను చేయడమవుతుంది, ప్రతీ అంశంలోను జాగ్రత్తలు తీసుకున్నాం. ఇంతకుముందు దళారులు రైతుల పేరిట అమ్మే పరిస్థితి ఉందనే ఉద్దేశంతో ఇప్పుడు ఈ–క్రాప్ అనుసంధానంతో బయోమెట్రిక్ ధృవీకరణ దీనిని ధృవీకరిస్తుంది.

3. కనీస మద్దతు ధర సేకరణలో చిన్న తరహా, సన్నకారు రైతులకు ప్రాధాన్యతను ఇవ్వడం అవుతుంది. రైతు పేరిట ప్రభుత్వానికి విక్రయించే దళారులకు చోటు లేకుండా పోతుందనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

4. సేకరణ కేంద్రం వద్ద నాణ్యత పరీక్షను నిర్వహించి, సగటు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండే సరకను మాత్రమే కొనుగోలు చేయడమవుతుంది.

5. 15రోజుల లోపే రైతుల బ్యాంక్ ఖాతాలకు నేరుగా చెల్లింపులు చేయడమవుతుంది. రైతులకు ఆధార్ అనుసంధానం చేసిన బ్యాంక్ ఖాతాలకు నేరుగా 15 రోజుల లోపు చెల్లింపులను చేయడమవుతుంది. వరి అయితే 21రోజల లోపు, మిగతావి 15రోజుల లోపు వేస్తున్నాం.

ఉ.10.30

అధ్యక్షా, పంట మార్కెటింగ్ ధర కనీస మద్దతు ధర కంటే తక్కువగా నివేదించినట్లైతే తక్షణమే జోక్యం చేసుకునే వ్యవస్థ ఇది.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ః హౌస్ డిజార్డర్‌లో ఉంది. While minister is replying to the Members, సభ ఆర్డర్‌లో ఉండాలి కదా? (అధికార పక్ష సభ్యులనుద్దేశించి)

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU)ః కనీస మద్దతు ధరకి విక్రయించుకోవడం కోసం రైతు గ్రామం దాటి బయటకు వెళ్లాల్సిన అవసరం లేని వ్యవస్థను క్రియేట్ చేశాం. ఇదే కాకుండా రైతుల నుంచి సేకరించడంలో ప్రతి అంశంలోనూ జాగ్రత్తలు తీసుకున్నాం. ఇంతకు ముందు దళారులు రైతుల పేరిట అమ్మే పరిస్థితి ఉందనే ఉద్దేశంతో ఇప్పుడు ఈ–క్రాప్‌కు అనుసంధానం చేయడంతోబాటు బయోమెట్రిక్ సిస్టమ్‌ను కూడా తీసుకుని వచ్చి ధృవీకరణ చేసే కార్యక్రమం చేస్తున్నాం. దీనివలన నేరుగా మనమిచ్చే కనీస మద్దతు ధర రైతుకే అందుతుంది తప్ప రైతు పేరిట విక్రయించే దళారులకు చోటు లేకుండా పోతుందన్న విషయాన్ని తెలియచేస్తున్నాను. వరి అయితే 21 రోజులు మిగతావి అయితే 15 రోజుల్లో బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేస్తున్నాం.

సీ ప్రశ్నకు సమాధానం

సి) 2020 ఖరీఫ్ నుండి సిఎం ఎపిపి ద్వారా కనీస మద్దతు ధర సేకరణ కార్య కలాపాలను ప్రారంభించడం జరిగింది.

2020–21 సంవత్సర కాలంలో, ఎపి మార్క్‌ఫెడ్ 1,19,379 మంది రైతులకు లబ్ధి చేకూర్చుతూ, రూ.1255.29 కోట్ల విలువైన 6,46,585 మెట్రిక్ టన్నుల పరిమాణాన్ని సేకరించాము.

2020–21లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మరియు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా 44,441 మంది రైతులకు ప్రయోజనం చేకూర్చుతూ రూ.1039 కోట్ల విలువైన 1,81,771 మెట్రిక్ టన్నుల పత్తిని సేకరించడం జరిగింది.

2021 ఖరీఫ్ కాలంలో, ఎపి మార్క్‌ఫెడ్ 3452 మంది రైతులకు లబ్ధి చేకూర్చుతూ రూ.24.46 కోట్ల విలువైన 8358 మెట్రిక్ టన్నుల పరిమాణాన్ని సేకరించడమయింది.

అధ్యక్షా, సిఎం యాప్ వచ్చిన తరువాత ప్రతి గ్రామంలో ఏ పంటకు ఏ ధర ఉందనేది ఆన్‌టైములో మనం తెలుసుకోవడం వలన ఎక్కడా ఆలస్యం కాకుండా వెంటనే మనం ఇంటర్వీన్ అవుతున్నాం. దీనితోబాటు మన రాష్ట్రంలో రూ.3000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి సంవత్సరం కేటాయిస్తున్నాం. అధ్యక్షా, కనీస మద్దతు ధర విషయంలో ఎంత జాగ్రత్తలు తీసుకుంటున్నామంటే కేంద్రం ప్రకటించిన పంటలు కాకుండా మన రాష్ట్రం కొన్ని ముఖ్యమైన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని మన ముఖ్యమంత్రి గారు నిర్ణయించారు. దాంట్లో మిరప, పసుపు, ఉల్లి, చిరు ధాన్యాలు, అరటి, బత్తాయి, వేరు శెనగ కూడా ఉన్నాయి. నిల్వ ఉంచలేని ఉత్పత్తులకు ఈవిధంగా ఎంఎస్‌పీ ఇవ్వడమనేది దేశంలో ఎక్కడా లేదనే విషయాన్ని మీదృష్టికి తీసుకు వస్తున్నాను. ఉల్లి, అరటి, బత్తాయి వీటిని ఎక్కువ కాలం నిల్వ ఉంచలేము. వాటిని సేకరించి విక్రయించే విషయంలో నష్టాలు వస్తాయి. అయినా భరించడానికి సిద్ధమై ఈ చర్యలు తీసుకుంటున్నాం. ఇంతకు ముందే చెప్పినట్లుగా ప్రతిరోజూ ఆ సమాచారాన్ని క్రోడీకరించడం, దానిని వెంటనే మార్కెట్‌తో అనుసంధానం చేయడమనేది ఒక షెడ్యూల్ ప్రకారం చేస్తూ, దీనికి ఒక ఇంటిగ్రేటెడ్ సిస్టమ్ కూడా తీసుకుని వచ్చి అమలు చేస్తున్నాం. నాణ్యత పర్యవేక్షణకు థర్డ్ పార్టీని ఏర్పాటు చేసి ఆడిట్ కూడా చేస్తున్నాం. జియో ఫెన్సింగ్ ద్వారా ఆర్‌బికె సరిహద్దు ప్రాంతంలో మాత్రమే లోడింగ్ రవాణా జరిగే విధానాన్ని తీసుకుని వచ్చాం. చెల్లింపు ఆమోదాల కోసం CDRK ద్వారా ఈ–సంతకాన్ని కూడా ఏర్పాటు చేశాం. ఈ విధంగా రైతులకి ప్రయోజనం కల్పించడం కోసం టెక్నాలజీని అనుసంధానం చేస్తున్నాం. ప్రతి డేటాని ఎప్పటికప్పుడు తెప్పించుకుంటున్నాం.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు ఎప్పుడూ ఒక విషయం చెబుతారు. నాడు–నేడు అనే ఒక విధానాన్ని ఆయన తీసుకు వచ్చారు. ఆరోజు ఏ విధానాలు

అమలయ్యేవి, ఈరోజు ఏవిధంగా దానిని ఇంప్రూవ్ చేశామని చెప్పడమే ఈ పోలిక. దాని ప్రకారం చూసినా ఇంతకు ముందు 100 AMC ల స్థాయిలో లేదా మండల స్థాయిలో మాత్రమే కొనుగోలు కేంద్రాలు ఉండేవి. కానీ ఇవాళ ప్రతి ఆర్‌బికె ఒక కొనుగోలు కేంద్రంగా ఉంది. గతంలో 100 కొనుగోలు కేంద్రాలు రాష్ట్ర వ్యాప్తంగా ఉంటే నేడు 10,778 ఆర్‌బికెలు కొనుగోలు కేంద్రాలుగా ఉన్నాయి. గతంలో ప్రతి సీజన్‌లోనూ కొనుగోలు కేంద్రాన్ని ప్రకటించడమనేది ఒక ప్రహసనంగా ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఎమ్ఎస్‌పీ ధరల మీద అసలు ప్రచారం కూడా గతంలో ఉండేది కాదు. ఈనాడు ఎంఎస్‌పీ ఏ ధరలు ఉన్నాయనేది ప్రతి ఆర్‌బికెలో పోస్టర్లు పెట్టి ప్రదర్శించాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. ఇంతకు ముందు రిజిస్ట్రేషన్ ప్రక్రియ లేదు. ఇప్పుడు ప్రతి రైతూ రిజిస్ట్రేషన్ చేసుకునే పరిస్థితి తీసుకు వచ్చాం. ఇంతకు ముందు ఇ–క్రాప్ ఇంటిగ్రేషన్ చేయలేదు. ఇప్పుడు ఇంటిగ్రేషన్ అనేది వ్యాపారాల నుంచి దుర్వినియోగం కాకుండా ఈ–మార్కెటింగ్ వ్యవస్థను కూడా ఇంటిగ్రేట్ చేశాం. బయోమెట్రిక్ ఇంతకు ముందు లేదు. ఇప్పుడు తెచ్చాం. ఇంతకు ముందు రైతు బ్యాంకు ఖాతాలకు యాన్యువల్ చెల్లింపులు జరిగేవి. ఇప్పుడు ఆన్‌లైన్‌లో ఆధార్ అనుసంధానంతో చేస్తున్నాం. ప్రభుత్వం నుంచి ఆమోదం పొందిన సేకరణ ప్రారంభించడానికి చాలా కాలం గతంలో పట్టేది. ఇప్పుడు సిఎం యాప్ ద్వారా ఒక్క గంట కూడా ఆలస్యం కాకుండానే రియాక్ట్ అవుతున్న సిస్టమ్ వచ్చింది. రైతులకి అవసరమైతే వారి ఫోన్లకే సమాచారం పంపించే వ్యవస్థను కూడా మనం అమలు చేస్తున్నాం. ఈ విధంగా ఎంఎస్‌పీని ఇవ్వడానికి వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థని సుస్థిరపరచడానికి గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో అన్ని చర్యలూ తీసుకున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకు వస్తున్నాను.

(ఈ సందర్భంలో శ్రీ కరణం ధర్మశ్రీ మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): గత రెండు ప్రశ్నలు మీకు సంబంధించినవే. కానీ మీరు సభలో లేరు. ప్రశ్నలు వేసి బయటకు వెళితే ఎలా? One has to feel that responsibility.

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI)(చోడవరం): ధన్యవాదాలు అధ్యక్ష. గత రెండు ప్రశ్నల సమయంలో సభలో లేనందుకు మన్నించాలి.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): సభ్యులు ప్రశ్నించిన తరువాతనే మంత్రి గారు సమాధానం ఇచ్చారు. మరలా మీరు అడుగుతున్నారు. సరే మీకు అవకాశం ఇస్తాను కాకపోతే మీరు కూడా సభలో ఏమి జరుగుతుందనే అబ్జర్వేషన్‌లో ఉండాలి.

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI): అధ్యక్షా, సిఎం యాప్ అనేది గతంలో ఎప్పుడూ లేదు. ఇప్పుడు సిఎం యాప్ ద్వారా మంచి అవగాహన రావడం వలన ఏదైతే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పంటల వరకు బాగానే ఉపయోగకరంగా ఉంటుంది. కమర్షియల్ క్రాప్స్ విషయంలో ఉల్లి, అరటి, మిరప లాంటి కొన్ని పంటలకే అవకాశం కల్పిస్తున్నారు. కానీ ఇది వరకు వర్షాలు బాగా విరివిగా ఉండేటప్పుడు మెరక భూములన్నింటిలో కమర్షియల్ క్రాప్స్‌కు అంత అవేర్‌నెస్ ఉండేది

కాదు. కానీ మన ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా కమర్షియల్ క్రాప్స్ బాగా పెరిగాయి. గతంలో కేవలం వరి, పత్తి, చెరకు పంటలకే పరిమితమయ్యే రైతాంగం ఉండేది. 10,778 ఆర్‌బికె సెంటర్లు ప్రభుత్వం పెట్టడం వలన రైతుల్లో అవేర్‌నెస్ పెరిగింది. అలాగే చిక్కుడు, దుంప లాంటి కొన్ని కమర్షియల్ క్రాప్స్‌కు మనం చైతన్యం తేవలసిన అవసరముంది. గిట్టుబాటు ధర కోసం వాటిని కూడా కలిపితే బాగుంటుందని మంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. అన్నింటికి మించి దేశంలో రైతు భరోసా కేంద్ర వ్యవస్థ ఎక్కడా లేదు. కేవలం మన రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి గారు దృఢ సంకల్పంతో ప్రవేశ పెట్టడం వలన రైతులకు చాలా మేలు జరుగుతోంది. విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం వైపు కమర్షియల్ క్రాప్స్ ఇప్పుడిప్పుడే ఆలోచన చేస్తున్నారు. అందుచేత ఎంఎస్‌పీ ధరను కొన్ని కమర్షియల్ క్రాప్స్‌కే పరిమితం చేశారు. ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని కమర్షియల్ క్రాప్స్ పెట్టేటప్పుడే ఎందుకంటే వ్యవసాయంలో పెట్టుబడి పెట్టడానికి ఐదెకరాలు, 10 ఎకరాల పొలం ఎవరికీ ఉండదు. అర ఎకరం, ఎకరా లేదా రెండెకరాలు ఉంటాయి. అది పర్టిక్యులర్‌గా పల్లపు భూములు కాకుండా గరువు భూముల్లో కమర్షియల్ క్రాప్స్ వలన కొంచెం గిట్టుబాటు ధర వస్తుంది కాబట్టి ఈ విషయంలో మిగిలిన పంటలను కూడా కలపాలని మంత్రి గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు సంబంధించి ధర ప్రకటించింది. మనం ఆర్‌బికె సెంటర్ల దగ్గరకు వెళుతున్నాం. కానీ రైస్‌మిల్లుల దగ్గరకు వెళ్లేటప్పుడు రూ.1400 ఖరీదు చేస్తే లేదూ ఇది నాణ్యంగా లేదని చెబుతున్నారు. మనం మంచి ధాన్యం పట్టుకెళ్లి ఆ రైస్ మిల్లుకు అమ్మేటప్పుడు వాడు ఏమి చేస్తున్నాడంటే ముందు మాకు శాంపుల్ పంపించింది వేరు ఇది వేరని అందులో రూ.100, రూ.200 కటింగ్ చేస్తున్నాడు.

ఉ.10.40

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI): ఎం.ఎస్.పి. ధర కమర్షియల్ క్రాప్స్ కొన్నింటికే ప్రభుత్వం పరిమితం చేసింది. అలాకాకుండా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని కమర్షియల్ క్రాప్స్‌కు పెట్టేటప్పుడు ముందు ఆలోచన చేయాలి. ఎందుకంటే వ్యవసాయ పెట్టుబడి పెట్టేందుకు కూడా పేద రైతులకు స్థోమత ఉండదు. ఐదు, పదెకరాలు చాలా మందికి ఉండదు. కేవలం అర ఎకరా, ఒక ఎకరం లోపు భూమి ఉండే నిరుపేద రైతులే ఎక్కువగా ఉంటారు. గరువు భూముల్లో ఎక్కువగా కమర్షియల్ క్రాప్స్ ఉంటాయి కాబట్టి కొంత గిట్టుబాటు ధర వస్తుంది. కానీ పల్లపు భూముల్లో ఆ పరిస్థితి ఉండదు. మిగిలిన పంటలను కూడా సీఎమ్ యాప్‌లో అదనంగా కలపాలని మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

రెండవ అంశం ఏమిటంటే, కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ధర ప్రకటించింది. మన రైతులు రైతు భరోసా కేంద్రాలకు వెళ్తున్నారు. కానీ ధాన్యం రైస్ మిల్లుల దగ్గరకు వెళ్లేటప్పుడు నాణ్యత లేదనే కారణంగా మంచి ధాన్యాన్ని మిల్లుకు తీసుకువెళ్లినప్పుడు రేటు సరైన విధంగా ఫిక్స్ చేయడం లేదు. శ్యాంపిల్ వేరు, తీసుకువచ్చినది వేరే ధాన్యం అనే పేరున మంచి రకమైన ధాన్యం తీసుకువెళ్లినప్పటికీ రైతుకు అనుకున్న ధర రావడంలేదు. వంద, రెండు వందల

రూపాయల చొప్పున నిర్ధారించిన రేటు కంటే తక్కువ రేటు ధాన్యానికి ఇస్తున్నారు. కాబట్టి నివారణ చర్యలపై గౌరవ మంత్రి గారు దృష్టి కేంద్రీకరించాలని మీద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ధర్మశ్రీ గారు, మీరు ప్రస్తావించిన అంశం సివిల్ సప్లైస్ మంత్రి గారికి సంబంధించినది.

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI): అధ్యక్షా, సీఎమ్ యాప్ ద్వారా రైతుకు ప్రయోజనం చేకూర్చే నిమిత్తం ఒక మాటగా ప్రస్తావించాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మంత్రి గారు సమాధానం చెబుతారు, మీరు కూర్చోండి.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): అధ్యక్షా, సభ్యులు ధర్మశ్రీ గారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతాను. ఇంతకు ముందు ధాన్యం కొనుగోళ్ల విషయంలో మిల్లర్లు, దళారుల వ్యవస్థపై ఆధారపడి వాళ్ల దయాదాక్షిణ్యాల మధ్య జరిగే పరిస్థితి నుంచి వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి సంకల్పం. ఆ ప్రకారమే ఇవాళ వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చాం.ఏ మిల్లరు మన ధాన్యం తీసుకువెళ్తారో కూడా తెలియని సిస్టమ్‌ను మనం తీసుకువచ్చాం. రైతు భరోసా కేంద్రానికి రైతు వెళ్లి నా దగ్గర ధాన్యం ఉంది అనే విషయాన్ని సీఎమ్ యాప్‌లో నమోదు చేసుకుంటే ఆ ధాన్యాన్ని పరీక్షించే నిమిత్తం క్షేత్రస్థాయికి వెళ్లి పరీక్ష చేసి, తేమ శాతం, నాణ్యత చూసి ఏ రోజు వారి దగ్గరకు ధాన్యాన్ని తీసుకువెళ్లే నిమిత్తం వెహికల్ వస్తుందనే విషయమై నిర్ధారించి, సమయం చెప్పే షెడ్యూలు ఇస్తారు. ఆ ప్రకారంగా మిల్లరుకు ధాన్యాన్ని పంపిస్తారు. వ్యవస్థలో మార్పులు తీసుకురావడమనేది చాలా కష్టమైన పని. దాని కోసం గత సంవత్సర కాలం నుంచి గౌరవ ముఖ్యమంత్రి గారు అధికారులతో చాలా సమావేశాలు, సమీక్షలు నిర్వహించారు. గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా విలువైన సలహాలు, సూచనలు చెబితే దాని ప్రకారం ఒక విధానాన్ని తీసుకువచ్చాం. తప్పకుండా విధానం మరింత స్థిరపడుతుంది. మరింత పటిష్టంగా విధానం అమలు అవుతుంది. ఇంతకు ముందుకన్నా హమాలీ చార్జీలను కూడా నేరుగా రైతులకిచ్చే కార్యక్రమాన్ని తీసుకువచ్చాం.

అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా కమర్షియల్ క్రాప్స్‌ను ఇ–క్రాప్స్ క్రిందకు తీసుకురావాలని కోరారు. ఇప్పటికే అన్ని పంటలను ఇ–క్రాప్ పరిధిలోకి తీసుకువచ్చాం. ఇంకా ఏమైనా కొన్ని పంటలుంటే వాటిపై కూడా చర్చించి ఇ–క్రాప్‌లో చేరుస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Question No.1492. Minister for Industries......

రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి

ప్రశ్న నెంబర్: 1492 (98)

సర్వశ్రీ మద్దిశెట్టి వేణుగోపాల్, అబ్బయ్య చౌదరి కొటారి, కడుబండి శ్రీనివాసరావు, కోనేటి ఆదిమూలం, దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి.

గౌరవనీయులైన పరి(శమలు, వాణిజ్య శాఖ మం(తి గారు దయచేసి ఈ(కింది సమాచారాన్ని తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి కోసం (ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి;

ఆ) (ప్రతిపాదిత నైపుణ్యాభివృద్ధి కళాశాలలు, విశ్వవిద్యాలయ నిర్మాణ పనుల (ప్రస్తుత దశ ఏమిటి?

గౌరవ పరి(శమలు, వాణిజ్య శాఖ మం(తి ((శ్రీ బుగ్గన రాజేం(దనాథ్) గారి సమాధానం:

అ) రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి కోసం (ప్రభుత్వం ఈ (కింది చర్యలను తీసుకుంది.

1) విద్యా వ్యవస్థతో తగువిధంగా అనుగుణంగా ఉన్న స్థానిక అవకాశాలు, పారి(శామిక అవసరాలకు సరిపోయే విభిన్న నైపుణ్య కార్య(క్రమాలు అమలుచేయడం.

2) రంగాల నిపుణులు, విద్యా సంస్థలు, పేరుగాంచిన శిక్షణ భాగస్వాములు, పరి(శమలను నియోగించడం ద్వారా పరి(శమలకు సన్నద్ధం చేయడానికి (ఎస్.సి, ఎస్.టి., పిఎంకెవివై, ఇఎస్-డిఎం మున్నగు) యువతకు నైపుణ్యాలను, నైపుణ్యాల స్థాయిని పెంచడం.

3) క్లస్టర్ ఆధారిత విధానానిన అనుసరించడం - పరి(శమ అనుకూల నైపుణ్య శిక్షణ కార్య(క్రమాలు పరి(శమలు అవసరాల (ప్రకారం అనుకూల నైపుణ్య శిక్షణలను అందించడం.

4) ఎంఎస్‌సిల తోడ్పాటుతో దాదాపు 25 అత్యాధునిక ల్యాబరేటరీల స్థాపన, (ప్రజలకు సాఫ్ట్ స్కిల్స్, డిజిటల్ అక్షరాస్యత శిక్షణలను అందించడం.

5) అత్యాధునిక నైపుణ్య కోర్సులను అందించడానికి పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయిలో నైపుణ్య కళాశాలలను ఏర్పాటు చేయడమవుతున్నది.

6) పేద (గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలను అందించి, దీన్ దయాల్ ఉపాధ్యాయ (గ్రామీణ్ కౌశల్య యోజన (డిడియుజికెవై) (కింద సంఘటిత రంగాలలో ఉపాధి అవకాశాలను సమకూర్చడం.

7) పాఠశాల (డ్రాప్‌అవుట్స్, 8వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు, సాంకేతిక, సాంకేతికేతర కోర్సులకు చెందిన విద్యార్థులకు స్కిల్ హబ్స్ వంటి నూతన కార్య(క్రమాలు రూపొందించడమవుతుంది.

8) తిరుపతి వద్ద స్కిల్స్ యూనివర్శిటీ ఏర్పాటును (ప్రతిపాదించడమయింది.

ఆ) నైపుణ్య కళాశాల నిర్వహణ పనుల టెండర్ (ప్రక్రియ పురోగతిలో ఉంది. స్కిల్స్ యూనివర్శిటీ ఏర్పాటు కోసం భూమిని గుర్తించి, పరిపాలక మంజూరును ఇవ్వడమవుతున్నది.

శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి (SRI KOTHARI ABBAYYA CHOWDARY)(దెందులూరు): థ్యాంక్యూ అధ్యక్ష. గౌరవ మంత్రి గారు ప్రశ్నకు సంబంధించి చాలా వివరంగా సమాధానం చెప్పారు. చాలా ఇంపార్టెంట్ అంశం. ఎందుకంటే రాష్ట్రానికి సంబంధించిన యువతకు దిశానిర్దేశం చేస్తూ ఏ విధంగా వాళ్లు ఉద్యోగాలు సంపాదించాలి, ఏ విధంగా వాళ్లు జీవితంలో నిలదొక్కుకోవాలనే విషయమై ఈరోజు ప్రత్యేకంగా ఈ ప్రశ్న సభ ముందుకు రావడం సంతోషాన్ని కల్గించింది.

అధ్యక్షా, నాయకులు రెండు రకాలుగా ఉంటారు. ఒకరేమో స్వార్థం కోసం మాత్రమే పనిచేస్తుంటారు, మరొకరు రేపటి తరం కోసం పనిచేస్తుంటారు. నెక్స్ట్ జనరేషన్ ఏ విధంగా ఉండాలి, రేపటి తరం వాళ్లను ఏ విధంగా చూడాలి, ఏ విధంగా వాళ్లకు మంచి జీవితాన్ని అందించాలి, ఈ రాష్ట్రంలో చదువుకున్న ప్రతి యువకుడికి కూడా మంచి జీవితాన్ని ప్రసాదించడానికి ఏ విధంగా ప్రభుత్వం సహాయపడగలగాలి అనేదానిపైన ప్రశ్నను సభ ముందు ఉంచాం.

అధ్యక్షా, ఇందాక గౌరవ మంత్రివర్యులు చెబుతూ రాష్ట్రంలో అనేక పరిశ్రమలు ఉన్నాయి. చాలా మంది చదువుకున్న విద్యార్థులు మన రాష్ట్రంలో ఉన్నారు. రెండూ మ్యాప్ చేయాలి. ఇండస్ట్రీస్ స్కిల్ గ్యాప్‌ను ఐడెంటిఫై చేసి, స్కిల్ గ్యాప్‌కు అనుకూలంగా చదువుకున్న నిరుద్యోగ యువతకు శిక్షణనిచ్చినట్లైతే అదే ఇండస్ట్రీస్‌కు మనం మ్యాప్ చేయగల్గుతామని ఇందాక గౌరవ మంత్రివర్యులు చెప్పినట్లుగానే గౌరవ ముఖ్యమంత్రి గారు అనేక సందర్భాల్లో చెప్పారు. ఎందుకంటే మొన్నీమధ్య గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ''The money spent on skilling or the education is not an expense. It is the investment for the bright future of the children'' అని చెప్పారు.

అధ్యక్షా, ముఖ్యంగా నేను ఈరోజు గౌరవ మంత్రి గారిని కోరేది, ఇందాక మంత్రి గారు చెప్పినట్లుగా ఇప్పటికే తిరుపతిలో స్కిల్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తున్నారు. అదే విధంగా విశాఖపట్టణంలో స్కిల్స్ యూనివర్శిటీతో పాటు ప్రతి పార్లమెంట్ నియోజక పరిధిలో స్కిల్ డెవెలప్‌మెంట్ కాలేజీని ఏర్పాటు చేస్తామని చెప్పారు. అందు నిమిత్తం ప్రత్యేకంగా ప్యాకేజీ క్రింద విభజించి నిర్వహణ పనుల నిమిత్తం టెండర్లను కూడా పిలిచారు. కానీ సాంకేతిక కారణాల వల్ల కార్యాచరణ ఆగింది. కాబట్టి మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరేది చాలా ప్రాధాన్యత కల్గిన అంశం కాబట్టి, రాష్ట్రంలో చదువుకున్న నిరుద్యోగ యువతకు సంబంధించిన అంశం కాబట్టి స్కిల్స్ కాలేజీలను త్వరితగతిన ప్రారంభించాలని కోరుతున్నాను. ఎందుకంటే ఏలూరు, దెందులూరు లాంటి నియోజకవర్గాల్లోనే దాదాపు ఐదు ఎకరాల భూమిని స్కిల్స్ కాలేజీ ఏర్పాటు నిమిత్తం ప్రభుత్వానికి చూపించాం. అక్కడ స్కిల్స్ కాలేజీని కూడా త్వరితగతిన ఏర్పాటుచేస్తామని చెప్పారు. టెక్నికల్ కారణాలతో టెండర్ వరకు వెళ్లి ప్రక్రియ ఆగిపోయింది కాబట్టి సత్వరమే టెండర్ ప్రాసెస్‌ను పూర్తిచేసి పనులు మొదలయ్యేట్టుగా చూడాలని కోరుతున్నాను. అదే విధంగా ఈ రోజు గ్రామీణ ప్రాంతాల నుంచి చదువుకుంటున్న

ఇంజనీరింగ్ స్టూడెంట్స్‌కి సాఫ్ట్ స్కిల్స్ లేవు. They are lacking soft skills and communications skills. వాటిపైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని గౌరవ మంత్రి గారిని మీద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, ప్రతి సంవత్సరం దాదాపుగా నాలుగు లక్షల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణనిప్పించేందుకు స్కిల్ డెవెలప్‌మెంట్ కార్పోరేషన్ ఉపయోగపడుతుంది. ఇప్పటికే మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దాదాపుగా 12 లక్షల మందికి శిక్షణనిచ్చినట్టుగా నిర్వాహకులు చెప్పారు. ప్రత్యేకించి soft skills క్రింద దృష్టి కేంద్రీకరించి ఎక్కడెక్కడైతే ఇండస్ట్రీస్ గ్యాప్స్ ఉన్నాయో గుర్తించాలి. ప్రభుత్వం ఇచ్చినా డేటాలోచూస్తే, మన ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రస్తుత సంవత్సరం 2021-22 లోనే దాదాపుగా 297 job trials మనం కండక్ట్ చేశాం. తద్వారా దాదాపుగా 1,07,844 మంది అటెండ్ అయితే అందులో 30,524 మందికి ఉద్యోగాలిచ్చామని చెబుతున్నారు. గౌరవ శాసనసభ్యులందరూ ఈరోజున అడుగుతున్నారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో గానీ, కనీసం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోనైనా సరే ఒక జాబ్ trial జరిగేట్టుగా చర్యలు చేపట్టాలని గౌరవ మంత్రి గారిని మీద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, ఇప్పటికే మన రాష్ట్రంలో క్లస్టర్స్‌గా ఇండస్ట్రీస్‌ను డివైడ్ చేశారు. అందులో భాగంగానే శ్రీసిటి, టెక్స్‌టైల్ క్లస్టర్, ఫార్మా క్లస్టర్, విశాఖపట్టణంలో, సోలార్ సెక్టార్ స్కిల్లింగ్, ఐటీఐ సెక్టార్ ఉన్నాయి. వాటి అవసరాల మేరకు ప్రభుత్వం స్కిల్ డెవెలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా జాబ్ ట్రయల్స్‌ను నిర్వహించాలని నేను మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. మొన్నీమధ్య మేం సర్వే చేయించాం. విశాఖపట్టణంలో ఉన్న దాదాపు 57 ఐటీ కంపెనీలను గుర్తించి ఆయా కంపెనీల అవసరాల మేరకు ఎక్కడెక్కడ ఏ ఫీల్డ్‌లో గ్యాప్స్ ఉన్నాయో, ఏ కంపెనీల్లో ఉద్యోగుల కొరత ఉందనే విషయాన్ని గుర్తించి మ్యాప్ చేయాల్సిన అవసరం ఉంది. ఉదాహరణకు టెక్ మహీంద్ర కంపెనీ కండక్ట్ చేసిన జాబ్ డ్రైవ్‌లో 864 మందికి ఉద్యోగాలు ఇచ్చారు. Exclusive గా ఈరోజు HCL, CTS తదితర ఐటీ కంపెనీల ప్రతినిధులు రాష్ట్రానికి వస్తున్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని ముందుకు వస్తున్నారు కాబట్టి చదువుకున్న నిరుద్యోగ యువత నైపుణ్యాన్ని పైకి తీసి short fall ఉన్న కంపెనీలను గుర్తించి వాటిలో యువతకు శిక్షణనిచ్చి తద్వారా వాళ్లందరికీ ఉద్యోగాలు ఇప్పించే విధంగా చర్యలు చేపట్టాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. ప్రతి నియోజకవర్గానికి ఒక ఐ.టి.ఐ. కళాశాలను ఏర్పాటు చేస్తామని గతంలో గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ప్రతి నియోజకవర్గంలో ఐ.టి.ఐ. కళాశాల ఏర్పాటు జరిగేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. అదే విధంగా స్కిల్స్ కళాశాలల ఏర్పాటు విషయంలో టెండర్స్ ప్రక్రియ ఆగిపోయింది. గౌరవ మంత్రి గారే ఆర్థిక శాఖ మంత్రిగా కూడా విధులు నిర్వర్తిస్తున్నారు కాబట్టి సత్వరమే టెండర్ ప్రక్రియను ముందుకుతీసుకువెళ్లి త్వరితగతిన స్కిల్స్ కళాశాలల ఏర్పాటుకు తోడ్పాటు అందించాలని ప్రత్యేకించి మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. థ్యాంక్యూ, అధ్యక్ష.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మంత్రి గారూ.....

ఉ.10.50

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు కొన్ని కారణాల వల్ల స్కిల్ కాలేజీలకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ ఆలస్యమైంది. ఆ ప్రక్రియను వేగవంతం చేస్తాము. అదే విధంగా, గౌరవసభ్యులు సాఫ్ట్ స్కిల్స్ గురించి చెప్పారు. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ ద్వారా, నాందీ ఫౌండేషన్ ద్వారా దాదాపు 50వేల మంది పిల్లలకు సాఫ్ట్ స్కిల్స్ అండ్ డిజిటల్ లిటరసీ స్కిల్స్ impart చేయడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లు జాబ్ మేళాలు జరుగుతున్నాయి. రాబోయే కాలంలో ముఖ్యంగా స్కిల్ హబ్స్ 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ కాలేజీలు ఏవైతే ఉన్నాయో existing infrastructure ని leverage చేసి, ఆ leverage ద్వారా స్కిల్స్ హబ్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా ట్రైనర్లుగా బయట నుంచి professional peopleను తీసుకురావడం సాఫ్ట్‌స్కిల్స్ మరియు డిజిటల్ స్కిల్స్ impart చేయడం భారీ స్థాయిలో చేయవచ్చు. ఎందుకంటే, 175 కళాశాలల్లో సాఫ్ట్ స్కిల్స్‌ను impart చేస్తాము. ఎందుకంటే, కంప్యూటర్ సైన్స్ గ్రాడ్యుయేట్లు కూడా భాషా సమస్య వల్ల కొన్నిసార్లు ముందుకు పోలేకపోతున్నారు.

అధ్యక్షా, బి.కాం చదివిన వారికి అకౌంటింగ్, Tally వంటి డిజిటల్ స్కిల్స్ నేర్పిస్తే వారికి మంచి అవకాశాలు వస్తాయి. ఇవన్నీ స్కిల్స్ హబ్ వచ్చిన తర్వాత కవరవుతాయి. తిరుపతిలో స్కిల్స్ యూనివర్సిటీని ఇదివరకే ప్లాన్ చేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతంలో సిడాక్, ఇప్పటికే టేకప్ చేసిన దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన, త్వరలో రాబోయే స్కిల్స్ యూనివర్సిటీ, స్కిల్స్ హబ్ మొదలైనవన్నీ చూసినట్లయితే భవిష్యత్తులో విద్యారంగంలో ఒక ప్రత్యేక విభాగంగా తయారై కచ్చితంగా రాష్ట్రానికి బాగా ఉపయోగపడే కార్యక్రమంగా అవుతుందని నేను తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Question No.1635 (93) deemed to have been answered.

L.A.Q No.1635 (93)

Notice given by:

Sri Anagani Satya Prasad, Sri Payyavula Keshav and Sri P.G.V.R. Naidu, MLAs.

Will the Minister for Industries and Commerce be pleased to state:

a) The details of funds invested in the State for setting up of Large, Medium, Small and Micro Scale Industries during the period 2019-2020 to till now;
b) The details of employment generated by setting up of various Industries from 2019 to till now; and
c) The steps being taken by the Government to attract investments in the State?

HON'BLE MINISTER FOR INDUSTRIES AND COMMERCE (SRI BUGGANA RAJENDRANATH)

ANSWER

a)

i. 91 Large and Mega Projects are established with an investment of Rs.36,303.86 Crore.

ii. 22,844 Micro, Small and Medium Enterprises are established with an investment of Rs.7018.21 Crore.

b)

91 Large and Mega Projects were established providing employment to 56,611 people and 22,844 Micro, Small and Medium Enterprises were established providing employment to 1,56,296 people

c)

i. Put in place Best-in-class policy instruments and fiscal incentives to attract investment and generate employment.

ii. Expediting Corridor led development to connect the hinterland to the global trade networks through our ports, thereby creating seamless logistics corridors.

iii. Development of MSME parks and Sector specific parks

iv. Creating conducive environment for Ease of Doing Business

v. Establishing 2 skill universities and 30 world class skill colleges to ensure continuous supply of workforce

vi. Conducting Investor outreach programmes in India and abroad

MR.SPEAKER: Now, question hour is over. I would like to make some announcements.

ANNOUNCEMENTS

1. "I am to announce to the House, that the answers pertaining to 30 Starred questions and 3 Un-starred questions which were not included in the Business still 25th March, 2022 the last day of the present session are placed on the Table of the House and they shall form part of the proceedings of the House."

2. "I am also announce to the House that the Ministers concerned are, hereby, directed to furnish the replies directly to the Members, for the remaining Starred, Un-starred questions, Notices Under Rule 51 and Notices Under Rule 344, which were admitted and communicated to the Departments, for which answers have not been furnished."

MR.SPEAKER: Now, tea break.

(The House then adjourned at 10.54 A.M.)

ఉ.11.50

(The House re-assembled at 11.54 A.M. with the Hon'ble Speaker in the Chair)

SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 2021-2022

MR.SPEAKER: I shall now request the Minister for Finance, Planning, Legislative Affairs and Commercial Taxes to move the motion for grant of Supplementary Estimates.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING, LEGISLATIVE AFFAIRS AND COMMERCIAL TAXES): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.17392,44,06,000/- for further expenditure from 1st November, 2021 to 31st March, 2022 in the Financial Year 2021- 2022 as per the Heads of Demands shown in the Notice dated 24th March, 2022".

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That the Government be granted a sum not exceeding Rs.17392,44,06,000/- for further expenditure from 1st November, 2021 to 31st March, 2022 in the Financial Year 2021- 2022 as per the Heads of Demands shown in the Notice dated 24th March, 2022".

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Second Batch of Supplementary Estimates from 1st November, 2021 to 31st March, 2022 in the Financial Year 2021- 2022 are Granted.

MR.SPEAKER: Now, let us take up Government Bills.

GOVERNMENT BILLS

1. THE ANDHRA PRADESH APPROPRIATION BILL, 2022.

MR.SPEAKER: I shall now request the Minister for Finance, Planning, Legislative Affairs and Commercial Taxes to move the motion for leave to introduce the Andhra Pradesh Appropriation Bill, 2022.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING, LEGISLATIVE AFFAIRS AND COMMERCIAL TAXES): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill, 2022".

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill, 2022".

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Finance, Planning, Legislative Affairs and Commercial Taxes to move the motion for taking into consideration the Andhra Pradesh Appropriation Bill, 2022.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING, LEGISLATIVE AFFAIRS AND COMMERCIAL TAXES): Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation Bill, 2022 be taken into consideration".

MR. SPEAKER: Motion moved. Now, discussion on consideration of the Bill.

శ్రీమతి ఆర్. కె. రోజా : అధ్యక్షా, ప్రతి సంవత్సరం బడ్జెట్‌ను ఖర్చు చేసుకోవడం కోసం అప్రాప్రియేషన్ బిల్లు సభలో ప్రవేశ పెట్టడం, పాస్ చేసుకోవడం సహజమే. కానీ ఈ అప్రాప్రియేషన్ బిల్లు మాత్రం వాటన్నింటికీ భిన్నమైనదని చెప్పవచ్చు. ఇందులో సమస్యలున్నాయి, సవాళ్లున్నాయి, సంక్షోభాలున్నాయి. అయినా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనే నాయకుడు మనకున్నారు. ఆయనే జగన్మోహన్ రెడ్డి గారని ఈ రాష్ట్ర ప్రజలంతా తెలుసుకున్నారు. ఈ బిల్లు ద్వారా ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి కూడా ప్రజల కోసమే చేస్తోంది.

ఈ ప్రభుత్వ ప్రాధాన్యాలు, ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఒక్కటీ చూసిన తరువాత ఈ అప్రాప్రియేషన్ బిల్లుకు మద్దతు తెలుపకుండా ఎవరూ ఉండలేరు. రూ.2,56,257కోట్లతో రూపొందించిన ఈ బడ్జెట్ ఐదు కోట్ల మంది ప్రజల ఆకాంక్ష. ఐదు కోట్ల మంది ప్రజలు నమ్ముకున్న జగనన్న ఆశయ సాధనకు నిలువుటద్దమని కూడా తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా, ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరువాత ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు సైతం ఈ రోజు వరకు కామెంట్ చేయలేకపోయారు. అది అధ్యక్షా, జగనన్న Cut-out కి ఆయన ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో Capacity, Sincerity, Reality, Capability ఉన్న లీడర్ ఆలోచనలకు అక్షర రూపం ఇస్తే ఎలా ఉంటుందో అలా ఉంది అధ్యక్షా ఈ బిల్లు. ఎందుకంటే ఈ బడ్జెట్‌లో ప్రకటించిన పథకాలు కాని, ప్రజల అవసరాలను గుర్తించిన తీరు కాని చూసిన తరువాత ఇక్కడున్న శాసనసభ్యులే కాదు మమ్మల్ని ఇక్కడకు పంపించిన ప్రజలందరూ కూడా గర్వంగా ఉన్నారని చెప్పగలను.

(చప్పట్లు)

మ.12.00

అధ్యక్షా, మనం గతాన్ని గుర్తు చేసుకోవాలి. సరిగ్గా 13సంవత్సరాల క్రితం 2009, సెప్టెంబరు 2వ తేదీన మహా నేత వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారు కోట్లాది ప్రజల కళ్ల ముందు నుండి కనుమరుగు

అయిపోయారు. ఆ సమయంలో ఆంధ్రుల ఆశలన్నీ స్తంభించిపోయాయి. మన భవిష్యత్తు ఏంటి అని అందరూ చాలా కన్ఫ్యూజన్‌లో పడిపోయారు. ఆ రాజన్న సంక్షేమ రాజ్యం, ఆ రాజన్న తీసుకొచ్చిన రామ రాజ్యం, ఆ రాజన్న రచించిన ఆధునికాంధ్ర చరిత్ర ఇలా అర్థాంతరంగా ముగిసిపోయిందే, వైఎస్సార్ గారి అకాల మరణం వల్ల ఇక మన భవిష్యత్తు ఏంటి అని ప్రజలంతా తల్లడిల్లిపోయారు. ఇప్పటికీ ఆ విషాదం గుర్తొస్తే గుండెలు పగిలిపోతాయి. కళ్లల్లో కన్నీళ్లు కెరటాలుగా ఎగురుతాయి. మీరు చూసే ఉంటారు. మూడు రోజుల పాటు అన్ని ఛానల్స్, అన్ని రాష్ట్రాల ప్రజలు, తెలుగు వాళ్లు ఎక్కడెక్కడ ఉన్నారో, వారంతా ఎవరూ కంటి మీద కునుకు లేకుండా, తిండి తినకుండా, వైఎస్సార్ కోసం గుండెలు అవిసేలా ఏడ్చారు. అందరి గుండెల్లో వైఎస్సార్ గారు తన పరిపాలనతో దేవుడిలా నిలిచిపోయారు కాబట్టే అందరూ ఆయన్ని మర్చిపోలేకపోతున్నారు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఎందుకు ఈ విషయం గుర్తు చేస్తున్నానంటే, ఆ రోజు నుంచి మళ్లీ మా రాజన్న రాజ్యం రావాలని తపించిన వాళ్లంతా మూడేళ్ల కిందట ఒక చారిత్రక విజయాన్ని రాజన్న బిడ్డకు అందించారు. అవును. జగన్మోహన్ రెడ్డిగారు తీసుకొచ్చిన ఈ బడ్జెట్ చూశాక, గడిచిన మూడేళ్ల పరిపాలన చూశాక మా రాజన్నే జగనన్నలో ఉన్నాడు, మా రాజన్న రాజ్యం జగనన్నతో సాధ్యం అని వైఎస్సార్‌ను అభిమానించిన ప్రతి గుండె కూడా ఈ రోజు గర్వపడుతోందని చెప్పగలను.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది “ఈ బడ్జెట్ నాది” అని భావించేలా ఈ బడ్జెట్‌ను ప్రతిపాదించిన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారికి, అలాగే ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గారికి ప్రత్యేకంగా అభినందనలను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు “మనం ఏంటో మనం చెప్పడం కాదు – మన పని చెప్పాలని” ఎప్పుడూ చెబుతుంటారు. మూడు సంవత్సరాలుగా ఆయన పని తీరు చూశాక నిజంగానే మనం చెప్పాల్సిన పనే లేదు. ఎందుకంటే, సాక్షాత్తూ నీతి ఆయోగ్ చెప్పింది. 2020-21 Sustainable Development Growth నివేదికలో జగన్మోహన్ రెడ్డిగారి ప్రభుత్వం గురించి చెప్పిందేమంటే, పేదరిక నిర్మూలనలో మన రాష్ట్రం 5వ స్థానంలో ఉందని, బాలింతల ఆరోగ్య రక్షణలో 5వ స్థానం, గృహ సౌకర్యాలు కలిగిన జనాభా శాతం పరంగా మూడవ స్థానం, 91శాతం కంటే ఎక్కువ పాఠశాలల్లో భవన ప్రాంగణాలు, తాగునీటి వసతి, విద్యుత్‌తో కూడిన మౌలిక సదుపాయాలున్నాయని, వైద్య రంగంలో వైద్యులు, నర్సులు ఇతర సిబ్బందితో కూడిన రెండవ అతి పెద్ద రాష్ట్రంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నీతి ఆయోగ్ వెల్లడించడం మనందరం గమనించాము. అధ్యక్షా, ఇది భారతదేశ సగటు కంటే, ఏడు శాతం అధికం అని చెప్పడానికి వైఎస్సార్‌సిపి ఎమ్మెల్యేగా నేను గర్వపడుతున్నానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

అంతే కాదు, వ్యవసాయ అనుబంధ రంగాల్లో దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గుడ్ గవర్నెన్స్ ర్యాంకుల్లో కూడా మన రాష్ట్రం మొదటి స్థానం సాధించింది. గతంలో ఎన్నడూ వ్యవసాయ రంగానికి రాని ర్యాంకు ఈ రోజు మన రాష్ట్రానికి వచ్చిందంటే అది కేవలం జగన్మోహన్ రెడ్డిగారి పాలన వల్లేనని గర్వంగా చెప్పగలను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అంతే కాదు, ప్రపంచం మొత్తం అతలాకుతలం అయిపోయినా, కరోనా విపత్తును సమర్థవంతంగా ఎదుర్కోవడంలో దేశంలోనే మూడవ ర్యాంకులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిలిచింది అని చెప్పుకోవడానికి చాలా గర్వపడుతున్నాము. మన చుట్టు పక్కల రాష్ట్రాల్లో టెస్టింగ్‌లకు, ట్రీట్‌మెంట్‌కు, వ్యాక్సినేషన్ వేయించుకునేందుకు పేద ప్రజలు అప్పులపాలయితే, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలను మాత్రం సొంత బిడ్డల్లా కాపాడుకుని, అప్పులపాలు కాకుండా టెస్టింగ్‌ల నుంచి ట్రీట్‌మెంట్ ఇచ్చేంతవరకూ జగన్మోహన్ రెడ్డిగారు ఏ విధంగా చూసుకున్నారో ఈ రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, పక్క రాష్ట్రాల మంత్రులే కాకుండా, ఒడిశా, కేరళ ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, ప్రధానమంత్రి కూడా మన జగన్మోహన్ రెడ్డిగారిని పొగడటం మనందరం గుర్తుంచుకోవాలి, గర్వపడాలని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, అంతెందుకు, మనం బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు రోజు స్కోచ్ అవార్డులను ప్రకటించారు. సుపరిపాలనలో మన జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం దేశంలోనే నంబర్ వన్ అని ప్రకటించారు. వరుసగా రెండవ ఏడాది కూడా మన ప్రభుత్వం తొలి స్థానాన్ని దక్కించుకుంది. గ్రామీణాభివృద్ధి, శాంతిభద్రతలు, జిల్లా పరిపాలన, వ్యవసాయ విభాగాల్లో తొలి స్థానంలో మన రాష్ట్రం నిలిచింది. తిరుపతిలో వెంకన్న ఫేమస్, విజయవాడలో కనకదుర్గమ్మ ఫేమస్, విశాఖపట్టణంలో సింహాద్రి అప్పన్న ఫేమస్ అని అందరూ అంటారు. సుపరిపాలనలో మన జగనన్న ఫేమస్ అని అందరూ సంతోషంగా చెప్పుకుంటున్నారు.

అధ్యక్షా, ఇంత ప్రత్యేకంగా ఈ విషయాన్ని ఎందుకు చెబుతున్నానంటే, పచ్చకామెర్ల బ్యాచ్ బయట ఉంది. పచ్చ పార్టీ వాళ్లు, ఆ పచ్చ పార్టీ తోలు కప్పుకున్నవాళ్లకు ఈ లెక్కలు చాలా అవసరం. పొద్దున్న లేస్తే చాలు. జగన్మోహన్ రెడ్డిగారి పాలనలో అభివృద్ధి లేదు, జగన్మోహన్ రెడ్డిగారికి అసలు పరిపాలించడమే రాదు అని మాట్లాడతారు. అందుకే వాళ్లందరికీ చెబుతున్నాను. సుపరిపాలనైనా,

సమగ్రాభివృద్ధి అయినా జగన్మోహన్‌రెడ్డిగారితోనే సాధ్యం అన్న విషయాన్ని తెలుసుకోండి అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గన్స్ పట్టుకున్న వంద మంది వేస్ట్‌గాళ్ల కంటే గన్ లాంటివాడు ఒకడు ఉంటే చాలు. ఆ గన్ లాంటివాడే మా జగన్మోహన్ రెడ్డిగారు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

మరొకసారి చెబుతాను అధ్యక్షా. గన్స్ పట్టుకున్న వంద మంది వేస్ట్ గాళ్ల కంటే గన్ లాంటి వాడు ఒక్కడు ఉంటే చాలు అంటారు. ఆ గన్ లాంటివాడే మా జగనన్న అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. వేస్ట్‌గాళ్ల పాలన మాకు వద్దు అని వాళ్లను ప్రజలు తరిమికొట్టి గన్ లాంటి జగన్మోహన్ రెడ్డిగారికి 151సీట్లతో తిరుగులేని అధికారాన్ని ఇచ్చారు. ఈ రోజు వాళ్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా జగన్మోహన్ రెడ్డిగారు తన సుపరిపాలనతో ఈ దేశంలోనే బెస్ట్ సిఎంగా అందరి చేత మెచ్చుకోబడ్డారంటే, ఆయనకు మంచి మనసుంది కాబట్టే. ఎందుకంటే, చాలా రాష్ట్రాల్లో అవకాశాలున్నా ప్రజలకు మేలు చేయడానికి వాళ్లకు మనసు లేదు. కానీ, మన రాష్ట్రం విడిపోయింది, అప్పుల్లో ఉంది, దానికి తోడు ప్రకృతి వైపరీత్యాలు వరుసగా వస్తున్నా కూడా తను ఇచ్చిన వాగ్దానాలు ఏవీ మిస్ కాకుండా టైంటేబుల్ ప్రకారం ఎక్కడా అవినీతి జరగకుండా, నేరుగా పేద ప్రజల అకౌంట్‌లోకి నగదు జమ అవుతున్నదంటే, పేద ప్రజల కోసం, వారి అభివృద్ధి కోసం, వారి సంతోషం కోసం జగన్మోహన్ రెడ్డిగారు గొప్ప ఆలోచనలతో, నిరంతరం పని చేస్తున్నారని ఈ రాష్ట్ర ప్రజలందరూ గుర్తించారని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ర్యాంకులు, ప్రశంసలు అన్నవి ఊరికే రావు. జగన్మోహన్ రెడ్డిగారు మూడు సంవత్సరాల పాలనలో వేసిన ప్రతీ అడుగుకు ఈ రోజు ఫలితం దక్కుతోంది. అమ్మ ఒడి నుండి ఆసరా వరకు, చేయూత నుండి చేదోడు వరకు, ఇళ్ల పట్టాల నుండి పక్కా ఇళ్ల వరకు, విద్యా దీవెన నుండి విద్యా కానుక వరకు, గోరు ముద్ద నుండి సంపూర్ణ పోషణ వరకు, ఆరోగ్యశ్రీ నుండి నాడు –నేడు వరకు, ప్రతీ పథకం ఒక నూతన పంథా. జగన్మోహన్ రెడ్డిగారి మార్కు పథకాలతో ఈ రోజు మన రాష్ట్రానికి ఇన్ని పతకాలు వచ్చాయని చెబుతున్నాను. అందుకనే ఈ రోజు జగన్మోహన్ రెడ్డిగారి సుపరిపాలన "సూపర్ పాలన" అని ప్రజలందరూ ప్రశంసిస్తున్నారు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, గత మూడు సంవత్సరాల్లో జగన్మోహన్ రెడ్డిగారు 25 Direct Benefit Transfer (DBT) పథకాల ద్వారా రూ.1,32,126కోట్లు అందించారు. ఇందులో బీసీలకు రూ.63,327కోట్లు, ఎస్సీలకు రూ.21,531కోట్లు, ఎస్టీలకు రూ.6,847కోట్లు, మైనారిటీలకు రూ.5,160కోట్లు, కాపులకు రూ.11,572కోట్లు, ఇతరులకు రూ.23,686కోట్లను అందించారు.

అధ్యక్షా, ఈ రాష్ట్ర చరిత్రలో సంక్షేమ పథకాల రూపంలో ఇన్ని వేల కోట్ల రూపాయలను అందించిన ఘనత మరెవ్వరికీ లేదు. One and only మా జగన్మోహన్ రెడ్డిగారికే ఆ ఘనత దక్కిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఒక్క రూపాయి అవినీతి లేకుండా, ఇన్ని వేల కోట్లను పేదలకు నేరుగా అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డిగారికి దక్కింది కాబట్టే ఇదీ సుపరిపాలన అని అందరూ ఈ రోజు చెప్పుకుంటున్నారు.

మ.12.10

అధ్యక్షా, అడ్మినిస్ట్రేషన్‌కి అసలైన అర్థం ఎలా ఉంటుందో ఈ రాష్ట్రానికే కాదు, ఈ దేశానికే చాటి చెపుతున్నారు మన జగనన్న. ఎందుకీ మాటలు అంటున్నానంటే, ఈ పథకాలు ప్రవేశపెట్టడం ఒక ఎత్తైతే, ఈ పథకాలను రాష్ట్రంలో ఉన్న మారుమూల ప్రాంతాలలో ఉన్న పల్లెల్లో కూడా ప్రతి ఇంటికీ తలుపు తట్టి ఇవ్వడం అనేది మరొక ఎత్తు. ఈ రోజు గ్రామ సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా మనం కలలో కూడా ఊహించని విధంగా, ఇంటింటికి ప్రభుత్వ పథకాలను అందించే గొప్ప ఆలోచన చేశారు జగన్మోహన్ రెడ్డి గారు. ఎక్కడో కొండల్లో ఉండే గిరిజనులకు కూడా సంక్షేమ పథకాలను ఇంటింటికీ అందిస్తున్న ఘనత మన జగన్మోహన్ రెడ్డి గారికే దక్కిందని కూడా ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఇది కాదని ఎవరైనా నిరూపించగలరా అని ప్రతిపక్షాలకు సవాలు చేస్తున్నాను. టెక్నాలజీని అంది పుచ్చుకుని అది సామాన్య ప్రజల గుమ్మానికి కనెక్ట్ చేసిన మాస్టర్ మైండ్ మా జగనన్నదని గర్వంగా చెప్పగలను. టెక్నాలజీని వాడి, పరిపాలనలో ఎలాంటి అద్భుతాలు సృష్టించవచ్చో చిన్నవాడైనా అందరి సి.ఎమ్.లకి ఆదర్శంగా నిలిచిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికే దక్కిందని కూడా ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. గతంలో చంద్రబాబు పాలన మీరు చూసుంటారు, ఎప్పుడు చూసినా టెక్నాలజీ, టెక్నాలజీ అంటుంటాడు. టెక్నాలజీ అనేది ఎవరు, దేనికి వాడారో ఆలోచిస్తే చాలా ఆశ్చర్యం కలుగుతుంది. మొన్నే సాక్షాత్తూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గారు కూడా చంద్రబాబు ఫోన్ టాపింగ్ బండారాన్ని బయటపెట్టారు. ఇది ఎంత సిగ్గుచేటో ఒకసారి ఆలోచించండి. ఈయన నాయకత్వంలో వాళ్ళ పార్టీ వాళ్ళేమనుకుంటున్నారో తెలుసుకోవాలని అనుకోడు అధ్యక్షా, పక్క పార్టీ వాళ్ళు ఏమి చేస్తున్నారు, ఏమి అనుకుంటున్నారు అని ఫోన్ టాపింగ్‌లు చేయాలని చూస్తాడు. చంద్రబాబు పెగాసస్ స్పైవేర్ కొన్నాడు, కానీ జగనన్న మాత్రం ప్రజల కోసం సాఫ్ట్‌వేర్ వాడారు. టెక్నాలజీతో చంద్రబాబు ఎమ్మెల్యేలను కొనుగోలు చేశాడు, కానీ జగనన్న టెక్నాలజీతో ఆర్‌బికెల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేశాడు.

(అధికారపక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

టెక్నాలజీతో చంద్రబాబు ఫోన్ టాపింగ్ చేయిస్తే, టెక్నాలజీతో జగనన్న సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారు. టెక్నాలజీని వాడి చంద్రబాబు స్టీఫెనసన్‌తో బేరాలాడితే, టెక్నాలజీతో ప్రతి ఇంటికీ 543 సేవలను అందించారు జగన్మోహన్ రెడ్డి గారు. సెల్‌ఫోన్‌తో చంద్రబాబు టాపింగ్ చేస్తే, ఆ సెల్‌ఫోన్‌తోనే జగనన్న కొవిడ్ సేవలు అందించారు. అందుకే టెక్నాలజీ వినియోగంలో చంద్రబాబు టాపింగ్ సెట్టర్ అయితే, జగనన్న ట్రెండ్ సెట్టర్ అని గర్వంగా చెప్పగలను. టెక్నాలజీ అంటే ఇంకొక విషయం గుర్తొచ్చింది అధ్యక్షా. ఈ మధ్యనే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం జరుగుతోంది. యుద్ధం ప్రారంభమైన రోజుల్లో చంద్రబాబు తెలుగు విద్యార్థులతో జూమ్ కాన్ఫరెన్స్ పెట్టారు. విద్యార్థులు మాకు దగ్గరలో బాంబులు పేలుతున్నాయి, చాలా శబ్దాలు వస్తున్నాయి, భయంగా ఉంది అని చెప్పగానే, ఈ చంద్రబాబు పైలట్ పట్టాభి గారిని పిలిచి, ఆయన్ని రంగంలోకి దించి గూగుల్‌లో బాంబులు ఎన్ని ఉన్నాయో లెక్కపెట్టమన్నాడట. ఇది చూసిన ప్రజలందరూ ఏమి చెయ్యాలో అర్థంకాక, వాళ్ళ రెండు చేతుల్ని జేబుల్లో పెట్టుకుని అలా నడుచుకుంటూ వెళ్ళిపోయారట అధ్యక్షా. ఇదీ ఆయనకు టెక్నాలజీ మీద ఉన్న అవగాహన. ఆయన సెల్‌ఫోన్ కనిపెట్టాడట, కంప్యూటర్ కనిపెట్టాడట, సెల్‌ఫోన్‌తో వీధి లైటు వెలిగించాను, సెల్‌ఫోన్‌తో అమరావతిలో ఎండలు తగ్గించాను అని, అబ్బబ్బబ్బా.. వినే వాడుంటే చెప్పే వాడు చంద్రబాబు అన్నట్లు, అన్నీ ఒట్టి మాటలే అధ్యక్షా. టెక్నాలజీని, పరిపాలనకి ఎలా అనుసంధానం చేయాలో ఈ తరానికి పరిచయం చేసి, భావి తరానికి బాటలు వేసి, భారతదేశానికే ఆదర్శంగా నిలిచింది మన జగనన్న పాలన అని ఈ రోజు గర్వంగా చెప్పగలను. అందుకే ఈ రోజు రాష్ట్ర ప్రజలందరూ, చంద్రబాబు 40 ఇయర్స్ ఇండస్ట్రీ – 420 హిస్టరీ, జగనన్న 3 ఇయర్స్ ఇండస్ట్రీ – 543 సర్వీసెస్ హిస్టరీ అంటున్నారు.

(అధికారపక్ష సభ్యుల హర్ష ధ్వానాలు)

అధ్యక్షా, కొందరు చేతి రాతల్ని నమ్ముకుంటారు, కానీ కొందరు చేతల్ని నమ్ముకుంటారు. కానీ మన జగనన్న తన చేతలతో ఈ రాష్ట్రంలో ఉన్న పేద ప్రజల చేతి రాతల్ని కూడా మార్చేస్తున్నారు అని గర్వంగా చెప్పగలను. ఎందుకంటే, ఈ మూడేళ్ళలో ప్రజలకు ఎలాగైతే సంక్షేమ పథకాలు అందించారో, ఈ బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన పథకాలకు కూడా అలాగే అందచేస్తారని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. మూడేళ్ళుగా, డైరెక్ట్ బెనిఫిషియరీ ట్రాన్స్‌ఫర్ (డిబిటి) విధానం ద్వారా రూ.1,32,000 కోట్లను ప్రజలకు అందించిన జగనన్న, ఈ బడ్జెట్‌లో కూడా డిబిటి పథకాల కోసం రూ.48,802 కోట్లను కేటాయించడం జగనన్న కమిట్‌మెంట్‌కి నిదర్శమని ఈ సందర్భంగా తెలియచేసుకుంటున్నాను. ఈ బడ్జెట్‌లో, మహిళల అభివృద్ధికి రూ.55 వేల 15 కోట్లు, అంటే దాదాపుగా 84% అనుకుంటాను. పిల్లలు, చిన్నారులకి రూ.16 వేల 903 కోట్లు, రైతుల సంక్షేమానికి రూ.43 వేల 52 కోట్లు, బీసీ సబ్ ప్లాన్‌కి రూ.29 వేల 143 కోట్లు, ఎస్సీ సబ్ ప్లాన్‌కి రూ.18 వేల 518 కోట్లు, ఎస్టీ సబ్ ప్లాన్‌కి రూ.6 వేల 145 కోట్లు, మైనార్టీ యాక్షన్ ప్లాన్‌కి రూ.3 వేల 532 కోట్లు, విద్యా రంగానికి రూ.30 వేల 77 కోట్లు, ఆరోగ్య రంగానికి రూ.15 వేల 384 కోట్లు, ప్రభుత్వ పాఠశాలల్లో నాడు నేడుకి రూ.3 వేల 500 కోట్లు, ఆసుపత్రుల్లో

నాడు నేడుకి రూ.2 వేల 848 కోట్లు, పేదల ఇళ్ళ నిర్మాణానికి రూ.4 వేల 791 కోట్లు, వైయస్ఆర్ చేయూతకి రూ.4 వేల 235 కోట్లు, వైయస్ఆర్ ఆసరాకి రూ.6 వేల 400 కోట్లు, అమ్మ ఒడికి రూ.6 వేల 500 కోట్లు. ఈ కేటాయింపులన్నీ చూశాక జగనన్న తెచ్చిన రాజన్న రాజ్యంలో విద్య, వైద్యం, సేద్యం, గ్రామ స్వరాజ్యం విరాజిల్లుతాయన్న నమ్మకం ఈ రాష్ట్ర ప్రజలందరికీ గట్టిగా కలిగింది. జగనన్నకి చదువంటే చాలా ఇష్టం. తన ఇంట్లో ఆడబిడ్డలు ఎంత గొప్పగా చదువుకుంటున్నారో, ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఆడబిడ్డకీ పుట్టిన బిడ్డలు కూడా అంతే మంచిగా చదువుకోవాలని ఆయన తపిస్తున్నారు.

అధ్యక్షా, ఈ బడ్జెట్‌లో మీరు చూస్తే సరస్వతీ కటాక్షం పొందాలి అంటే, లక్ష్మీ కటాక్షం ఉండాలి అని పెద్ద ఎత్తున విద్యా రంగానికి కేటాయింపులు ఇచ్చారు. నెక్ట్ జనరేషన్‌లో, ఈ రాష్ట్రంలో పేద విద్యార్థికి, ధనిక విద్యార్థికి ఒకే విద్యావకాశాలు ఉండాలని కోరుకున్న జగనన్నను మనం చూస్తున్నాము. గతంలో, విద్యను వ్యాపారంగా చూసిన వాళ్ళని మనం చూశాం. కానీ ఈ రోజు జగనన్న విద్యని పేదవాడి హక్కుగా మార్చాలని చూస్తున్నారు.

ఈ ప్రపంచాన్ని మార్చాలంటే చదువు ఒక్కటే ఆయుధమని నెల్సన్ మండేలా గారు చెప్పారు. ఈ రోజు మన రాష్ట్ర స్థితిగతిని మార్చేలాగా, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును మార్చేందుకు జగనన్న కూడా విద్యా రంగంలో వినూత్న మార్పులు తీసుకువచ్చారు. నారా వారి పాలనలో మొత్తం నారాయణ స్కూల్స్ కోసమే పనిచేశారు. ఈ నారాయణ, చైతన్య స్కూల్స్ కోసం, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ బడులన్నిటినీ గాలికి వదిలేశారు. కానీ, జగనన్న, నారాయణ, చైతన్య స్కూల్స్ ముఖ్యం కాదు, నా పేదింటి బిడ్డలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలే ముఖ్యమని, వాటిని బాగు చేయాలని పని చేయడం ప్రారంభించారు. నాడు మన బడి అధ్వాన్నంగా ఉండేది. కానీ, నేడు మన బడి అందంగా, అద్దంలా, అద్భుతంగా తయారయ్యింది. దానికి కారణం, దేశంలో ఎక్కడా లేని విధంగా జగనన్న, విద్యా రంగంలో తీసుకొచ్చిన పథకాలే అని చెప్పగలను. జగనన్న అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక, జగనన్న వసతి దీవెన, మన బడి, నాడు నేడు పథకాలు. గవర్నమెంటు స్కూల్స్‌లో విద్యార్థులు మాత్రం తెలుగు మీడియంలోనే చదవాలి, మా పిల్లలు మాత్రం ఇంగ్లీషు మీడియంలో చదవాలి అనే ఆలోచనలతో పచ్చ పార్టీ వాళ్ళు ఎన్ని రకాలుగా దానికి అడ్డంకులు సృష్టించారో మనం చూశాం. కానీ నిరుపేదలు కూడా ఇంగ్లీషు మీడియంలో చదవాలన్న సంకల్పంతో, ఈ రోజు జగనన్న విద్యా రంగంలో తీసుకువచ్చిన సంస్కరణలు మనందరం గమనిస్తున్నాము. చంద్రబాబు నాయుడు గారు 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా ఉన్నారే, ఏనాడైనా అమ్మ ఒడి లాంటి మంచి పథకం గురించి ఆలోచన వచ్చిందా? ప్రభుత్వ బడులలో చదువుతున్న పిల్లలు ఎందుకు చదువులు మానేస్తున్నారో ఒక్కసారైనా ఆయన ఆలోచించాడా అధ్యక్షా?

మ.12.20

ఈ రోజు జగనన్న తెచ్చిన అమ్మ ఒడి పథకం వల్ల మన రాష్ట్రంలో ఆరున్నర లక్షల పిల్లలు అదనంగా ప్రభుత్వ బడుల్లో చేరుతున్నారంటే ఇది జగనన్న ఘనత కాదా అని అడుగుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఇది కదా ప్రభుత్వం అంటే. ఇది కదా నాయకత్వం అంటే. జగనన్న వయసులో అందరికంటే చిన్నవాడేమో కానీ ఆలోచనలో మాత్రం ఆకాశమంత ఎత్తులో ఉన్నారు. ఫ్యూచర్‌ను ఫింగర్ టిప్స్‌లో కాలిక్యులేట్ చేస్తారు, ఫ్యూచర్ జనరేషన్‌కు దిశా, నిర్దేశం చేస్తారు. మొన్ననే తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ గారు అమ్మ ఒడి పథకాన్ని చూసి జగనన్నను ఆదర్శంగా తీసుకుని ఈ రోజు తమిళనాడు రాష్ట్రంలో ప్రతి ఆడపిల్లకు నెలకు రూ.1000లు ఇవ్వాలన్న నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందుకు కారణమైన మన జగనన్నను అభినందిస్తున్నాము.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఎందుకంటే ఆయన్ను ఆదర్శంగా పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు తీసుకుంటున్నారంటే, మా అందరికీ చాలా సంతోషంగా ఉంది.

అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు తన 14సంవత్సరాల పాలనలో ఏవైనా కొత్త పథకాలు పెట్టారా? పోనీ, ఆయన పెట్టాడని అనుకోండి, ఒక్క పథకాన్ని అయినా పక్క రాష్ట్రాల్లో ఎవరైనా దానిని ఆదర్శంగా తీసుకున్నారా? ఎందుకంటే, శాసనమండలిలో ఈ నిప్పు నాయుడి కొడుకు పప్పు నాయుడు ఉన్నాడు. ఈయన సభకు రాకపోయినా పప్పు నాయుడు శాసనమండలిలో కూర్చొని అంటాడు అసలు అమ్మ ఒడి అబద్ధం అంట. ఈ రోజు పప్పుగారికి ఈ సభ ద్వారా చెబుతున్నాను. ఈ రాష్ట్రంలోని బిడ్డలను బడికి పంపిస్తున్న అమ్మలను అడగవయ్యా, అమ్మ ఒడి ఉందా లేదా అని? అప్పుడు నీకు చెబుతారు. ఏదో మాట్లాడాలనుకొని ఏదో మాట్లాడుతుంటాడు లోకేశ్. అందుకే ఆయనకు చెబుతున్నాను. జగనన్న ఆలోచనలను అందుకోవాలంటే, లోకేశ్ మరో జన్మ ఎత్తాలి అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఎందుకంటే, జగనన్న ఆలోచనలు ఆదర్శనీయం. ఆయన ఆచరణ అనుసరణీయం. ఆయన ముందు చూపే రేపటి ముందడుగు. అందుకే, ఆకాశంలో స్టార్స్ ఎన్ని ఉన్నా, పొలిటికల్ సూపర్ స్టార్ ఈ దేశంలో ఎవరైనా ఉన్నారా అంటే అది జగన్మోహన్ రెడ్డిగారేనని గర్వంగా చెప్పగలను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, జగనన్న వైద్య రంగానికి కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వడం ఈ బడ్జెట్‌లో మనం చూశాము. పేదలకు ఆహార భద్రతతోపాటు ఆరోగ్య భద్రతను కూడా కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి ఈ

దేశంలో ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్ రెడ్డిగారేనని చాలా గర్వంగా చెప్పుకుంటున్నాము. ఎందుకంటే ఈ రోజు 16 కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలకు పైగా అవుతోంది. ఇంతవరకు ఏ ముఖ్యమంత్రికీ రాని ఆలోచన ఇదని చెబుతున్నాను. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక మెడికల్ కాలేజీను ప్రభుత్వమే ఏర్పాటు చేయడం దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా జరిగింది. ఇది కేవలం గొప్ప విజన్ మాత్రమే కాదు. మనుషుల పట్ల మానవత్వం ఉన్న జగన్మోహన్ రెడ్డిగారి వలనే ఇది సాధ్యమవుతుందని నిరూపించుకున్నారు. ఇన్ని తరాలైనా, ఎవరికైనా రాబోయే తరాల ఆరోగ్య భద్రత కల్పించే మెడికల్ కాలేజీలను ఇంత పెద్ద ఎత్తున నిర్మించాలన్న ఆలోచన వచ్చిందా అని అడుగుతున్నాను. అది వైఎస్సార్ గారు అప్పట్లో ఆయన డాక్టర్ విద్యను అభ్యసించేటప్పుడు ఒక్క రూపాయికే వైద్యం చేసే వారని మేమంతా విన్నాం. ఆయన్ను రూపాయి డాక్టర్ అనే వారు. కానీ, ఈ రోజు రూపాయి కూడా అవసరం లేకుండా ఈ రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలందరికీ కూడా వైద్యాన్ని చేయిస్తున్న డాక్టర్ జగన్మోహన్ రెడ్డిగారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఏ కుటుంబం అయినా ఒక్క విషయంలో దేవుడి వైపు చూస్తారు. వారి కుటుంబంలో ఎవరికైనా ఆరోగ్యం బాగోలేనప్పుడు, లేదా ఏదన్నా జరుగబోతుందని భయపడినప్పుడు దేవుడికి చేతులెత్తి నమస్కరిస్తారు. ఎంత పెద్ద కష్టమొచ్చినా, ఎంత పెద్ద జబ్బు వచ్చినా ఈ రాష్ట్రంలో మాత్రం మా జగనన్న ఉన్నారు, మా జగనన్న ఇచ్చిన ఆరోగ్యశ్రీ కార్డు మా జేబులో ఉన్నంతవరకూ మాకేం కాదు అన్న ధైర్యంతో ఈ రాష్ట్ర ప్రజలు బతుకుతున్నారు. వైద్య రంగం కోసం, ఇక్కడే కాదు, ఈ రాష్ట్రంలో చర్చ జరిగినా, ఏ విశ్వవిద్యాలయంలో చర్చ జరిగినా, లేదా ఏ వేదిక పైన చర్చ జరిగినా, అక్కడ పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందిస్తున్నా, వైద్య రంగంలో ఇంత గొప్ప మౌలిక వసతులు కల్పిస్తున్న జగన్మోహన్ రెడ్డిగారి గురించే చర్చిస్తారు. అందులో ఎలాంటి సందేహం లేదని కూడా తెలియజేస్తున్నాను.

మూడు దశాబ్దాలుగా రాని మార్పును వైద్య రంగంలో మూడు సంవత్సరాల్లోనే జగన్మోహన్ రెడ్డిగారు తీసుకొచ్చారు. ఆరోగ్యశ్రీని విస్తరించి 95శాతం ప్రజలకు వర్తించేలా చేసిన ఘనత మన జగన్మోహన్ రెడ్డిగారిదే. గతంలోఆరోగ్యశ్రీలో కేవలం 1000 చికిత్సలు మాత్రమే ఉంటే, ఈ రోజు 2,600ప్రొసీజర్లను వర్తింపజేస్తున్నారు జగన్మోహన్ రెడ్డిగారు.

కుయ్ కుయ్ మంటూ 108 వాహనాలు వెళ్తుంటే మనందరికీ వైఎస్సార్‌గారు గుర్తొచ్చేవారు. అలాంటిది జగన్మోహన్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయ్యాక దాదాపు 1100 అంబులెన్స్‌లను ఒకేసారి తీసుకొచ్చారు. అంతే కాకుండా గ్రామ గ్రామాన హెల్త్ క్లినిక్‌లు తీసుకొచ్చారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకూ 11 టీచింగ్ ఆసుపత్రులు ఉంటే, ఈ రోజు 16 ఏర్పాటు చేస్తున్నారు.

అలాగే నాడు-నేడులో దాదాపు రూ.16,000కోట్లు ఖర్చు చేసి ఆసుపత్రుల రూపురేఖలు మారుస్తున్నారు. ఈ రోజు చరిత్రలో లేని విధంగా, 39,000 మంది డాక్టర్లను, నర్సులను కూడా

నియమిస్తున్నారు. ఇవన్నీ ప్రజల ఆరోగ్య భద్రత కోసమే మన జగనన్న చేస్తున్నారు. ఇన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చి, పరిపాలన అంటే పబ్లిసిటీ కాదు, క్రెడిబిలిటీ అని నిరూపించిన నాయకుడు జగన్మోహన్ రెడ్డిగారు. ప్రజలకు ఏది అవసరమో అది ఇచ్చారు కాబట్టే మన రాష్ట్ర వృద్ధి రేటు, దేశ వృద్ధి రేటు కంటే అధికంగా ఉంది. గతానికి ఇప్పటికి ఎంత మార్పు వచ్చిందో మనం పల్లెల్లోకి, పట్టణాల్లోకి వెళితే స్పష్టంగా కనిపిస్తుంది. నాడు-నేడు అన్నది మన ప్రభుత్వ బ్రాండ్. నాడు ఎలా ఉందో, నేడు ఎలా ఉందో మనం ఆ రెండూ పోల్చి చూసినట్లయితే తెలుస్తుంది. జగనన్న పరిపాలన ఎంత సూపర్‌గా ఉందో ప్రతి ఒక్కరూ తెలుసుకోవచ్చు. నాడు మీరు నారా వారి నయవంచన పాలన చూశారు. కానీ, నేడు జగనన్న నవరత్నాల పాలన మనం చూస్తున్నాము.

నాడు రూ.87,000కోట్లు రైతులకు ఎగ్గొట్టిన పరిపాలన చూస్తే, నేడు రైతుకు భరోసాను ఇచ్చి, పెట్టుబడి నుండి గిట్టుబాటు వరకు అండగా నిలిచిన పరిపాలన చూస్తున్నాము. నాడు బీసీల తోకలను కత్తిరిస్తామన్న అహంకారి పరిపాలన చూస్తే, ఈ రోజు బీసీలకు బ్యాక్‌బోన్‌గా నిలిచిన జగనన్న పరిపాలనను చూస్తున్నాము. నాడు 6,000పాఠశాలలను మూసివేసిన ముఖ్యమంత్రిని చూస్తే, నేడు ఆరున్నర లక్షల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విధంగా నాడు-నేడు ద్వారా పాఠశాలలను ఏ విధంగా తీర్చిదిద్దారనే తీసుకొచ్చిన ముఖ్యమంత్రిని చూస్తున్నాము. నాడు అక్క చెల్లెమ్మలను ముంచేసిన ముఖ్యమంత్రిని చూస్తే, నేడు అక్క చెల్లెమ్మలకు ఆస్తిని, అభయం ఇచ్చి, ఆకాంక్షలను నెరవేర్చిన ముఖ్యమంత్రిని చూస్తున్నాము. నాడు ఆడపిల్లలు పట్టపగలే నడవలేని నయవంచన, నరకాసుర, నారా వారి పాలన చూస్తే, నేడు దిశతో భరోసాను ఇచ్చి ఆడపిల్లలకు ఆత్మ స్థైర్యాన్ని ఇచ్చిన పరిపాలనను చూస్తున్నాము.

నాడు పసి పిల్లలను ఎలుకలు కొరికే ప్రభుత్వాసుపత్రులను చూశాము. కానీ నేడు, పసిపిల్లాడి నుంచి పండు ముదుసలి వరకు ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందుకుంటున్న పరిపాలనను చూస్తున్నాము. నాడు బాబు వస్తే - జాబు వస్తుందని, ఇంటికొక ఉద్యోగం ఇస్తామని ఊదరగొట్టి యువతకు అన్యాయం చేసిన ఊసరవెల్లి ప్రభుత్వం చూశాము. కానీ నేడు మూడు సంవత్సరాల్లో ఆరు లక్షల మందికి ఉపాధి కల్పించిన చేతల ముఖ్యమంత్రిని చూస్తున్నాము. నాడు పక్క రాష్ట్రం నుండి దొంగలా పారిపోయిన Briefed me బాబును చూశాము. కానీ, నేడు పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఫాలో అయ్యేలా inspiration ఇచ్చే ముఖ్యమంత్రిని మనం చూస్తున్నాము.

అధ్యక్షా, వెయ్యి మైళ్ల ప్రయాణం అయినా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుంది. ఈ వెయ్యి రోజుల పాలనతో జగనన్న ప్రతి ఒక్క పేదవాడి జీవితంలో వెలుగును నింపుతాడని చెప్పడానికి గర్వ పడుతున్నాను.

మ.12.30

అధ్యక్షా, మనం అసెంబ్లీ ప్రారంభమయినప్పటి నుంచి చూస్తున్నాం. ఎన్ని ప్రశ్నలు టీడీపీ వాళ్లకు ఉన్నా వాటి గురించి పట్టించుకోకుండా అనవసర రాద్ధాంతం చేస్తూ, మహిళలకు జగన్మోహన్‌రెడ్డి గారు అన్యాయం చేస్తున్నారు, వారి జీవితాలను పాడు చేస్తున్నారన్నట్లుగా వాళ్లు లేనిపోని నీతి మాలిన రాజకీయాలు చేసే ప్రయత్నం మనం చూశాం. జగనన్న ప్రభుత్వంలో మహిళలు ఎంత గొప్పగా గౌరవించబడుతున్నారంటే పదవులలో సగ భాగం ఇవ్వడమే కాదు, పథకాలలో 84శాతం ఇచ్చిన ముఖ్యమంత్రి ఈ దేశంలో ఎవరైనా ఉన్నారంటే అది జగనన్న మాత్రమే అని ఈరోజు ఆడపడుచులంతా గర్వంగా చెప్పగలం. ఇంత గొప్పగా మహిళా సంక్షేమం, భద్రత, గౌరవం అందిస్తున్న ముఖ్యమంత్రి జగనన్న గురించి పారిపోయిన టీడీపీ నాయకులు మాట్లాడుతున్నారు. అసలు మహిళల గురించి మాట్లాడే అర్హత టీడీపీ పార్టీకి, నాయకులకు ఉందా అని వాళ్లను సూటిగా అడుగుతున్నాను. ఎందుకంటే వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు మహిళలకు గౌరవం, రక్షణ ఇవ్వలేదు. ఆర్థిక సహాయం అందించలేదు. రాజకీయంగా ఎటువంటి సపోర్ట్ చెయ్యలేదు. అన్ని రకాలుగా మహిళల జీవితాలను నాశనం చేసి చివరి క్షణంలో పసుపు-కుంకుమ ఇచ్చి ఎలాగైనా మోసం చెయ్యాలనుకున్నారు. ఈరోజు వాళ్లకు సూటిగా చెబుతున్నాను. ఒకరోజు సారా-సారా, మరొకరోజు బ్రాండ్-బ్రాండ్ అంటూ ఇక్కడ ఆర్భాటాలు చేశారు. భజనలు చేశారు, విజిల్స్ వేశారు. వాళ్లను నేను సూటిగా అడుగుతున్నాను. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తొలిసంతకం బెల్టు షాపులు రిమూవ్ చేస్తానని చేశారు. తొలి సంతకం అంటే శిలాశాసనం లాగా ఉండాలి. వైఎస్సార్ గారు తొలి సంతకం ఉచిత విద్యుత్ మీద చేస్తే అది అలా కొనసాగింది. కానీ చంద్రబాబునాయుడు గారు తొలి సంతకం బెల్టు షాపులు రిమూవ్ చేస్తానని చేశారు. కానీ ఆయన పదవి దిగిపోయే రోజుకి 43,000బెల్టు షాపులు ఉన్నాయి. ఎలా బార్లు, బెల్టు షాపులు పెంచారు? గుడి, బడి, హైవే అనేది లేకుండా ప్రజల డబ్బులు లాక్కొని, వారి జీవితాలతో, ఆరోగ్యంతో ఎలా చెలగాటం ఆడారో మనం చూశాం. దాదాపుగా ఐదు సంవత్సరాలలో రూ.75000కోట్ల మద్యాన్ని ఏరులై పారించి ఈరోజు సిగ్గు లేకుండా మేం ఉద్యమం చేస్తామని మాట్లాడుతున్నారు. ప్రజా సమస్యల మీద ఉద్యమాలు చెయ్యడం మనం చూశాం కానీ మందుబాబుల కోసం ఉద్యమాలు చేసే పనికిమాలిన వాళ్లని ఈ తెలుగుదేశం పార్టీలో మాత్రమే చూశామని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా, ఈ రోజు జగనన్నకు, చంద్రబాబునాయుడుకు మధ్య తేడా చూస్తే జగనన్న ప్రజల కోసం ఎలా ఆలోచిస్తారు, చంద్రబాబునాయుడు ఎలా ఆలోచిస్తాడో అర్థమయిపోతుంది. జగనన్న రాష్ట్రంలో 16 మెడికల్ కాలేజీలు తీసుకువస్తే, చంద్రబాబునాయుడు 14 లిక్కర్ ఫ్యాక్టరీలకు అనుమతిచ్చారు. జగనన్న 45,000పాఠశాలలను నాడు-నేడు ద్వారా అందంగా అభివృద్ధి చేస్తుంటే, చంద్రబాబునాయుడు మాత్రం 45,000బెల్టు షాపులను అభివృద్ధి చేశారు. జగనన్న పేదల కోసం 2,600 ప్రొసీజర్లని ఆరోగ్యశ్రీలో చేరిస్తే, చంద్రబాబునాయుడు బీరుని హెల్త్ డ్రింక్‌గా ప్రమోట్ చేసి ఖజానా నింపుకోవాలన్న ప్రయత్నం చేశారనే విషయం మనం గమనించాలి. (బెల్)

అధ్యక్షా, జగనన్న 33శాతం మద్యం షాపులను తగ్గించి మద్య నియంత్రణ కోసం కృషి చేస్తుంటే చంద్రబాబు మాత్రం రోజూ సాయంత్రం అయితే ఒక పెగ్గు వేసి, పేకాట ఆడండి అని ఉచిత సలహా ఇస్తుంటారు. అలాంటి దుస్థితి. నాటు సారా, అక్రమ మద్యంపై ఉక్కు పాదం మోపేందుకు జగనన్న Special Enforcement Bureau (SEB) తీసుకుస్తే చంద్రబాబునాయుడు అయ్యప్ప మాలలు వేసుకుంటే మద్యం అమ్మకాలు తగ్గిపోతున్నాయి, మీరు వేసుకోవద్దని చెప్పే దౌర్భాగ్య స్థితికి దిగజారిపోయారు. అధ్యక్షా, ఈరోజు చంద్రబాబు చీప్ లిక్కర్‌కు బ్రాండ్ అంబాసిడర్ అయితే జగన్మోహన్ రెడ్డి గారు సంక్షేమ పథకాలకు బ్రాండ్ అంబాసిడర్ అని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా, TDPఏదైతే జేబ్రాండ్‌లు అని బయట, లోపల అరుస్తున్నారో వాళ్లకు క్లియర్‌గా చెబుతున్నాను. అవి సీబ్రాండ్‌లు, ఎల్ బ్రాండ్‌లు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): వైండప్ చెయ్యాలి.

శ్రీమతి ఆర్.కె.రోజా (SMT. R.K.ROJA)(నగరి): చంద్రబాబు బ్రాండ్‌లు, లోకేష్ బ్రాండ్‌లు. President medal, Governor Reserve, boom-boom beer ఇవన్నీ తెలుగుదేశం ప్రభుత్వం తెచ్చిందని జగన్మోహన్ రెడ్డి గారు క్లియర్ కట్‌గా సాక్ష్యాలతో సహా చూపించారు. అందుకే President medal, Governor reserve, boom-boom అన్నీ కూడా చంద్రబాబునాయుడు మెడలోనే వెయ్యాలని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. చివరగా Visakha Distilleries అయ్యన్న పాత్రుడివి కాదా? PMK Distilleries యనమల సొంత అల్లుడివి కాదా? Sri Krishna Distilleries ఆది కేశవుల నాయుడివి కాదా? SPY Distilleries ఎస్.పి.వై.రెడ్డిది కాదా? వీరంతా తెలుగుదేశం పార్టీ వాళ్లు కాదా? వీటిని తయారు చేస్తున్నది ఇడుపులపాయలోనా లేక ముడుపులపాయలోనా అని చంద్రబాబునాయుడిని అడుగుతున్నాను. (బెల్)

అధ్యక్షా, నేను ప్రజలకు ఒకటే చెప్పదలుచుకున్నాను. మద్యపానం ఆరోగ్యానికి హానికరం. చంద్రబాబు ఈ రాష్ట్రానికే ప్రమాదకరం. చంద్రబాబు గురించి ఆ రోజుల్లోనే ఎన్టీఆర్ గారు 'గొడ్డు కన్నా హీనం, గాడ్సే కన్నా ఘోరం' అని చెప్పారు. అది ప్రతీ రోజు చంద్రబాబునాయుడు నిరూపించుకుంటూనే ఉంటున్నారు. (బెల్)

ఈ మూడు రాజధానుల గురించి ఎలా ప్రజలందర్నీ తప్పు దారి పట్టించాలని చంద్రబాబునాయుడు ప్రయత్నిస్తున్నాడో మనం చూస్తున్నాం. 29 గ్రామాల ప్రజల కోసం తన సామాజిక వర్గం కోసం ఒక సామాజిక నాయకుడిగా లక్షల కోట్లు పెట్టాలని డిమాండ్ చేసే నాయకుడు ఎక్కడ? ఈ రోజు 26 జిల్లాలు కాబోతున్నాయి ఈ 26 జిల్లాల్లో అన్ని సామాజిక వర్గాల వారికి న్యాయం చెయ్యాలి అని ఆలోచించే నవ సమాజ నిర్మాత ఎక్కడా అని మనం ఒకసారి ఆలోచించాలి. వెయ్యి రోజుల్లో ఇన్ని గొప్ప పనులు చేస్తూ, వికేంద్రీకరణతో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెయ్యాలనుకుంటూ అన్ని వర్గాల వారికి ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తుంటే అది వినలేక, చూడలేక అసెంబ్లీలో నుంచి పారిపోయి ఈరోజు వాళ్లు నోటికి వచ్చినట్టు బయట మాట్లాడడం దురదృష్టకరం అని ఈ సందర్భంగా

తెలియజేసుకుంటున్నాను. ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే ఒకరేమో 160 సీట్లు గెలుస్తారట, ఇంకొకరేమో వ్యతిరేక ఓటు చీల్చకుండా వాళ్లంతా కలిసికట్టుగా ఉంటూ మా సీట్లను తగ్గిస్తామని చెబుతున్నారు. పొత్తులు లేకుండా పోటీ చెయ్యడానికి ధైర్యం లేని ఈ జొన్న పొత్తులన్నీ కూడా జగనన్నను ఓడిస్తారంటే అందరూ నవ్వుకుంటున్నారు. ఈ రోజు మాట్లాడుతున్న ఆ రెండు పార్టీలకు సవాలు చేస్తున్నా. మూతి మీద మీసం ఉన్న ఏ పార్టీ నాయకులైనా సింగిల్‌గా రాగలరా?

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): అమ్మా ప్లీజ్, టైం చూడండి.

శ్రీమతి ఆర్.కె.రోజా (SMT. R.K.ROJA): ఈ పక్క జగనన్న సింహం లాగా సింగిల్‌గా వస్తారు అని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఆ సైడ్ ఉన్న మా బాలయ్య అఖండ, ఆయన బావ అనకొండ, అల్లుడేమో పప్పుండ వీళ్లందరూ అనకొండ, అఖండ, పప్పుండ కలిసి మా బంగారు కొండను ఓడిస్తామని చెబుతున్నారు. దీనికి ప్రజలు రాబోయే ఎన్నికల్లో మిమ్మల్ని గుండ-గుండ చేస్తాం రా,రా బాబు అంటున్నారు. వీళ్ల ధైర్యం ఏమిటంటే ఒకటేమో సోషల్ మీడియాలో బ్రతికేస్తూ డిపాజిట్‌లు రాని పార్టీ, ఇంకొకటి యెల్లో మీడియాను చూసుకుని ఏవేవో ఊహించుకుంటున్న యెల్లో పార్టీ. కానీ మా జగనన్నకు జనమే మీడియా. అన్న జనం కోసం చేసే కార్యక్రమాలు జనం అంతా గమనిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): అమ్మా ప్లీజ్....

శ్రీమతి ఆర్.కె.రోజా (SMT. R.K.ROJA): నక్క జిత్తులు నారా తోళ్లు కప్పుకుని గుంటనక్కలు ఎన్ని వచ్చినా ఎదిరించి నిలిచే దమ్ము టన్నుల-టన్నుల కొద్దీ ఉన్న నాయకుడు మా జగనన్న. మూడు సంవత్సరాలుగా ప్రజల ఆశీర్వాదాలతో, విజయాల స్ఫూర్తితో జగనన్న సాగిస్తున్న ఈ జన రంజక ప్రజా పాలన ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ ప్రజల ఆకాంక్షలకు అప్రాప్రియేట్‌గా ఉన్న ఈ అప్రాప్రియేషన్ బిల్లుకి సంపూర్ణ మద్దతు ఇస్తూ సెలవు తీసుకుంటున్నాను. ధన్యవాదాలు సార్.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

శ్రీ జి. శ్రీనివాస నాయుడు (SRI G.SRINIVAS NAIDU)(నిడదవోలు): ధన్యవాదాలు అధ్యక్షా, ఈ అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి, అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈరోజు రాష్ట్రాన్ని అభివృద్ధి చెయ్యాలి, ప్రజలందరూ సంతోషంగా ఉండేటట్లు చూడాలి, ఆరోగ్యంగా ఉండేటట్లు చూడాలి, ప్రజలకు భద్రత కల్పించాలి వంటి అంశాలతో మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి చక్కటి పాలన జరుగుతోంది. ఇందులో భాగంగా పేదరికం నిర్మూలించాలంటే ఏవో మాటలు చెప్పి ఊరుకోకుండా చేతల్లో చూపించిన మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు. ఒక్క రోజులో దీనిని ఎవరూ చెయ్యలేరు. గడిచిన మూడు సంవత్సరాలు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు సిస్టమేటిక్‌గా లాంగ్ టర్మ్ వ్యూతో రాబోయే పది, ఇరవై సంవత్సరాలలో మన దేశంలోనే నెం.1 రాష్ట్రంగా ఉండాలని ప్రపంచంలోనే

ఒక మోడల్ రాష్ట్రంగా మనల్ని చెప్పుకునేటట్లు జగన్ గారు పాలన చేస్తున్నారు. ఇందులో భాగంగా విద్య గురించి మనందరం కూడా ఎన్నో చర్చలు చెయ్యడం జరిగింది.

మ.12.40

అధ్యక్షా, మా నియోజకవర్గాల్లో ప్రైవేటు స్కూల్స్ నుంచి ప్రభుత్వ స్కూళ్లలో చేరతామని పిల్లలు మాకు చెప్పినప్పుడు నిజంగా మేమందరం మన రాష్ట్రంలో ఒక నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు ఎన్ని మార్పులు తీసుకురాగలిగారు అన్నది చూసి మేమందరం ఆశ్చర్యపోతున్నాం. పిల్లలందరూ చదువుకోడానికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, వారికి ఆర్థికంగా సహాయం ఉండాలని అమ్మ ఒడి లాంటి పథకాలు, విద్యా కానుక, విద్యా దీవెన, వసతి దీవెన లాంటి ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టడం జరిగింది. వీటన్నింటి ద్వారా తల్లిదండ్రుల మీద ఎటువంటి ఆర్థిక భారం లేకుండా పిల్లలను చదివించుకోవడానికి అవకాశం కలిగింది. GER (Gross Enrolment Ratio) రేషియో గత రెండు, మూడు సంవత్సరాల్లోనే 34 శాతం నుండి దాదాపుగా 50 శాతం వరకు పెరిగింది. అంటే ఇంటర్మీడియట్ పిల్లలు డ్రాపవుట్ కాకుండా వారందరూ డిగ్రీల్లో చేరారు. పరిపాలన అంటే ఇదే, అభివృద్ధి అంటే ఇదే అని నేను పూర్తిగా నమ్ముతున్నాను.

అధ్యక్షా, సంక్షేమ కార్యక్రమాలే కాదు, పర్మినెంట్ డెవలప్‌మెంటు కూడా జరుగుతున్నది. నాడు నేడు కార్యక్రమం ద్వారా స్కూళ్లల్లో ఏ విధంగా మార్పులు వచ్చాయో కళ్లారా ప్రజలందరూ చూస్తున్నారు. Right to Education నుండి, Right to Education in English Medium నుండి Right to Quality Education in English Medium అని తీసుకుని రావడం నిజంగా గొప్ప విషయం. స్కూల్‌లో టీచర్లే కాదు, ప్రతీ స్కూలులో సబ్జెక్టు టీచర్స్ కూడా ఉండేటట్లు ఈరోజు ఏర్పాటు చేయడం జరిగింది. ఆరోగ్యం గురించి మాట్లాడితే నాడు నేడు కార్యక్రమం లాగే ఈరోజు హెల్త్ క్లినిక్స్, పీహెచ్‌సీలు, ఏరియా ఆసుపత్రులు, సీహెచ్‌సీలు అన్నిచోట్లా అవసరమైన డాక్టర్లు, సిబ్బంది, నర్సులు, మెడికల్ ఎక్విప్‌మెంటు అన్ని ఏర్పాటు చేశారు. ఈరోజున ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటే ఎవరికీ ఏ అనుమానం లేకుండా వారికి మంచి చికిత్స జరుగుతుందని వారికి నమ్మకం కలిగించి అక్కడ పూర్తి వైద్యం జరిగేలా ఈరోజు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆరోగ్యశ్రీ గురించి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు వారి స్పీచ్‌లలో చాలాసార్లు చెప్పడం జరిగింది. ఆరోజు రాజశేఖర్‌రెడ్డి గారు ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీని గత తెలుగుదేశ ప్రభుత్వ పాలనలో వారు నీరుగార్చి ఏవైతే వ్యాధులు ఆరోగ్యశ్రీ కింద కవర్ అవుతాయో అవన్నీ క్రమంగా తగ్గించుకుంటూ వచ్చి కేవలం వెయ్యి వ్యాధులు మాత్రమే అందులో ఉండేలా చేశారు. ఈరోజు మన ముఖ్యమంత్రి గారు 2,600 వ్యాధులు దానిలో కవర్ అయ్యేలా ఎవరు ఎప్పుడు ఆసుపత్రికి వెళ్లినా వారికి పూర్తిగా చికిత్స జరిగేటట్లు, ఆపరేషన్ జరిగేటట్లు ఏర్పాటు చేశారు.

అధ్యక్షా, ఎవరికైనా ఆపరేషన్ జరిగినప్పుడు వారు పనులలోకి వెళ్లలేకపోతే వారు ఇంట్లో ఉన్నా సరే, వారికి ఆర్థికంగా ఇబ్బంది లేకుండా ఆరోగ్య ఆసరా పెట్టడం జరిగింది. ఇవన్నీ ఒక మంచి మనసున్న

మనిషి ఆలోచనలు. పేద ప్రజలు ఏ విధంగా ఇబ్బంది పడతారు, మనం వాళ్లను ఏ విధంగా ఆదుకోవాలని ఎప్పుడూ మన ముఖ్యమంత్రి గారు ఆలోచన చేస్తూ వారికి ఏమి అవసరాలున్నాయో తెలుసుకుంటూ మనమెవరం చెప్పినా చెప్పకపోయినా ప్రవేశ పెట్టిన పథకాలన్నింటికీ కూడా బడ్జెట్ కేటాయింపు జరుగుతున్నది. అభివృద్ధి దేశాలని అంటుంటాం. నేను అమెరికాలో ఉండి చదివినప్పుడు ప్రైవేటు స్కూల్స్‌కి, పబ్లిక్ స్కూల్స్‌కి తేడా చూస్తూ ఉండే వాళ్లం. చాలా చోట్ల ప్రభుత్వ స్కూళ్లన్నీ ప్రైవేటు స్కూళ్ల కంటే మెరుగ్గా ఉంటాయి. మా నాన్న గారు జి.ఎస్.రావు గారు ఎంఎల్ఏగా ఉన్నప్పటి నుంచీ నేను ఆయనతో తిరిగేవాడిని. అప్పుడు నేను ఈ స్కూల్స్, హాస్పిటల్స్ చూసి వీటిల్లో మార్పు రాదా, మిగతా దేశాలన్నింటిలో చక్కగా ఆసుపత్రులు, స్కూల్స్, రోడ్ ట్రాన్స్‌పోర్టు అన్ని రంగాలలో ప్రభుత్వం కూడా ప్రైవేటు ఇన్‌స్టిట్యూషన్స్ కన్నా చక్కగా నడుపుతున్నారు. మన దేశంలో అలాంటి అవకాశం ఎప్పుడు కలుగుతుందా అని చూసేవాళ్లం. అదృష్టవశాత్తూ నేను ఎంఎల్ఏగా గెలిచిన వెంటనే మన జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలోనే ఈ మార్పులన్నీ ఈరోజు చూస్తున్నాం. ఇలాంటి మార్పులన్నీ చూస్తున్నందుకు నేను ఎంతో అదృష్టవంతుడిని.

అధ్యక్షా, వ్యవసాయం అంటేనే గత పాలనలో చంద్రబాబు నాయుడు గారు చాలా వ్యతిరేకంగా ఉండేవారు. వ్యవసాయం దేనికి, అందరం కంప్యూటర్ ముందు కూర్చుంటేనే పనులు అయిపోతాయని ఆయన ఊహల్లో ఉండేవారు. కానీ మన రాష్ట్రంలో దాదాపుగా 65 నుంచి 70 శాతం ప్రజలు ఇప్పటికీ వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలపైనే ఆధారపడి ఉన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతు భరోసా అందిస్తున్నారు. సున్న వడ్డీ రుణాలు, వై.ఎస్.ఆర్.అగ్రి టెస్టింగ్ ల్యాబ్స్, ప్రతి రైతూ ఆశించేది పంట పండిస్తాను, మంచి దిగుబడి రావాలి, మంచి నాణ్యత ఉండాలి అని. అన్నీ వచ్చాక కూడా వారికి రేటు లేకపోయినా దానిని మార్కెట్ చేసుకోలేక పోయినా మధ్యలో ఉన్న మిడిల్ మేన్ కమీషన్ ఏజెంట్స్ ద్వారా మోసపోయి వారికి రావలసిన డబ్బు వారికి రావడం లేదు. ఇవన్నీ మన ముఖ్యమంత్రి గారు గుర్తించి ఈరోజు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఏ రైతూ ఒక్క రూపాయి కూడా మోసపోకుండా అక్కడ ఏదైతే కనీస మద్దతు ధర ఉందో అవన్నీ రైతు భరోసా కేంద్రాల్లో డిస్‌ప్లే చేసి వారందరికీ తెలిసేటట్లుగా చేసి ఆ రేటు ఇప్పించేటట్లు మన ముఖ్యమంత్రి గారు చూస్తున్నారు. గతంలో కనీస మద్దతు ధర అంటే కొంత మంది రైతులకి తెలిసేది కాదు. నేను మామూలుగా వెళ్లి రైతులని ఈరోజు కనీస మద్దతు ధర ఎంత ఉందని అడిగితే వారికి తెలిసేదే కాదు. ఆ విధంగా తెలియకుండా చేసేవారు అక్కడ కమీషన్ ఏజంట్లు, కొంత మంది నాయకులు. అక్కడ తెలుగుదేశం పార్టీ నాయకులు దానిమీదే జీవించారు. అలా కాకుండా ఏ రైతూ మోసపోకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా అన్ని సౌకర్యాలు వాళ్లకు కలిపిస్తూ మంచి పంట వచ్చి మంచి ధర వచ్చేటట్లు వారందరూ ఆర్థికంగాఅభివృద్ధి చెందేటట్లు జగన్‌గారు ఎంతో కృషి చేస్తున్నారు. ఇవన్నీ ఏర్పాట్లకు ఈరోజు బడ్జెట్‌లో కేటాయింపు జరుగుతున్నది. సంక్షేమ పథకాలు ఎన్నో రాష్ట్రంలో ఉన్నాయి. సంక్షేమ పథకం కింద ఏదన్నా బడ్జెట్‌లో డబ్బు కేటాయించారంటే మన ముఖ్యమంత్రి గారు పూర్తిగా ఆ డబ్బంతా ఖర్చు పెట్టేటట్లు చూస్తారు.

అధ్యక్షా, గత తెలుగుదేశ ప్రభుత్వ కాలంలో మాయమాటలు చెబుతూ మోసపూర్వకంగా బడ్జెట్ కేటాయింపుల్లో పెద్ద పెద్ద నెంబర్లు చూపిస్తూ ఖర్చు పెట్టేది మాత్రం అందులో 50 శాతం కూడా ఉండేది కాదు. ఉదాహరణకు 2018-19 సంవత్సరంలో సంక్షేమానికి వారు కేటాయించింది ఆరోజు తెలుగుదేశం ప్రభుత్వం వారి బడ్జెట్‌లో రూ.6448 కోట్లు కానీ ఖర్చు పెట్టింది కేవలం రూ.2198 కోట్లు మాత్రమే. అంటే 34 శాతం డబ్బు మాత్రమే సంక్షేమానికి ఖర్చు పెట్టారు. మిగతా డబ్బు బడ్జెట్‌లో పేపర్‌కే అంకితమైపోయింది. బీసీల సంక్షేమం కోసం ఆరోజు రూ.4513 కోట్లు కేటాయిస్తే కేవలం రూ.2270 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. అంటే అది 50 శాతం మాత్రమే.

మ.12.50

అలాగే మైనారిటీ సంక్షేమానికి గత ప్రభుత్వ హయాంలో కేటాయింపులు చేసిన బడ్జెట్‌లో 60 శాతం మాత్రమే ఖర్చు చేశారు. కానీ ఈరోజు మన ప్రభుత్వ హయాంలో బడ్జెట్ ప్రవేశపెట్టి ప్రభుత్వ శాఖలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించిన విధంగానే కేటాయింపు చేసి ప్రతి రూపాయి ప్రజాసంక్షేమం కోసం ఖర్చు పెడుతున్న పరిస్థితిని మనం చూస్తున్నాం. 2021-22 సంవత్సరానికి గాను సంక్షేమానికి రూ.8,156.00 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. ఇప్పటికే రూ.7,128.00 కోట్లు ఖర్చుచేశారు. ఇంకా మార్చి మాసం పూర్తి కాలేదు. కేటాయింపులు జరిగిన మేరకు మిగతా సొమ్ము ఖర్చు అయ్యే అవకాశం ఉంది.

అధ్యక్షా, బీసీ సంక్షేమం కోసం రూ.12,387.00 కోట్లు కేటాయించగా అందులో ఇప్పటికే రూ.10,900.00 కోట్ల వరకు ప్రభుత్వం ఖర్చు చేసింది. అదే విధంగా మైనారిటీ సంక్షేమం కోసం రూ.1,434.00 కోట్లు బడ్జెట్‌లో కేటాయింపులు జరగ్గా అందులో ఇప్పటికే రూ.1,240.00 కోట్లు ఖర్చు చేశారు. అంటే మన ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించిన మొత్తంలో దాదాపు 90 శాతం నిధులు ప్రజల కోసం, వారి సంక్షేమం కోసం పూర్తిగా ప్రతి రూపాయి ఖర్చు అయ్యేట్టుగా చూస్తుంది. వాస్తవంగా ట్రాన్స్‌పరెంట్‌గా, చిత్తశుద్ధితో ప్రజల సంక్షేమం కోసం మన ప్రభుత్వం పని చేస్తోంది. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు మనం ఏదైతే చెప్పామో ఆ ప్రకారంగా మనం అధికారంలోకి వచ్చాం కాబట్టి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలనే దృక్పథం ఉన్న నాయకుడు మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ప్రజలకిచ్చిన మాట తప్పకూడదనే ఆలోచన కల్గిన నాయకుడు మన ముఖ్యమంత్రి గారు. నాయకుడికి ఉండాల్సిన లక్షణం అది.

గత ప్రభుత్వ హయాంలో మాదిరిగా బడ్జెట్‌లో కేటాయింపులుచేసి సక్రమంగా బడ్జెట్‌ను ఖర్చుచేయని సందర్భాన్ని మనం చూశాం. ముందుచూపుతో బడ్జెట్‌ను కేటాయించి, ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి తదనుగుణంగా కేటాయించిన బడ్జెట్‌ను ఖర్చు చేసింది మన ప్రభుత్వ హయాంలోనేనని గర్వంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం వంటి రంగాలతో పాటు మహిళా సాధికారత కోసం గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా ప్రతి సంవత్సరం

దాదాపు రూ.6,500.00 కోట్లు అక్క చెల్లెమ్మల బ్యాంకు ఖాతాకు నేరుగా Direct Benefit Transfer స్కీమ్ ద్వారా మొత్తాన్ని చేరుస్తున్నారు. అదేవిధంగా వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ కాపు నేస్తం పథకాలతో పాటు ఈమధ్యే ప్రవేశపెట్టిన వైఎస్సార్ ఇ.బి.సి. నేస్తం పథకం ద్వారా అర్హులైన మహిళలందరికీ సొమ్ము వారి ఖాతాలకు జమ అవుతుంది. అదే విధంగా ప్రభుత్వం సామాజిక భద్రత కోసం పెన్షన్ రూ.2,500/-ల చొప్పున అర్హులైన వారందరికీ అందిస్తోంది. గత ప్రభుత్వంలో రూ.1,000/- లు మాత్రమే పెన్షన్ క్రింద లబ్ధిదారుడికి అందేది. ప్రజలకు మాయమాటలు చెబుతూ, ప్రజలను మాయచేయడం కోసం ఎన్నికలకు కేవలం ఒకటి, రెండు నెలల ముందు మాత్రమే పెన్షన్ మొత్తాన్ని చంద్రబాబు నాయుడు గారు పెంచారు. మన నాయకుడు ఎన్నికల్లో ప్రజలకిచ్చిన మాట ప్రకారం పెన్షన్ మొత్తం పెంచడమే కాకుండా గ్రామ వాలంటీర్ల ద్వారా ప్రతి నెల మొదటి తారీఖునే అర్హులైన వారందరికీ పెన్షన్ సొమ్ము అందేట్టుగా చూస్తున్నారు. పెన్షన్‌తో పాటు వైఎస్సార్ నేతన్న నేస్తం, వైఎస్సార్ మత్స్యకార భరోసా వంటి అనేక పథకాల ద్వారా పెద్దయెత్తున గౌరవ ముఖ్యమంత్రి గారు నిరుపేదలకు మంచి చేకూరుస్తున్నారు. రాష్ట్రంలో సుమారు 62 లక్షల మందికి ప్రతి నెల పెన్షన్ అందుతుంది. నెలకు దాదాపు రూ.1,600.00 కోట్లు కేవలం పెన్షన్ క్రింద ప్రభుత్వం ఖర్చు చేస్తోంది.

అధ్యక్షా, మన బడ్జెట్‌లో పెన్షన్ కానుక క్రింద రూ.17 వేల కోట్లను ప్రభుత్వం కేటాయింపులు చేయగా గత ప్రభుత్వ కాలం నుంచి ఇప్పటి వరకు రూ.16,800.00 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసింది. అదే విధంగా రైతు భరోసా క్రింద రూ.3,850.00 కోట్లు బడ్జెట్ ఎస్టిమేట్స్ ఉండగా, ఇప్పటికే రూ.3,830.00 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసింది. కేటాయించిన మొత్తాన్ని ప్రభుత్వం కచ్చితంగా పేద ప్రజల సంక్షేమం కోసం ఏయే రంగానికి ఏ మేరకు ఖర్చు చేయాలో ఆ ప్రకారం నిర్దేశించుకున్న విధంగా ఖర్చు చేస్తోంది. ఇవన్నీ సాధ్యపడుతున్నాయంటే గౌరవ ముఖ్యమంత్రి గారి దూరదృష్టి వల్లే. ప్రజలకు వారు ఏ మాట ఇస్తారో, ఇచ్చిన మాటకు నిలబడే వారు మన నాయకుడు. ప్రజల సంక్షేమం కోసం, ప్రతి నిరుపేద కుటుంబం అభివృద్ధి చెందాలి, పేదలకు ఎటువంటి కష్టం రాకుండా ప్రభుత్వం అండగా ఉండాలనే నేపథ్యం గౌరవ ముఖ్యమంత్రి గారికి ఉండటం వల్లే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. కొవిడ్ లాంటి కష్టకాలంలో కూడా ఏ కుటుంబానికి మన రాష్ట్రంలో ఇబ్బంది లేకుండా నేరుగా పేదలకు డబ్బు చేర్చిన ఘనత మన ముఖ్యమంత్రి గారిది. దేశంలోనే కాదు, ప్రపంచంలోనే గౌరవ ముఖ్యమంత్రి గారు కొవిడ్ సమయంలో చూపిన చొరవను కొనియాడుతున్నారు.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారి పాలనలో మున్ముందు రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతుందన్న పూర్తి నమ్మకం, విశ్వాసం మాకు ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు మున్ముందు కూడా మరింత సమర్థవంతంగా చాలా కాలం పాటు పనిచేయాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారు. ఎప్పటికీ వారే ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రజలు అర్థిస్తున్నారు. మనం, మన కుటుంబం, మన పిల్లలందరూ ఆరోగ్యంగా,సంతోషంగా ఉండాలంటే జగన్మోహన్ రెడ్డి గారి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే అది సాధ్యపడుతుందని ప్రజలు పూర్తిగా విశ్వసిస్తున్నారు. ఇవన్నీ మనం

ఏదో కథల్లాగా చెప్పుకోవడం లేదు. గౌరవ ముఖ్యమంత్రి గారి సమర్థవంతమైన పాలనను ప్రజలు ప్రత్యక్షంగా చూశారు. గతంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా పనిచేసిన రోజుల్లో ఏరోజు కూడా ప్రజల సంక్షేమంపై దృష్టి సారించలేదు, సంక్షేమాన్ని వారు విస్మరించారు. పేద ప్రజలను దూరంపెట్టే ఆలోచనతో మాత్రమే వారి హయామంతా గడచింది. కార్పోరేట్ సంస్థలకు మేలు చేకూర్చే పనులను వారి హయాంలో చేశారు. స్వలాభం కోసమే గత ప్రభుత్వ పాలన ఉండేది. చంద్రబాబు నాయుడు గారు కేవలం వారి కుటుంబ లాభం కోసమే పనిచేశారు తప్ప ప్రజల కోసం కాదు. వారి హయాంలో రాష్ట్రంలో పేదల సంక్షేమం గురించి ఆలోచన చేసిన సందర్భమేదీ లేదు. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు రాబోయే రోజుల్లో ప్రజల కోసం మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తూ తద్వారా మన దేశంలోనే రాష్ట్రాన్ని మొదటి స్థానానికి చేరుస్తారనే నమ్మకం, విశ్వాసం మాకు ఉంది. అటువంటి కార్యక్రమాలు జరుగుతాయనడానికి 2022-23 లో కేటాయించిన బడ్జెట్ అంకెలే నిదర్శనం. కచ్చితంగా ఏ రంగానికి ఏ మేరకు కేటాయింపులు జరగాలో, ప్రభుత్వం ముందు ఉన్న లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి. నిర్దేశించుకున్న కార్యక్రమాల అమలుకు తగ్గట్టుగా బడ్జెట్ కేటాయింపు జరిగింది. తద్వారా రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందనే విషయాన్ని తెలియపర్చుకుంటూ చక్కటి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన గౌరవ ముఖ్యమంత్రి గారికి, అదే విధంగా ఆర్థిక శాఖ మంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తప్పకుండా ఈ బడ్జెట్‌కు యావత్తు రాష్ట్ర ప్రజలందరూ తమ మద్ధతునిస్తారని తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. థ్యాంక్యూ.

శ్రీ రాపాక వరప్రసాద రావు (SRI RAPAKA VARAPRASADA RAO)(రాజోలు): అధ్యక్షా, అప్రొప్రియేషన్ బిల్లుపై మాట్లాడే అవకాశం కలుగజేసినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా రూ.2.56 లక్షల కోట్ల బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. బడ్జెట్‌ను ప్రవేశపెట్టడమనేది ప్రతి సంవత్సరం జరిగే ఆనవాయితే. కానీ ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తరవాత ఆ మేరకు అమలుచేసే చిత్తశుద్ధి ఉన్న నాయకుడు ఉండాలి. ఇవాళ దాన్ని అమలుచేయగల సామర్థ్యం, చిత్తశుద్ధి గౌరవ ముఖ్యమంత్రి గారి వెయ్యి రోజుల పాలనలో మనం చూశాం. ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో కేటాయింపులు చేసిన మేరకు ప్రతి పైసా కూడా పేదలకు చేరే విధంగా, ఒక్క పైసా కూడా వృథా కాకుండా పేదల సంక్షేమానికి ఖర్చు చేసే విధానంతో గౌరవ ముఖ్యమంత్రి గారు ముందుకుపోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో దళారీ వ్యవస్థ ఉండేది. ఏదేని ఒక సంక్షేమ కార్యక్రమం గానీ, అభివృద్ధి కార్యక్రమం గానీ జరుగుతుంటే మధ్యలో దళారులు ఉండేవారు. పేదల కోసం ఒక్క రూపాయి ఖర్చు చేస్తే యాభై పైసలు మాత్రమే పేదలకు చేరేది, మిగతా యాభై పైసలు దళారులు పంచుకోవడానికే సరిపోయేది. కానీ ఇవాళ ఒక్క రూపాయి పేదలకు కేటాయిస్తే , కేటాయించిన రూపాయి నేరుగా లబ్ధిదారుడి ఖాతాకు పోతుంది. ఒక్క పైసా కూడా వృథా కాకుండా లబ్ధిదారుడికి చేరిన కారణంగా లబ్ధిదారుడు లబ్ధిపొందుతున్నాడు.

అలాగే ఇది సంక్షేమ ప్రభుత్వం. అనేకమైన సంక్షేమ కార్యక్రమాలను అమలు జరుపుతూ, అది కూడా మధ్యవర్తులు లేని, బ్రోకర్లు లేని పాలన చేస్తూ, ప్రభుత్వం ఒక రూపాయి ఖర్చు పెడితే, అందులో ఒక్క పైసా కూడా వృధా కాకుండా ప్రజలకు చేరే విధంగా ఇవాళ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం పనిచేస్తోంది. అలాగే ఎన్నో కార్యక్రమాలను ప్రభుత్వం పేదల కోసం నిర్వహిస్తోంది.

మ.1.00

అధ్యక్షా, ముఖ్యంగా అమ్మ ఒడి పథకం గురించి చెప్పాలి. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి మంచి విద్యను అందించాలనేదే జగన్మోహన్ రెడ్డి గారి ఆలోచన. అందరూ చదువుకుంటే సంస్కారం, విజ్ఞానం పెరగడమే కాక ఎవరి కాళ్లపై వారు నిలబడగలరనే మంచి ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు విద్యారంగానికి ఎక్కువ నిధులను కేటాయిస్తున్నారు. మా ఊరిలోనే కొంతమంది పిల్లలు పాఠశాలకు వెళ్లకుండా కాగితాలు ఏరుకుంటూ ఉంటారు. వారికి తరతరాల నుంచి చదువు లేదు. అమ్మ ఒడి పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత ఎప్పుడూ పాఠశాలకు వెళ్లని అటువంటి పిల్లల్ని తల్లి స్వయంగా తీసుకు వెళ్లి పాఠశాలలో చేర్పించింది. జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన అమ్మ ఒడి పథకం అటువంటి పేద వారిని ఆకర్షించింది. నాడు-నేడు కార్యక్రమం ద్వారా ఏ విధంగా ప్రభుత్వ పాఠశాలలను నేటి ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేయడం జరిగిందో ఒకసారి ఆ పాఠశాలలకు వెళితే మనకు తెలుస్తుంది. ఈ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ఎంతో సర్వాంగ సుందరంగా తయారు చేయడం జరిగింది. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో చెట్ల కిందనే పాఠాలు బోధించే పరిస్థితి ఉండేది. నేటి పాఠశాలల్లో చక్కటి బెంచీలు, బ్లాక్ బోర్డులు, గ్రీన్ చాక్ పీస్‌లు, మంచి క్లాసు రూములు, టాయిలెట్లు ఉన్న మంచి వాతావరణాన్ని మనం చూడవచ్చు. రామేశ్వరంలో నేను ఒక పాఠశాలను సందర్శించాను. ఆ పాఠశాలలో టాయిలెట్స్‌ను చాలా అందంగా తయారు చేయడం జరిగింది. ఆ విధంగా పాఠశాలల్లో టాయిలెట్స్‌ను మనం ఎక్కడా చూడము. పిల్లలందరికీ మంచి విద్యను అందించాలనే జగన్మోహన్ రెడ్డి గారి ఆలోచనను నిజంగా మెచ్చుకోవాలి. పిల్లలు ఇంటికి వచ్చాక మళ్లీ పాఠశాలకు వెళ్లిపోవాలనే ఆకర్షణను ఆయన కలగజేయడం జరిగింది. నాడు-నేడు కార్యక్రమం రెండవ దశలో ఎక్కడైతే పాఠశాల భవనాలు లేవో అక్కడ పాఠశాల భవనాలు మంజూరు చేయడం జరిగింది.

అధ్యక్షా, గతంలో ఎస్సీ కార్పొరేషన్ నుండి లోన్లు ఇచ్చేవారు. ఎవరైతే శాసనసభ్యులు లేదా మంత్రులతో పైరవీలు చేయించుకుంటారో వారికి మాత్రమే ఆ లోన్లు వచ్చేవి. ఆ లోన్ల ద్వారా వచ్చే సబ్సిడీలో సగం మొత్తం బ్రోకర్లకు వెళ్లిపోయే పరిస్థితి ఉండేది. ఎస్సీలు గానీ, బీసీలు గానీ తమకు లోన్లు వస్తాయని ఏనాడూ ఊహించలేదు. అటువంటి అడగని వారికి కూడా రూ.18,750లు నేరుగా వారి ఖాతాల్లోకి బదిలీ చేయడం జరుగుతోంది. మహిళలు వ్యాపారం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే జగన్మోహన్ రెడ్డి గారి ఆలోచనను నిజంగా మనమంతా మెచ్చుకోవాలి. అటువంటి మంచి ఆలోచనలు గొప్ప వారికి మాత్రమే వస్తాయి. ఇటువంటి ఎన్నో కార్యక్రమాలు నేడు రాష్ట్రంలో జరుగుతున్నాయి.

అధ్యక్షా, మత్స్యకారులకు గతంలో వేట విరామ సమయంలో రూ.4వేలు ఇచ్చేవారు. ఆ మొత్తాన్ని నేడు రూ.10వేలకు పెంచడం జరిగింది. ఎవరైనా మత్స్యకారులు వేటకు వెళ్లి ప్రమాదవశాత్తూ చనిపోతే వారికిచ్చే ఎక్స్‌గ్రేషియాను రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచడం జరిగింది. గతంలో రూ.6.03పైసల డీజిల్ సబ్సిడీ కోసం 6 నెలలపాటు నాయకుల చుట్టూ తిరగవలసి వచ్చేది. నేడు ఆ సబ్సిడీని రూ.9లకు పెంచడం జరిగింది. నేడు పెట్రోల్ బంకులో మత్స్యకారులు డీజిల్ కొట్టించగానే లీటరుకు రూ.9ల చొప్పున ఆదా అవుతోంది. మత్స్యకారులు వేటకు వెళ్లినపుడు ఉప్పు నీటిలో ఎక్కువసేపు ఉండడం వల్ల 50 సంవత్సరాల వయస్సు వచ్చే నాటికే వారికి పనిచేసే పరిస్థితి ఉండదు. కాబట్టి వారందరికీ 50 సంవత్సరాలకే పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది.

అధ్యక్షా, దివంగత నేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఆనాడు పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ, 108 మరియు 104 సేవలను అందుబాటులోకి తీసుకుని రావడం వల్ల ఎంతోమంది ప్రాణాలు కాపాడడం జరుగుతోంది. గత ప్రభుత్వంలో ఆ వాహనాలన్నీ మూలన పడ్డాయి. ఎక్కడైనా ప్రమాదం జరిగితే అక్కడ ప్రాణాలు పోయే పరిస్థితి వచ్చినా ఎవ్వరూ 108 వాహనాలను పట్టించుకున్న పరిస్థితి లేదు. దివంగత నేత బిడ్డ జగన్మోహన్ రెడ్డి గారు వచ్చి మళ్లీ కొత్త వాహనాలను తెచ్చి 108 సేవలకు పూర్వవైభవం తీసుకువచ్చి ప్రజల ప్రాణాలు కాపాడడం జరుగుతోంది. గతంలో గుండెజబ్బు వస్తే వైద్యం చేయించుకునే పరిస్థితి పేదవాడికి లేదు. డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఆనాడు ఆరోగ్యశ్రీ పథకం తీసుకువచ్చి అందరికీ వైద్యం చేయించడం జరిగింది.

అధ్యక్షా, ఇటీవల వ్యాపించిన కొవిడ్ వ్యాధి వల్ల అనేకమంది పేదల ప్రాణాలు గాలిలో కలిసిపోతుంటే కొవిడ్-19 వ్యాధిని ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన ఘనత జగన్మోహన్ రెడ్డి గారికే దక్కుతుంది. ఆరోగ్యశ్రీ పథకంలో కొవిడ్‌ను చేర్చకపోతే రూ.4లక్షలు లేదా రూ.5లక్షల వరకూ ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉండేది. పేదవాడికి రూ.4లక్షలు స్వంతంగా ఖర్చు పెట్టుకునే పరిస్థితి లేదు. కొవిడ్ వ్యాధి సోకినా వారంతా నేడు ప్రాణాలతో నిలబడ్డారంటే గౌరవ ముఖ్యమంత్రి గారు కొవిడ్‌ను ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చడమే ప్రధాన కారణమని చెప్పవచ్చు.

అధ్యక్షా, అగ్రవర్ణాల్లో ఉన్న పేదలకు సుమారు రూ.590కోట్లు కేటాయించడం జరిగింది. ఎవరైనా ఒక మంచి కార్యక్రమం చేస్తే ఆ కార్యక్రమం గురించి తప్పకుండా చెప్పుకోవాలి. గతంలో ఒక తాలూకా ఆఫీసుకు ఏదైనా పని మీద వెళ్లాలంటే ఒక రోజు సమయం పట్టేది. అటువంటి పరిస్థితి నుంచి మండల వ్యవస్థను ప్రవేశపెట్టి స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు పరిపాలనను ప్రజలకు చేరువగా తీసుకువస్తే, నేడు జగన్మోహన్ రెడ్డి గారు పరిపాలనను పూర్తిగా గ్రామాల్లోకి తీసుకు రావడం జరిగింది. డైరెక్టుగా గ్రామ లేదా వార్డు సచివాలయానికి వెళ్లి లబ్ధిదారులు ఒక దరఖాస్తు పెట్టుకుంటే సంబంధిత వాలంటీర్లే అన్నీ చూసుకోవడం జరుగుతోంది. అటువంటి గొప్ప వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టిన జగన్మోహన్ రెడ్డి గారికి మీద్వారా నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గతంలో నేను మూడు సార్లు సర్పంచ్‌గా పనిచేశాను. మా ఊరిలో ఆనాడు ఒక భవనం నిర్మించాలంటే ఎక్కడా గ్రాంట్లు ఉండేవి కాదు. నేడు గ్రామాల్లో ఎక్కడ చూసినా నాలుగైదు ప్రభుత్వ భవనాలు కనపడతాయి. కొన్ని పెద్ద గ్రామాల్లో 16 భవనాలు కూడా ఉన్నాయి. రాజోలు హెడ్‌క్వార్టర్‌లో ఒకే గ్రామంలో 16 భవనాలు ఉన్నాయి. అదే విధంగా, నేటి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలు, సచివాలయ వ్యవస్థ, వెల్‌నెస్ సెంటర్లు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పేదలకు ఎంతో మేలు జరుగుతోంది.

అధ్యక్షా, గతంలో పుంతల్లో గానీ, కాలువ గట్టు మీద గానీ మిగులు భూమి ఉంటే ఆ భూమిని పేదలకు ఇళ్ల పట్టాలుగా ఇచ్చేవారు. దివంగత నేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు గతంలో రైతుల వద్ద జిరాయితీ భూములను కొనుగోలు చేసి పేదలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

మ.1.10

జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వస్తే 25 లక్షల ఇళ్లు ఇస్తానని చెప్పడం జరిగింది. కాని ఇవ్వడం మొదలు పెట్టిన తరువాత 31 లక్షల ఇళ్ల స్థలాలు ఇచ్చి పేద ప్రజలందరికీ నీడను ఏర్పాటు చేయడం జరిగింది. ఇల్లు లేక అద్దె ఇంటిలో ఉంటున్న పేదలకు సొంత స్థలాలు ఏర్పాటు చేశారు.

ఇంటి రుణాలు ఇప్పించడం కూడా జరుగుతోంది. ఏ రాష్ట్రంలోనూ ఇటువంటి కార్యక్రమం లేదు. మన రాష్ట్రంలోనే జరుగుతోంది. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూడా పేద ప్రజల్ని ఆదుకోవాలన్న ఆలోచన మన నాయకుడికి ఉంది కాబట్టే మన రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. ప్రతిపక్ష సభ్యుల వైఖరి చూస్తే ఒక పక్క సభ జరుగుతుంటే వారు రాజకీయం చేసున్నారు. ప్రజా సమస్యల్ని చర్చిద్దామని కనీసం ప్రజల గురించి మాట్లాడదామన్న ఆలోచన లేదు. సభకు వచ్చి రోజా సారా, సారా అంటున్నారు. మమ్మల్ని సస్పెండ్ చేయండి వెళ్లిపోతామంటున్నారు. అది ఎంత దారుణమో చెప్పండి, ప్రజలు వారికి ఎందుకు ఓట్లు వేశారో ఏమో! అధ్యక్షా, అధికారం అనేది ఒక పక్షానికే ఉంటుంది అది ప్రజలు ఇచ్చిన పక్షానికే ఉంటుంది. అది ఏ పక్షం అయినా కావచ్చు. ప్రతిపక్షాల పాత్ర నిర్మాణాత్మకంగా ఉండాలి. ప్రజలకు చేరువగా ఉండాలి. అలా కాకుండా కేవలం వీరు అల్లరి చేయడానికి అసెంబ్లీకి వస్తున్నారు. మీ పోడియం ముందుకు వచ్చి అల్లరి చేస్తున్న ప్రతిపక్షం మనది, అటువంటి ప్రతిపక్షం మనకు ఉంది. అటువంటి వారిని ప్రజలు గమనించాలి. ఇటువంటి కార్యక్రమాలు చేసే వారిని ప్రజలు దూరంగా నెట్టి వేయాలని కోరుకుంటున్నాను. అనేక కార్యక్రమాలు చేపడుతున్నటువంటి గౌరవ ముఖ్యమంత్రి గారిని పార్టీలకు అతీతంగా వారికి మేము మద్ధతు ఇవ్వడం జరుగుతోంది. ఎందుకంటే, వారు ప్రజలకోసం పనులు చేస్తున్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు మద్ధతు ఇవ్వాలని ఇస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు పదికాలాలపాటు ప్రజాసేవ చేయాలని, భగవంతుడు వారికి ఆరోగ్యం ఇవ్వాలని, సేవలు అందిస్తూ పరిపాలనను ప్రజలకు మరింత

చేరువగా చేయాలని కోరుకుంటున్నాను. జగన్మోహన్‌రెడ్డి గారికి ఆ శక్తి సామర్థ్యాలను భగవంతుడు కల్పించాలని కోరుకుంటున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY): అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఏర్పడి మరో రెండు నెలల్లో మూడు సంవత్సరాలు పూర్తి కాబోతుంది. ఈ బడ్జెట్ కూడా మన ఎన్నికల ప్రణాళికను ప్రతిబింబిస్తున్నది. ఎన్నికల ప్రణాళికను ఒక భగవద్గీతగా, ఒక బైబిల్‌గా, ఒక ఖురాన్‌గా భావిస్తూ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న విధంగా, ప్రణాళికకు అనుగుణంగానే బడ్జెట్ రూపకల్పన చేయడం జరిగింది. సంక్షేమం, అభివృద్ధి కోసం మనం ప్రతిపాదిస్తున్న ఆదాయం, వ్యయానికి సంబంధించిన ప్రణాళికే నేటి బడ్జెట్ డాక్యుమెంట్. అధ్యక్షా, ఇది ప్రజల బడ్జెట్.

(చప్పట్లు)

రూ.2,56,000 కోట్ల (అక్షరాలా రెండు లక్షలా, యాభై ఆరు వేల కోట్ల రూపాయలు) బడ్జెట్ ఇది. మామూలుగా అయితే గతంలో ఈ బడ్జెట్‌ను చూసినప్పుడు, ఎప్పుడు ప్రజెంటేషన్ జరిగినా కూడా బడ్జెట్ మీద ప్రతిపక్షాలు ఎప్పుడూ బడ్జెట్ అంటే కేవలం అంకెల గారడి అని చెప్పి విమర్శించడం సర్వసాధారణమే. గత మూడు సంవత్సరాల మన పరిపాలన, ఈ మూడు సంవత్సరాల మన బడ్జెట్‌ను ఏ ఒక్కరు చూసినా కూడా గత మూడేళ్లుగా మన ఆచరణే మాట్లాడుతుంది. Our work alone would speak for what we are, జరుగుతున్న ఈ మంచిని గమనించారు కాబట్టే ప్రజలంతా 2019 ఎన్నికల తరువాత ప్రతి ఎన్నికల్లోనూ కూడా మనందరి ప్రభుత్వాన్ని మరింత అక్కున చేర్చుకుని తమ ఆశీస్సులతో మన ప్రభుత్వాన్ని బలపరచడం కూడా జరిగింది.

అధ్యక్షా, గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసిన వారు కూడా ఇప్పుడు చాలా మంది మన వెంటే ఉన్నారని సగర్వంగా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అందుకనే ప్రతిపక్షం తన ఉనికి కోసం లేని సమస్యను ఉన్నట్లుగా చిత్రీకరించి, వక్రీకరించి, రోజూ డ్రామాలు, కథలు చేయడమే కాకుండా వారికి ఢంకా భజాయించే ఈనాడు, ఆంధ్రజ్యోతి, టి.వి-5 వీరు కూడా నిజంగా వీరికున్న కడుపు మంటను ప్రతి సందర్భంలోనూ ప్రతి రోజూ కూడా చూపిస్తున్నారు. ఈ మూడు సంవత్సరాల్లోనే అక్షరాలా 95 శాతం వాగ్దానాల అమలు తోపాటు, మనం చెప్పిన నవరత్నాల అమలుకు తిరుగులేని ప్రాధాన్యమిస్తూ మన మూడు సంవత్సరాల పరిపాలన సాగిందని సగర్వంగా ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. కరోనా వచ్చినా, ఆదాయాలు తగ్గినా మన సంకల్పం ఎక్కడా తగ్గలేదు. మన దీక్ష ఎక్కడా వీడ లేదు. ప్రజలకు చేస్తున్న మంచి ఎక్కడా తగ్గలేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ప్రజలకు ఏమీ చేయడం లేదని, ఏమి అందడం లేదని విమర్శించే ఏ అవకాశాన్ని కూడా మనం ఈ రోజున ప్రతిపక్షానికి ఇవ్వడం లేదు. చంద్రబాబు నాయుడు గారు, వారి పాలనలో ఫలానా పథకం బాగుంది అని చెప్పే సాహసం 44 సంవత్సరాల రాజకీయ అనుభవం, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా అనుభవం ఉన్న

ఈ మనిషికి ఏ కోశానా ఎక్కడా లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం దాదాపుగా రూ.55వేల కోట్లు డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ)విధానంలోనే లబ్ధిదారునికి అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనది అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మరో రూ.17,305 కోట్లు పరోక్షంగా కూడా ఇస్తున్నాం. భారతదేశ చరిత్రలోనే ఇటువంటి డీబీటీని కానీ, ఇతర పారదర్శక పాలనను కానీ ఎక్కడా ఎవరూ ఇవ్వడం లేదని సగర్వంగా ఈ సందర్భంగా చెబుతున్నాను. మనం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను కూడా ఎప్పుడూ ఏ నెలలో ఇస్తున్నాము అన్నది ఎటువంటి సందేహాలకు తావు లేకుండా లబ్ధిదారుల కుటుంబ అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా ప్రతి ఒక్కరికీ మేలు జరిగేలా సోషల్ ఆడిట్‌ను కూడా పెట్టి ఎలాంటి వివక్షత, లంచాలకు తావు లేకుండా ఏ నెలలో ఏ స్కీమ్ వస్తుందో చెబుతూ ఏకంగా క్యాలెండర్‌ను విడుదల చేశాం. ఆ క్యాలెండర్ ప్రకారం క్రమం తప్పకుండా అమలు చేస్తూ ప్రజలకు భరోసా ఇస్తున్న ప్రభుత్వం మనది అని సగర్వంగా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ పథకాల అమలు, లబ్ధిదారుని ఎంపికలో ఎక్కడా కులం, మతం, ప్రాంతం, చివరకు రాజకీయపార్టీ కూడా చూడలేదని ఈ సందర్భంగా సగర్వంగా చెబుతున్నాను.

మ.1.20

అధ్యక్షా, ఎక్కడా కూడా కుల, మత, ప్రాంతం చూడలేదు, చివరికి రాజకీయ పార్టీ అని కూడా చూడలేదని ఈ సందర్భంగా సగర్వంగా తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అందరూ మనవాళ్లే, అందరూ నా వాళ్లే అని గట్టిగా నమ్మి ఈ ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని ఈ సందర్భంగా సగర్వంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నిన్నటి కంటె నేడు, నేటి కంటే రేపు, రేపటి కంటే భవిష్యత్తులో ఒక మనిషి తనకు తాను, ఒక కుటుంబం తనకు తాను, ఒక సామాజికవర్గం తనకు తాను బాగుండేలా మన ప్రభుత్వంలో నవరత్నాల పేరిట పలు పథకాలను అమలుచేస్తున్నాము. ఈ పథకాల అమలు ఎలా జరుగుతుందో మన రాష్ట్రంలో ప్రతి రైతన్నను, ప్రతి స్కూలు పిల్లాడిని, ప్రతి పాపను, ప్రతి అక్క చెల్లెమ్మను, ప్రతి అవ్వా తాతను అడిగినా చెబుతారు. సంతోషం వాళ్ల కళ్లల్లోనే కనిపిస్తుందని ఈ సందర్భంగా సగర్వంగా తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఈ గౌరవ సభ సాక్షిగా ఏప్రిల్ 2022 నుంచి మార్చి 2023వరకు మనందరి ప్రభుత్వం Direct Benefit Transfer (DBT) ద్వారా ఏ పథకం ఏ నెలలో అందబోతుందో ఈ సంక్షేమ క్యాలెండర్‌ను ప్రకటిస్తున్నాను.

(సభలో ఉన్న స్క్రీన్లలో ఏప్రిల్ 2022 నుంచి మార్చి 2023వరకు అందించబోతున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రదర్శిస్తుండగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ క్రింది విధంగా వివరించారు)

